అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

శుక్రవారం 24-05-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 144 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50



బుద్ధ విహారలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

ఇండియా ఫోరందే అధికారం

లోక్‌సభ ఎన్నికల్లో ఆశ్చర్యకర ఫలితాలు : రాహుల్ గాంధీ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలో జరుగుతోన్న సార్వత్రిక ఎన్నికల ఫలితాలు ఆశ్చర్యపరచనున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. దేశంలోని 90 శాతం పేద వర్గాలకు చెందిన ప్రజలు తమ వెంట ఉన్నారని, ఇండియా ఫోరమే అధికారంలోకి రానుందని తెలిపారు. గురువారం నాడిక్కడ ఏపీ, తెలంగాణ భవన్ లో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో కలిసి ఆయన లంచ్ చేశారు. అనంతరం రాహుల్ గాంధీ ...13లో



రేపే ఆరో దశ పోలింగ్

ముగిసిన ప్రచార పర్వం

ఎనిమిది రాష్ట్రాల్లో 58 లోక్‌సభ స్థానాలకు 889 మంది అభ్యర్థులు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

లోక్‌సభ ఎన్నికల ఆరో దశ పోలింగ్‌కు సంబంధించిన ప్రచారపర్వం గురువారం సాయంత్రం 5 గంటలతో ముగిసింది. ఎనిమిది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 58 నియోజకవర్గాలకు రేపు (శనివారం) పోలింగ్ జరగనుంది. 889 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. ఆరో దశలో ఉత్తరప్రదేశ్‌లో 14, బీహార్‌లో ...13లో



నేటి సమాజానికి బుద్ధుని సందేశం అవసరం

ధ్యాన మందిరానికి ఎస్డీఎఫ్ నిధులు : సీఎం రేవంత్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సికింద్రాబాద్‌లోని మహాబోధి బుద్ధ విహారలో ధ్యానమందిరానికి అవసరమైన నిధులను స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ (ఎస్డీఎఫ్) నుంచి మంజూరు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. గౌతమబుద్ధుని జయంతిని పురస్కరించుకుని బుద్ధ విహారను సందర్శించిన ఆయన అక్కడ నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అసూయ, అసహనం, స్పర్థలు, ఉద్వేగాలు నిండిన వాతావరణం నెలకొని ఉన్న నేటి సమాజానికి బుద్ధుని సందేశం ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు. ఆయన సందేశాన్ని సమాజంలో ప్రతి ఒక్కరి వద్దకు తీసుకెళ్లేందుకు ఒక వ్యక్తిగా, ప్రభుత్వపరంగా అవసరమైన సహాయాన్ని అందించ నున్నట్టు తెలిపారు. విహారకు వచ్చిన తనకు గొప్ప క్షేత్రాన్ని సందర్శించిన అనుభూతి కలిగిందని సీఎం తన అనుభవాన్ని వెల్లడించారు.

రాజ్యం, అధికారమున్నా... వాటిని కాదని 29 ఏండ్ల వయసులోనే శాంతి కోసం బుద్ధుడు పరితపించారని గుర్తుచేశారు. ఆయన సిద్ధాంతం 2,500 ఏండ్లుగా నిలబడి ఉందని తెలిపారు. ప్రతి పనిని ధ్యానంగా చేయాలన్న సూచనలో చాలా అర్థముందనీ, ఆ సూక్తి నుంచి తాను ఎంతో స్ఫూర్తిని పొందినట్టు రేవంత్ రెడ్డి తెలిపారు. తాను ఏ పనినైనా ఎంతో ధ్యానంతో చేస్తానని చెప్పారు. విహార నుంచి ఒక పాఠశాలను నిర్వహించాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి బుద్ధిస్టులకు అన్ని రకాల సహాయ, సహకారాలుంటాయనీ, రాష్ట్రంలో బౌద్ధ భిక్షువులకు తగిన గౌరవం ఉంటుందని భరోసానిచ్చారు. ధ్యానాన్ని ఒక పనిగా చేయడం కాదనీ.. ప్రతి పనిని ధ్యానంగా చేయడాన్ని పాటించాలని సీఎం సూచించారు." సమాజంలో అశాంతి, అసూయలను అధిగమించాల్సిన బాధ్యత అందరిపై ఉంది. మంచి సందేశం, ఆలోచనలను పెంపొందించుకోవాలి. సమాజానికి మేలు చేయాలన్న తలంపును ఇతరులకు పంచాలి. గౌతమ బుద్ధుడి సందేశం అందరికీ స్ఫూర్తిదాయకం, అనుసరణీయం. మహాబోధి బుద్ధ విహార్‌కు తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలా, పూర్తిగా సహకరిస్తుంది. ధ్యాన మందిరం కోసం నిధులు కేటాయిస్తాం. ప్రతిపాదనలు పంపితే ఎన్నికల కోడ్ ముగిశాక నిధులు మంజూరు చేస్తాం" అని ఆయన హామీనిచ్చారు.

మోడీకి రైతు సెగ

మద్దతు ధర అమలు చేయాలని డిమాండ్ | నల్లజెండాలతో అడుగడుగునా నిరసన

పంజాబ్ పర్యటనలో ప్రధానికి అడ్డంకులు – బీజేపీ నేతల నిలువరింత..గోబ్యాక్ అంటూ నినాదాలు

- భారీ సంఖ్యలో భద్రతా సిబ్బంది మోహరింపు
- అన్నదాతలనూ అడ్డుకున్న వైనం..పలు ఆంక్షలు విధింపు
- వందలాదిగా రైతుల ర్యాలీ
- మూడు రహదారుల దిగ్బంధం



ప్రధానికి నిరసన తెలుపుతున్న పంజాబ్ రైతులు

న్యూఢిల్లీ : సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీకి రైతు సెగ తగిలింది. దశాబ్దకాలంగా తమను మోసం చేస్తున్నారంటూ మోడీకి వ్యతిరేకంగా రైతులు భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. దీంతో పోలీసులకు, భద్రతా బలగాలకు ముచ్చెమటలు పట్టాయి. పంజాబ్‌లోని పాటియాలలో మోడీ ఎన్నికల ప్రచారం భారీ భద్రత నడుమ సాగింది. రైతులు మార్చ్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో పాటియాలలో మోడీ నిర్వహిస్తున్న సభ వేదిక వరకూ పోలీసు అధికారులు భారీ భద్రతను ఏర్పాటు చేయాల్సి వచ్చింది. మోడీ పర్యటన, రైతుల నిరసన మార్చ్ నేపథ్యంలో 5,500 మంది పోలీసులు, భద్రతా సిబ్బంది విధుల్లో పాల్గొన్నారు. రైతులు పాటియాలలోకి ప్రవేశించకుండా నిరోధించటానికి, వాహనాల కదలికను నియంత్రించటానికి ర్యాలీ వేదికను పూర్తిగా చుట్టుముడుతూ ఎంట్రీ పాయింట్ల వద్ద ఇసుకతో నింపిన ట్రక్కులను భద్రతా అధికారులు ఉంచారు. దీంతో పంజాబ్‌లో బీజేపీ లోక్‌సభ ఎన్నికల ప్రచారాన్ని గురువారం సాయంత్రం ప్రారంభించటానికి మోడీ పర్యటనకు ముందు పాటియాలా ఒక ఉద్రిక్తమైన వాతావరణాన్ని చూసింది.

సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్కేఎం)కు చెందిన రాజకీయేతర, రాజకీయ వర్గాలు, భారతీయ కిసాన్ యూనియన్ ...6లో

ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్

ఏడుగురు మావోయిస్టులు మృతి

ఆటోమేటిక్ ఆయుధాలతో సహా పెద్ద మొత్తంలో ఆయుధాలు స్వాధీనం

ఈ ఏడాదిలో 100మందికి పైగా హతం

నవతెలంగాణ-చర్ల

మళ్లీ అబుజ్‌మడ్ అడవుల్లో యుద్ధమేఘాలు అలుముకున్నాయి. గత నెలలో వరుసగా జరిగిన ఎన్‌కౌంటర్లు మరవకముందే గురువారం తెల్లవారుజాము నుంచి ...13లో





ఓట్ల తారుమారుకు ఛాన్స్

120 పౌర సమాజ సంస్థల హెచ్చరిక

వివరాలు 3లో..

కెమికల్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు

8 మంది కార్మికులు మృతి

60 మందికి గాయాలు


మహారాష్ట్ర థానేలో ఘటన



వివరాలు 13లో..

మత్తెక్కింది..నిజమే

బెంగళూరు రేవ్ పార్టీలో తెలుగు నటి సహ 86 మందికి డ్రగ్ పాజిటివ్ : పోలీసులు



బెంగళూరు: బెంగళూరు రేవ్ పార్టీలో పట్టుబడిన వారిలో తెలుగు నటి సహ 86 మందికి డ్రగ్ పాజిటివ్‌గా నమోదైంది. రేవ్ పార్టీ రచ్చకెక్కాక అక్కడ తాము లేమంటూ వీడియోలు కూడా విడుదల చేశారు. తాజాగా ఆ నటి డ్రగ్స్ పాజిటివ్ అని తేలటంతో తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశమైంది. ఇంకెంతమంది డ్రగ్స్ తీసుకున్నారని వెల్లడిస్తారో.. నన్న ఉత్కంఠ నెలకొంది. అయితే ఈ రేవ్ పార్టీలో పట్టుబడ్డ వారిలో 103 మందికి డ్రగ్ టెస్ట్‌లో ...13లో

ప్రజాస్వామ్యాన్ని బీజేపీ జైల్లో పెడితే..

అక్కడి నుంచే నడుపుతాం

అధికార బీజేపీ ప్రజాస్వామ్యాన్ని జైల్లో పెడితే, ప్రజాస్వామ్యాన్ని అక్కడి నుంచే నడుపుతాం. ప్రజలకు సేవ చేయడానికి, వాగ్దానాలు నెరవేర్చడానికి రాజ్యాంగం సాక్షిగా ప్రమాణం చేశాం. ఆ పదవిలో కొనసాగడానికి రాజ్యాంగం, చట్టపరంగా ఎటువంటి అడ్డంకులు లేవు. లోక్‌సభ ఎన్నికల్లో ఆప్‌ను ఓడించలేమని బీజేపీ అంగీకరించినందు వలనే తనపై తప్పుడు కేసులు పెట్టి జైలులో పెట్టింది.

-ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్



ప్రశ్న: అరెస్టైన తర్వాత మీరు ఢిల్లీ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయలేదు. ఏది ఏమైనప్పటికీ, ఇది ప్రభుత్వ పనితీరులో సమస్యలను తెచ్చి పెట్టవచ్చు, అది రాష్ట్రపతి పాలన విధించే పరిస్థితినీ తీసుకురావచ్చు. ఫైలుపై సంతకం చేయలేని ముఖ్యమంత్రిగా ఎలా కొనసాగాలని ఆలోచిస్తున్నారు?

కేజ్రీవాల్ : నేను మూడుసార్లు ఎన్నికైన ముఖ్యమంత్రిని. ఢిల్లీ ఓటర్లలో 54 శాతం కంటే ఎక్కువ మంది ఓటు వేశారు. ముఖ్యమంత్రిగా మోడీకి కూడా 54 శాతం ఓట్లు రాలేదు. ప్రజలకు సేవ చేస్తానని, నా వాగ్దానాలను నెరవేరుస్తానని రాజ్యాంగం పై ప్రమాణం చేశాను. 2014 నుండి ఆప్‌ని నాశనం చేయడానికి బీజేపీ తన ప్లేబుక్‌లోని ప్రతి ఉపాయాన్ని ప్రయత్నించింది. కానీ ప్రజలు అవర్ కామ్ కీ రాజనీతి (పని రాజకీయాలు) పై విశ్వాసం ఉంచారు. బీజేపీ ద్వేషం, విభజన రాజకీయాలను తిరస్కరించారు.

ప్రశ్న : మీరు ఇండియా వేదిక భాగస్వాములతో మాట్లాడకుండానే "కేజ్రీవాల్ ..10 హామీలు" అంటూ హామీ ఇచ్చారు. దేశవ్యాప్తంగా 22 స్థానాల్లో పోటీ చేస్తున్నారు. వేదికకు సంఖ్యాబలం వస్తే సంకీర్ణ భాగస్వామ్య పక్షాల్లో మీ స్వరం ప్రతిధ్వనిస్తుందని భావిస్తున్నారా?

కేజ్రీవాల్ : మా 10 హామీలు ఏమిటి? మన కలల భారతదేశాన్ని నిర్మించడానికి అవి ఒక రోడ్‌మ్యాప్. ఇక్కడ ప్రతి వ్యక్తి అభివృద్ధి చెందడానికి, గౌరవప్రదమైన జీవితాన్ని గడపడానికి అవకాశాలు ఉన్నాయి. 24 గంటల విద్యుత్ సరఫరా, మంచి విద్య, బీమా పథకాలపై ఆధారపడని ఉచిత వైద్యం, చైనా ఆక్రమించిన భారత భూభాగాన్ని స్వాధీనం చేసుకునేందుకు భారత సైన్యానికి స్వేచ్ఛ, అగ్నివీర్ పథకాన్ని రద్దు చేయడం, స్వామినాథన్ కమిషన్ ప్రకారం అన్ని పంటలకు ఎమ్మెస్పీని నిర్ణయిస్తామని హామీ ఇచ్చాం. యువతకు రెండు కోట్ల ఉద్యోగాలు, వ్యాపారులకు సులభంగా ...3లో

ఐఐటీల్లో చదివినా కొలువుల్లేవ్

38 శాతం నిరుద్యోగులే

- ఈ ఏడాది మొత్తం 23 ఐఐటీ క్యాంపస్‌ల్లో ఎనిమిది వేల మందికి ఉద్యోగలేమి
- దేశంలో 61 శాతం పీజీ విద్యార్థులకు దక్కని ఉద్యోగం
- ఆర్టీఐ దరఖాస్తుకు సమాధానం



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలో ప్రతిష్టాత్మక విద్యా సంస్థల్లో ఐఐటీలకు ప్రత్యేక స్థానం ఉంది. ఐఐటీల్లో చదివిన వారికి మంచి ఉద్యోగాలు, లక్షల్లో వేతనాలు ఉంటాయని విన్నాం. కానీ, ప్రస్తుతం నిరుద్యోగం పెరగడంతో అందుకు భిన్నమైన పరిస్థితులు వెలుగుచూస్తున్నాయి. మన దేశంలోని ఐఐటీల్లో విద్యనభ్యసించిన విద్యార్థుల్లో ఈ ఏడాది దాదాపు 38 శాతం మందికి క్యాంపస్ ఉద్యోగాలు దక్కలేదు. దేశంలో 61 శాతం పోస్ట్ గ్రాడ్యుయేట్లకు ఉద్యోగాలు దక్కలేదు. ఐఐటీ కాన్పూర్ పూర్వ విద్యార్థి ధీరజ్ సింగ్ సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) ద్వారా సేకరించిన సమాచారంలో పలు ఆసక్తికర అంశాలు వెల్లడయ్యాయి. ఈ ఏడాది మొత్తం 23 ఐఐటీ క్యాంపస్‌ల్లో దాదాపు 8 వేల మంది (38శాతం) ఐఐటీ విద్యార్థులకు ఉద్యోగాలు దక్కలేదని తేలింది. 2024లో 21,500 మంది విద్యార్థులు ఉద్యోగాల కోసం నమోదు చేసుకోగా, కేవలం 13,400 మంది మాత్రమే ఉద్యోగాలు సాధించారు. మిగతా వారు (38 శాతం) ఇంకా కొలువుల కోసం అన్వేషిస్తున్నట్టు వెల్లడైంది. రెండేండ్ల క్రితం నాటితో పోలిస్తే ఈ పరిస్థితి దాదాపు రెట్టింపు అయినట్టు ఈ గణాంకాలు సూచిస్తున్నాయి. పాత తొమ్మిది ఐఐటీల్లో ఈ ఏడాది 16,400 మంది విద్యార్థులు ఉద్యోగాల కోసం నమోదు చేసుకోగా, వారిలో 6,050 (37 శాతం) మందికి ఇంకా ఉద్యోగాలు దక్కలేదు. కొత్తగా ఏర్పాటు చేసిన 14 ఐఐటీల్లో అయితే ఈ పరిస్థితి మరింత క్షీణించింది. 5,100 మంది ఉద్యోగాల కోసం నమోదు చేసుకోగా, ఇంకా 2,040 మందికి కొలువులు రాలేదని తేలింది. గతేడాది ఖరగ్‌పూర్ ఐఐటీల్లో 33 శాతం మంది విద్యార్థులకు ఉద్యోగాలు దక్కలేదని ధీరజ్ సింగ్ పేర్కొన్నారు. ఉద్యోగ నియామకాల్లో సంక్షోభ పరిస్థితుల కారణంగా ఇంకా ఉద్యోగాలు రాని విద్యార్థులు ఒత్తిడి, ఆందోళన, నిస్సహాయతతో ఉన్నారని ఆయన తెలిపారు. "ఉద్యోగాలు రాని విద్యార్థుల సంఖ్య రెట్టింపు కావడం దేశంలోని అత్యుత్తమ ఇంజినీరింగ్ కళాశాలల్లో అనిశ్చిత స్థితిని సూచిస్తుంది. దాదాపు 61 శాతం పోస్ట్‌గ్రాడ్యుయేట్‌లకు ఇప్పటికీ చోటు దక్కలేదు. ఇది ప్రధాన కళాశాలలు, యువ గ్రాడ్యుయేట్లు ఎన్నడూ ...13లో

మట్టినీ మింగుతుండ్రు

వాల్టా చట్టానికి మాఫియా తూట్లు



- అనుమతి గోరంత.. తవ్వేది కొండంత..
- అసైన్డ్, పట్టా భూముల్లో తవ్వకాలు
- చోద్యం చూస్తున్న ప్రభుత్వ శాఖలు
- స్థిరాస్తి వ్యాపారుల వెంచర్లు, ఇండ్లు, అపార్ట్‌మెంట్లకు తరలింపు
- కరిగిపోతున్న నీటి వనరులు, గుట్టలు, చెట్లు

మట్టి మాఫియా రెచ్చిపోతున్నది. అనుమతుల్లేకుండా ప్రభుత్వ, ప్రయివేట్ భూముల్లో మట్టిని తవ్వేస్తున్నది. చెరువులు, కుంటల్ని సైతం విడిచిపెట్టట్లేదు. ప్రాజెక్టుల కింద తవ్విన కాల్వ మట్టిని ఎత్తుకెళ్తున్నది. వాల్టా చట్టానికి తూట్లు పొడిచి కోట్లు సంపాదిస్తున్నది. స్థిరాస్తి వ్యాపారులు వెంచర్లు, ఇండ్లు, ఫంక్షన్ హాల్స్, గోదాములు ఇతర నిర్మాణాల పేరిట విచ్చలవిడిగా మట్టిని తరలిస్తున్నా మైనింగ్, భూగర్భజల, రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, ఇరిగేషన్ శాఖల మధ్య సమన్వయలోపం వల్ల అడ్డుకట్ట వేసే పరిస్థితి లేకుండా పోయింది. రోడ్లు, ఇతర నిర్మాణాల పేర గోరంత అనుమతి పొంది కొండంత మట్టిని అక్రమంగా తవ్వుకెళ్తున్నారు. జేసీబీలు, టిప్పర్లు, ట్రాక్టర్లు పెట్టి రాత్రింబవళ్లూ మట్టిని తోడేస్తుండటంతో నీటి వనరులు, గుట్టలు, కాల్వ కట్టలు, చెట్లు తరిగిపోతున్నాయి. గత ప్రభుత్వంలో ఇలాంటివి యథేచ్ఛగా జరిగినా పట్టించుకోలేదన్న ఆరోపణలున్నాయి. ఆ అలుసుతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమూ తమను ఏమీ చేయలేదన్న కారణంతో ఇలాంటి వాటికి పాల్పడుతున్నారన్న చర్చ మొదలైంది.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా మట్టి మాఫీయా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోంది. సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ మూడు జిల్లాల్లోని అనేక మండలాల్లో మట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలో బుదేరా, గొర్రెగట్టు, కంకోల్, లింగంపల్లి గ్రామాల నుంచి మట్టిని తవ్వి ముంబయి హైవే వెంట వెలుస్తున్న వెంచర్లకు తరలిస్తున్నారు. సదాశివపేట ప్రాంతంలో విస్తరిస్తున్న వెంచర్లకు మట్టిని తోడుతున్నారు. గ్రామాల్లో జేసీబీలు పెట్టి తవ్వుతూ టిప్పర్లు, ట్రాక్టర్లతో రాత్రింబవళ్లూ తరలిస్తున్నారు. చెరువుల్ని తలపించేలా తవ్వుతూ గుంతలమయం చేస్తుండటంతో సారవంతమైన నేలలు ధ్వంసమవుతున్నాయి. చెట్లు కూలిపోతున్నాయి. ఈ మట్టి దందాను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని స్థానికులు అంటున్నారు. కొండాపూర్, సంగారెడ్డి, కంది, పటాన్‌చెరు, ఝరాసంఘం, రాయికోడ్, హత్నూర, పుల్కల్,



చౌటకూర్, నారాయణఖేడ్, పెద్దశంకరంపేట వంటి మండలాల్లోని వందలాది గ్రామాల్లో ఈ మట్టి దందా జోరుగా సాగుతోంది.

నారాయణఖేడ్ ప్రాంతంలో చెరువులు, కుంటల్ని సైతం తవ్వేస్తున్నారు. జిన్నారం, గుమ్మడిదల, బొల్లారం, బొంతపల్లి ప్రాంతాల్లోని గుట్టలన్నీ కరిగిపోయాయి. అసైన్డ్, ప్రభుత్వ భూములన్నీ మట్టి తవ్వకాలకు కేంద్రాలుగా మారాయి. ఝరాసంగం మండలంలోని కుప్పానగర్, మాచునూరు, కల్హేరు, చిల్లెపల్లి, ఏడాకులపల్లి, చిలుకపల్లి, గినియార్ వంటి గ్రామాల్లోని ప్రభుత్వ ...13లో

పని చూపాలంటే రూ.100 కమిషన్ ఇవ్వాలంట

- భద్రాద్రి కొత్తగూడెం, నిర్మల్ జిల్లాల్లో దారుణం
- పనిప్రదేశాల్లో నీళ్లను సరఫరాచేయని కార్యదర్శులపై చర్యలు తీసుకోండి: పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనరేట్‌లో వ్యకాస వినతి
- డీఆర్‌డీఓలతో విచారణకు ఆదేశిస్తాం : కమిషనర్ అనితారామచంద్రన్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

భద్రాద్రి కొత్తగూడెం, నిర్మల్ జిల్లాల్లో 15 రోజుల ఉపాధి హామీ పని చూపాలంటే ఒక్కో మనిషికి రూ.100 కమీషన్ ఇవ్వాలని అధికారులు బెదిరించడం దారుణమనీ, వారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్, రాష్ట్ర నాయకులు ఆర్. ఆంజనేయులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పనిప్రదేశాల్లో కూలీలకు తాగునీటిని సరఫరా చేయని గ్రామ కార్యదర్శులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ అనితారామచంద్రన్‌కు సమస్యలతో కూడిన లేఖను అందజేశారు. దీనిపై ఆమె స్పందిస్తూ ఆ రెండు జిల్లాల్లో డీపీఆర్‌ఓలతో విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామనీ, కూలీలకు న్యాయం చేస్తామని హామీనిచ్చారు. తాగునీటి సౌకర్యాన్ని కల్పించని గ్రామ కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేస్తామన్నారు. 'భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గం పాడు మండలం సారపాక పంచాయతీలో ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్‌లు కలిసి 15 రోజుల పని చూపడానికి ఒక్కో కూలీ నుంచి రూ.100 కమీషన్ వసూలు చేస్తున్నారు. ఇచ్చిన వారికి రూ.250పైన వేతనం పడేలా చూస్తున్నారు. పనికి రాకున్నా మస్టర్స్ వేస్తున్నారనే చర్చ కూలీల్లో ఉంది. కమీషన్ ఇవ్వని వారికి రూ100-150 మధ్యలో వేతనం వేస్తున్నారు. బూర్గంపాడు పంచాయతీలో పనికి రాని వారికి దొంగ మస్టర్స్ వేసి ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్లు, జాబ్‌కార్డు దారులు కుమ్మక్కై ఒక ఖాతా నుండి రూ.22వేలు, మరో ఖాతా నుండి రూ.10వేలు డ్రా చేసిన అవినీతి సోషల్ ఆడిట్‌లో బయటపడింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ ప్రాంతంలో గ్రామ దీపికలుగా పని చేస్తున్న వారు పని కావాలని దరఖాస్తు పెడితే పని ఇవ్వకుండా తిరస్కరిస్తున్నారు. నిర్మల్ జిల్లా కడెం మండలం నర్సాపూర్ గ్రామంలో ఎఫ్ఎ రాజు గతంలో మేట్‌గా పని చేసిన వారిని ఉపయోగించుకోని మనిషికి రూ.100 కమీషన్ ఇస్తేనే పని చూపుతాం, లేకుంటే పని చూపబోమని కూలీలను బెదిరిస్తున్న ఘటన బయట పడింది. నిర్మల్ జిల్లాలో కింది స్థాయి అధికారులు సిండికేట్‌గా ఏర్పడి అవినీతి చేస్తున్నారని చర్చ జరుగుతున్నది. పీడీ, డీఆర్‌డీఓలకు కూలీలు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినా రాజకీయ ఒత్తిళ్లతో పట్టించుకోవడం లేదు. పై అంశాలపై సమగ్ర విచారణకు ఆదేశించాలి. సంబంధిత ఎఫ్ఏలు, టీఏలను విధుల నుంచి తొలగించాలి. వసూలు చేసిన కమీషన్ డబ్బులు కూలీలకు రివకరీ చేయాలి. అడిగిన వారందరికీ పని చూపాలి. పని చూపకుంటే నిరుద్యోగ భృతి చెల్లించాలి. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఎక్కడ కూడా కూలీలకు తాగునీటి సౌకర్యాన్ని కల్పించడం లేదు. పని ప్రదేశంలో నీడకు టెంట్, మెడికల్ కిట్టులు, ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ కన్పించడంలేదు. ఫలితంగా వడదెబ్బకు కూలీలు పని ప్రదేశంలోనే చనిపోతున్నారు. కూలీల కుటుంబాలు అనాథలుగా మారుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను విడుదల చేయాలి. పని చూపని అధికారులను విధుల్లో నుంచి తొలగించాలి' అని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశాలపై కమిషనర్ సానుకూలంగా స్పందించారనీ, చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీనిచ్చారని ప్రసాద్ తెలిపారు.

ఆర్టీసీ పేరుతో తప్పుడు లోగో సర్క్యులేట్..

- ఇద్దరిపై కేసు నమోదు

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ ఆర్టీసీకి సంబంధించి తప్పుడు లోగో క్రియేట్ చేసి సర్క్యులేట్ చేసిన వారిపై కేసు నమోదైంది. రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఎస్ఆర్టీసీ) ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ఫేక్ లోగోను క్రియేట్ చేసి సోషల్ మీడియాలో ప్రచారం చేశారని హైదరాబాద్‌లోని చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో టీజీఎస్ఆర్టీసీ అధికారులు గురువారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు నిందితులు కొణతం దిలీప్, హరీశ్ రెడ్డిపై ఐపీసీ 469,504, 505(1)(బీ)(సీ)తో పాటు ఐటీ యాక్ట్‌లోని 67 కింద పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేటి నుంచి ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. జూన్ మూడు వరకూ అవి కొనసాగుతాయి. వాటిలో ప్రధానమైన పరీక్షలన్నీ ఈనెల 31తో ముగుస్తాయని ఇంటర్ బోర్డు ఒక ప్రకటనలో తెలిపింది. ప్రతీ రోజూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ ఒక సెషన్, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకూ మరో సెషన్‌లో పరీక్షలను నిర్వహించనున్నారు.

ఉచిత చేప, రొయ్య పిల్లలకు తగిన బడ్జెట్ కేటాయించాలి

- సొసైటీల ఖాతాల్లో నగదు జమ చేయాలి : తెలంగాణ మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఉచిత చేప రొయ్య పిల్లలకు ఈ ఏడాది బడ్జెట్‌లో రూ. 200 కోట్లు కేటాయించాలని తెలంగాణ మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహా అధ్యక్షతన గురువారం రాష్ట్ర కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మత్స్య కారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను చర్చించినట్టు పేర్కొన్నారు. సొసైటీల ఖాతాల్లో నగదు జమచేయాలనీ, మృగశిర కార్తెను చేపల పండుగగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. చేప, రొయ్యపిల్లల పంపిణీకి టెండర్ల విధానం కాకుండా మత్స్య సొసైటీ ఖాతలో నగదు జమచేయాలని కోరారు. పదేండ్లనుంచి చేపల, రొయ్యల పంపిణీ టెండర్లలో జరిగిన అవినీతిని వెలికి తీసి సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మత్స్యపరిశ్రమ అభివృద్ధి, మత్స్యకారుల సంక్షేమం అమలు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్య శాఖ మంత్రిని నియమించాలలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో నేటికీ మత్స్య వృత్తిపై ఆధారపడి సుమారు పది లక్షల మత్స్యకార కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయని తెలిపారు. సుమారు 5,500 ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల్లో 4 లక్షల 20 వేల మంది మత్స్య సహకార సంఘాల సభ్యులుగా ఉన్నారని పేర్కొన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత కూడా గత పదేండ్ల కాలంలో మత్స్యకారుల జీవితాల్లో ఎలాంటి మార్పులు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగా వచ్చిన ప్రభుత్వం వారి అభివృద్ధికి తగిన కృషి చేయాలని కోరారు. బీఆర్ఎస్ సర్కార్ గతేడాది మగశిర కార్తెను చేపల పండుగగా నిర్వహించిందనీ, ప్రస్తుత ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయలేదని తెలిపారు.మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 27న మత్స్య శాఖ రాష్ట్ర కమిషనర్‌కు, జిల్లా కలెక్టర్లకు వినతిపత్రాలు ఇవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొప్పు పద్మ, మురారి మోహన్, చనమోని శంకర్, రాష్ట్ర కమిటీ సభ్యులు గాండ్ల అమరావతి, బక్కి బాలమణి, సిహెచ్ వెంకన్న, పప్పు సదానందం, పంపర మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి

- 'ఏబీసీడీ' వర్గీకరణ చేపట్టాలి : వృత్తి సంఘాల డిమాండ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్


స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించి, ఏబీసీడీ వర్గీకరణ చేపట్టాలని పలు సంఘాల నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వృత్తి సంఘాల ఆధ్వర్యంలో మేదరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జోరిగల శ్రీనివాస్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రొఫెసర్



సుదర్శన్‌రావు మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు కల్పించి ఏబీసీడీ వర్గీకరణ చేస్తేనే అన్ని తరగతులకు న్యాయం జరుగుతుందన్నారు. అత్యంత వెనుకబడ్డ తరగతులకు సమ న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని చెప్పారు. వర్గీకరణ లేకపోవటంతో సుమారు 100కు పైగా ఉన్న వెనుకబడిన తరగతులకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు సంబంధించిన విద్యా ఉద్యోగాల్లో ఏ రకంగా అయితే వర్గీకరణ ఉన్నదో అదే ప్రకారం స్థానిక బీసీ రాజకీయ రిజర్వేషన్లలో కూడా వర్గీకరణను చేపట్టాలన్నారు. తెలంగాణ రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని అన్ని సంఘాలు ఆమోదించాయి. ఈ సందర్భంగా ఆశయ్య మాట్లాడుతూ ప్రభుత్వాల విధానాల వల్ల అనేక సంవత్సరాలుగా అత్యంత వెనుకబడిన తరగతులకు అన్యాయం జరుగుతుందని చెప్పారు. వర్గీకరణ లేకపోవటంతో సేవా, సంచార, వృత్తికులాలు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రొఫెసర్ బాగయ్య మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని చెప్పారు. చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ కన్వీనర్ ఎంవి రమణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు బీసీలకు రిజర్వేషన్లను 44శాతం పెంచుతామని హామీ ఇచ్చిందనీ, ఆ హామీని అమలు చేస్తూనే వర్గీకరణ కూడా చేపట్టి అందరికీ వాటి ఫలాలు అందించాలని డిమాండ్ చేశారు. వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పల్లపు విగ్నేష్, వెంకటకృష్ణ, విశ్వకర్మ వృత్తిదాల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాళ్ళబండ కుమారస్వామి, బోయ హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మీనంగి గోపి, నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి సుధాకర్, జంపాల రాజేష్, రిటైర్డ్ ఎమ్మార్వో బాలరాజు, తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర సంఘం యూత్ ప్రెసిడెంట్ ఎఎల్ సుధాకరు, క్షౌరవృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ మల్లేశం, రజక వృత్తిదాల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏదునూరి మదార్, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి మార్యాలగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సోనియాను విమర్శించే అర్హత కిషన్‌రెడ్డికి లేదు

టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

స్వదేశీ నినాదాలు జపిస్తూ...విదేశీ వ్యాపారాలు చేసే బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డికి... తెలంగాణ రాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన సోనియాగాంధీని విమర్శించే అర్హత లేదని టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్‌గౌడ్ హెచ్చరించారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. 'ఒక్క ఓటు-రెండు రాష్ట్రాలు' అంటూ కాకినాడలో బీజేపీ చేసిన తీర్మానం ఏమైందో కిషన్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన ఘనత ఆనాటి యూపీఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీతోపాటు, కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రైతులను బెదిరిస్తున్నారంటూ మాట్లాడటం కిషన్‌రెడ్డి దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పౌర సరఫరాల కమిషనర్ చౌహాన్‌పై నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి చేసిన అసత్య, నిరాధార ఆరోపణలను ఆయన ఖండించారు. కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు ఉత్తమ్ ద్వారా అనేక పదవులు పొంది, ఇవాళ ఆయన్ను విమర్శించడం అవకాశవాదానికి నిదర్శనం కాదా? అని ప్రశ్నించారు. మహేశ్వర్‌రెడ్డి తక్షణమే ఉత్తమ్ కుమార్ రెడ్డికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రకటనలు చేస్తే సహించబోమని ఆయన హెచ్చరించారు.

ప్రచారం ఘనం...


ఆహార సబ్సిడీ పద్దులో కోతలు

నామమాత్రపు కేటాయింపులతో సరి

ఉచిత రేషన్ పంపిణీతో రాజకీయ లబ్ధికి బీజేపీ ప్రయత్నం

ప్రయోజనం స్వల్పం

దేశంలోని 80 కోట్ల మంది ప్రజలకు ఉచితంగా ఆహారధాన్యాలు అందిస్తున్నామని ప్రధాని నరేంద్ర మోడీ గొప్పగా చెప్పుకుంటారు. ఈ పథకం తమపై ఓట్ల వర్షం కురిపిస్తుందని కమలనాథులు బోలెడు ఆశలు పెట్టుకున్నారు. వాస్తవానికి ఈ పథకం యూపీఏ ప్రభుత్వ పాలనలో చేపట్టిందే. కాకపోతే అప్పుడు సబ్సిడీ ధరపై పేదలకు ఆహారధాన్యాలు అందించే వారు. ఇప్పుడు ఉచితంగా ఇస్తున్నారు. అయితే ఈ ఉచిత పంపిణీ వల్ల నిరుపేదలు, పేదలకు ఆర్థికంగా పెద్దగా ఒరుగుతోంది ఏమీ లేదు. అదీకాక ప్రభుత్వం పెట్టే మొత్తం బడ్జెటరీ వ్యయంలో ఈ ఆహార సబ్సిడీ పద్దుకు విదిలిస్తోంది ఐదు శాతం కంటే తక్కువగానే ఉంటోంది. అంటే ప్రభుత్వంపై పడే ఆర్థిక భారం నామమాత్రమే.



యూపీఏ హయాంలోనే ప్రారంభం

న్యూఢిల్లీ : నరేంద్ర మోడీ ప్రభుత్వ పాలనలో అందరికీ సుపరిచితమైన సంక్షేమ పథకం ఒకటి ఉంది. అదే ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన (పీఎంజీకేఏవై). ఈ పథకం కింద ఉచిత ఆహారధాన్యాలు పొందేందుకు దేశంలోని 80 కోట్ల మంది అర్హులు. ఈ పథకం ప్రధానికి మంచి పేరే తెచ్చి పెట్టింది. అయితే దీని నేపథ్యాన్ని గమనిస్తే...2013లో ప్రజల నుండి వచ్చిన డిమాండ్ మేరకు అప్పటి యూపీఏ ప్రభుత్వం జాతీయ ఆహార భద్రతా చట్టాన్ని తీసుకొచ్చింది. ఈ చట్టం ప్రకారం దేశంలోని గ్రామీణ జనాభాలో 75శాతం మంది, పట్టణ జనాభాలో 50 శాతం మంది సబ్సిడీ ధరపై ఆహారధాన్యాలు పొందారు. ఇతర ప్రభుత్వ పథకాల మాదిరిగా కాకుండా దీనికి చట్టరూపం కల్పించారు.

ఆహార భద్రతా చట్టం అంటే...

జాతీయ ఆహార భద్రతా చట్టం కింద అత్యంత నిరుపేద కుటుంబాలకు నెలకు మొత్తం 35 కిలోల ఆహారధాన్యాలు అందించారు. కిలో బియ్యం మూడు రూపాయలు, కిలో గోధుమలు రెండు రూపాయలు, కిలో తృణధాన్యాలు రూపాయికి అందజేశారు. ఇక పేద కుటుంబాలకు సంబంధించి ఒక్కో లబ్దిదారుడికి ఇవే ధరలపై ఐదు కిలోల ఆహారధాన్యాలు అందించారు. మోడీ తొలిసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఇది కొనసాగింది.

రేషన్ సంచులపై మోడీ బొమ్మ

2020లో కోవిడ్ మహమ్మారి దేశాన్ని అతలాకుతలం చేసినప్పుడు పేదలు పడిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఆహారధాన్యాల పంపిణీ పరిమాణాన్ని రెట్టింపు చేసింది. ఎనిమిది నెలల పాటు వాటిని ఉచితంగా అందజేసింది. గత సంవత్సరం జనవరి 1 నాటికి కోవిడ్‌కు సంబంధించిన అన్ని సహాయక చర్యలను నిలిపివేసినప్పటికీ ఉచిత ఆహారధాన్యాల పంపిణీని మాత్రం కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఏడాది జనవరి 1 నుండి ఐదు సంవత్సరాల పాటు ఇది కొనసాగుతుంది. అయితే నిరుపేదలు, పేదలకు అందజేస్తున్న ఆహారధాన్యాల సంచులపై ప్రధాని మోడీ చిత్రాన్ని ముద్రించారు. దీంతో అందరూ ఇది మోడీ పథకమేమోనని భావించారు. వాస్తవానికి సబ్సిడీ ధరపై ఆహారధాన్యాల పంపిణీ అనేది యూపీఏ పాలనలోనే మొదలైంది. కాకపోతే ఇప్పుడది ఉచిత పంపిణీగా మారింది. అంతే తేడా.

> **10-14 కోట్ల మంది దూరం**
>
> ఇక్కడ గమనించాల్సిన మరో ముఖ్యమైన విషయమేమంటే ఆహారధాన్యాల ఉచిత పంపిణీ 80 కోట్ల మంది ప్రజలకు ఎంతో కొంత లబ్ధి చేకూరుస్తున్నప్పటికీ మరో 10-14 కోట్ల మందికి ఈ పథకం వర్తించడం లేదు. ఈ లెక్కలు కూడా 2011 నాటివి. అప్పటి నుండి జనగణన సహా పలు పత్రాలను తాజా పరచలేదు. ఈ నేపథ్యంలో ఇప్పుడు అర్హులైన లబ్దిదారుల సంఖ్య మరింత పెరిగి ఉండవచ్చు.

గోరంత ప్రయోజనమే

వాస్తవానికి ఆహారధాన్యాల ఉచిత పంపిణీ పథకం నిరుపేదలు, పేదలకు పెద్దగా ఆర్థిక ప్రయోజనం కలిగించలేదు. అత్యంత నిరుపేద కుటుంబాలు తాము వినియోగించే ఆహారధాన్యాల పరిమాణం ఆధారంగా బియ్యంపై నెలకు రూ.70, గోధుమలపై రూ.105 మాత్రమే ప్రయోజనం పొందాయి. ఈ కొద్దిపాటి వెసులుబాటుతో పేదల కష్టాలు గట్టెక్కుతాయా? రేషన్ సంచులపై మోడీ బొమ్మను ముద్రించినంత మాత్రాన వారంతా బీజేపీకే ఓటేస్తారా? అసలు పీఎంజీకేఏవై ద్వారా ఎంతమంది లబ్ధి పొందారు అనేది పరిశీలిస్తే జాతీయ స్థాయిలో 2023 జూన్ 30 నాటికి 8.95 కోట్ల మంది నిరుపేదలు, 71.15 కోట్ల మంది పేదలు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందారు. అయితే పేదలతో పోలిస్తే నిరుపేదలే ఎక్కువ లబ్ధి పొందారు. ఎందుకంటే వారికి పేదల కంటే ఎక్కువ పరిమాణంలో ఉచితంగా ఆహారధాన్యాలు లభించాయి.

> **ఆర్థిక భారం తక్కువే**
>
> సబ్సిడీపై పంపిణీ నుండి ఉచిత పంపిణీకి నిర్ణయం తీసుకోవడం వల్ల ప్రభుత్వంపై ఎంత భారం పడిందో పరిశీలిద్దాం. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద ఆహారధాన్యాల సేకరణ, నిల్వ, పంపిణీ ఖర్చును కలిపి ప్రభుత్వం కేంద్ర బడ్జెట్‌లో 'ఆహార సబ్సిడీ'గా చూపుతోంది. 2014లో మోడీ అధికారంలోకి వచ్చినప్పుడు జాతీయ ఆహార భద్రతా చట్టం అమలు కోసం ప్రభుత్వం సుమారు 6 శాతం (మొత్తం బడ్జెట్ వ్యయంలో) ఖర్చు చేసింది. ఆ తర్వాత రెండు సంవత్సరాల పాటు ఆహార సబ్సిడీని పెంచింది. 2016 నుండి 2020 వరకూ ఆహార సబ్సిడీపై ప్రభుత్వ వ్యయం తగ్గుతూ వచ్చింది. 2020లో మొత్తం ప్రభుత్వ వ్యయంలో ఆహార సబ్సిడీ కోసం పెట్టిన ఖర్చు కేవలం 4 శాతం మాత్రమే. కోవిడ్ తర్వాత ఈ పద్దు కింద వ్యయం ఎప్పుడూ 5 శాతం కంటే తక్కువగానే ఉంటోంది. దీనిని బట్టి అర్థమవుతోంది ఏమంటే సబ్సిడీపై పంపిణీ నుండి ఉచిత పంపిణీకి మారడం వల్ల ప్రభుత్వంపై పెద్దగా ఆర్థిక భారం పడలేదు. కానీ ప్రచారం మాత్రం లభించింది.

రాజకీయ ప్రభావం ఉంటుందా?

దేశంలోని పలు రాష్ట్రాలు అర్హత కలిగిన కుటుంబాలన్నింటికీ దాదాపుగా ఆహారధాన్యాలు అందజేస్తున్నాయి. 2016 నాటికే జాతీయ ఆహార భద్రతా చట్టాన్ని అన్ని రాష్ట్రాలు అమలు చేయడంతో ఇదేమీ ఆశ్చర్యం కలిగించే విషయం కాదు. అయితే ఆసక్తికరమైన విషయమేమంటే ప్రధాని స్వరాష్ట్రమైన గుజరాత్ మాత్రం లక్ష్యానికి దూరంగానే ఉంది. అసోం, బీహార్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, మణిపూర్, ఒడిషా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు జనాభాలో 80 శాతం మందిని లబ్దిదారులుగా గుర్తించాయి. ఈ రాష్ట్రాలన్నీ దాదాపుగా రాజకీయ ప్రాధాన్యత కలిగినవే. లోక్‌సభలోని మొత్తం స్థానాల్లో మూడో వంతు స్థానాలు ఈ రాష్ట్రాల్లోనే ఉన్నాయి. ఆహారధాన్యాల పంపిణీ ఓట్లను రాలిస్తే...లేదా కనీసం కొంతమంది లబ్దిదారులైనా పాలక పక్షానికి ఓటేస్తే... ఈ పథకం చూపే రాజకీయ ప్రభావం గణనీయంగానే ఉంటుంది.



ఢిల్లీ మెట్రో రైలులో రాహుల్ గాంధీతో ప్రయాణికుల సెల్ఫీ

పట్టణ ఓటర్లపై రాజకీయ ప్రకటనల ప్రభావం



న్యూఢిల్లీ : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వివిధ రాజకీయ పార్టీలు ఇచ్చిన ప్రకటనలు పట్టణ ఓటర్లపై ప్రభావం చూపాయని యూగవ్ సంస్థ నిర్వహించిన సర్వే తెలిపింది. లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేసిన ప్రతి పది మంది పట్టణ ఓటర్లలో ఆరుగురు బీజేపీ ప్రకటనల కారణంగా ప్రభావితులయ్యారని ఆ సర్వే తేల్చింది. ఎన్నికల సమయంలో తాము రాజకీయ ప్రకటనలు చూశామని 76శాతం మంది తెలుపగా కేవలం 14శాతం మంది మాత్రమే వాటిని పట్టించుకోలేదని చెప్పారు.

కనీసం ఒక ప్రకటన అయినా చూశామని చెప్పిన వారిలో 81 శాతం మంది బీజేపీ యాడ్స్‌ను వీక్షించారు. కాంగ్రెస్ ఇచ్చిన ప్రకటనలు చూశామని 47శాతం మంది తెలియజేశారు. ఆమ్‌ఆద్మీ పార్టీ ప్రకటనలు చూశామని కేవలం 12శాతం మంది మాత్రమే చెప్పారు. ఇతర పార్టీల యాడ్స్‌ను 7శాతం మంది చూశారు. 1981-1996 మధ్య జన్మించిన వారు ఎక్కువగా కాంగ్రెస్ ప్రకటనలు చూడడం గమనార్హం. రాజకీయ ప్రకటనలు వచ్చిన మాధ్యమాలలో యూట్యూబ్ అగ్రస్థానంలో నిలిచింది. ఈ వేదికలో తాము యాడ్స్ చూశామని 67 శాతం మంది తెలిపారు. 58 శాతం వీక్షకులతో టీవీ రెండో స్థానంలో నిలిచింది. 43 శాతం మందితో ఇన్‌స్టాగ్రామ్, 38 శాతం మందితో వాట్సప్, 35 శాతం మందితో మెటా తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. బీజేపీ ప్రకటనలు సృజనాత్మకంగా ఉన్నాయని 58 శాతం మంది పట్టణ ఓటర్లు అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ యాడ్స్‌పై 28 శాతం మంది, ఆప్ ప్రకటనలపై 6 శాతం మంది ఈ రకమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.



నోటీసు చూసి షాకయ్యా !

- పిలవకపోతే ఎలా ప్రచారం చేస్తా? : మాజీ మంత్రి, బీజేపీ ఎంపీ జయంత్ సిన్హా

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఎన్నికల ప్రచారంలో ఎందుకు పాల్గొనలేదంటూ పార్టీ ఇచ్చిన షోకాజ్ నోటీసుపై బీజేపీ సీనియర్ నేత, హజారీబాగ్ ఎంపీ జయంత్ సిన్హా స్పందించారు. నోటీసును చూసి ఆశ్చర్యపోయానన్నారు. ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో ఎందుకు ఓటు వేయలేదని, ఎన్నికల ప్రచారంలో ఎందుకు పాల్గొనలేదో వివరణ అడుగుతూ బీజేపీ జార్ఖండ్ ప్రధాన కార్యదర్శి ఆదిత్య సాహు షోకాజ్ నోటీసు జారీ చేశారన్నారు. వ్యక్తిగత కారణాల రీత్యా తాను విదేశాల్లో ఉండటంతో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు ఉపయోగించుకున్నట్టు ఆయన తన సమాధానంలో పేర్కొన్నారు. షోకాజ్ నోటీసుపై రెండు పేజీల వివరణతో కూడిన లేఖను జయంత్ సిన్హా విడుదల చేశారు. షోకాజ్ నోటీసు చూడగానే తాను షాకయ్యానని, ఆ లేఖ మీడియాలో ప్రత్యక్షమవ్వడంతో మరింత ఆశ్చర్యానికి గురయ్యానని సిన్హా పేర్కొన్నారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేయబోనని తాను ఈ ఏడాది మార్చి 2న ప్రకటించిన విషయాన్ని లేఖలో పొందుపర్చారు. బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డాతో మాట్లాడిన తరువాత ఈ లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయకూడదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.

పిలవకపోతే ఎలా ప్రచారం చేస్తా?

హజారీబాగ్ అభ్యర్థిగా పార్టీ మనీష్ జైస్వాల్‌ను ప్రకటించిందని, మార్చి8న ఆయనకు తాను అభినందనలు తెలపడంతో ఆయన అభ్యర్థిత్వానికి మద్దతు తెలిపానన్నారు. తాను ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని పార్టీ భావించి ఉంటే తనను సంప్రదించి ఉండేవారని, జార్ఖండ్‌కు చెందిన పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే, పార్టీ ముఖ్య నాయకులు ఎవరూ తనను సంప్రదించలేదని సిన్హా లేఖలో పేర్కొన్నారు. పార్టీ బహిరంగ సభలు, సంస్థాగత సమావేశాలకు తనను పిలవలేదన్నారు. లోక్‌సభ స్పీకర్‌కు సమాచారం ఇచ్చిన తరువాత వ్యక్తిగత పనుల కారణంగా మే10న విదేశాలకు వెళ్లానని జయంత్ సిన్హా స్పష్టం చేశారు. పార్టీ తనను ఎలాంటి కార్యక్రమాలకు పిలవకపోవడంతో తన అవసరం లేదనిపించిందన్నారు. విదేశాలకు వెళ్లే ముందు తాను పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నట్లు తెలిపారు. తాను ఓటు వేయలేదని ఆరోపించడం సరికాదన్నారు. పార్టీలో తన బాధ్యతలను ఎంతో నిబద్ధతతో, నిజాయితీతో నిర్వర్తించానని, అలాగే తన పనితీరుకు ఎన్నోసార్లు ప్రశంసలు లభించిన విషయాన్ని లేఖలో సిన్హా గుర్తుచేశారు.

నిరాశకు లోనయ్యా

తనకు పార్టీ ఇచ్చిన షోకాజ్ నోటీసుపై మీడియాలో ప్రచారం కావడం నిరాశ పర్చిందన్నారు. ఈ లేఖను బహిరంగ పర్చడం తన దృష్టిలో సరికాదన్నారు. ఇటువంటి వైఖరి అంకితభావంతో పనిచేసే పార్టీ కార్యకర్తలను నిరాశ పరచడమే అవుతుందన్నారు. పార్టీ కోసం విధేయతతో పనిచేసే తనను కావాలని టార్గెట్ చేసినట్లు కనిపిస్తోందని సిన్హా తన వివరణలో పేర్కొన్నారు.

ఇదేం తీరు?

ఈసీని ఎండగట్టిన ది హిందూ, డక్కన్ హెరాల్డ్ సంపాదకీయాలు

న్యూఢిల్లీ : సార్వత్రిక ఎన్నికల నిర్వహణ తీరుపై రెండు ఆంగ్ల పత్రికలు గురువారం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాయి. ఎన్నికల నిర్వహణలో ఈసీ పక్షపాత ధోరణితో వ్యవహరిస్తోందని ఆరోపించాయి. ఈ మేరకు ది హిందూ, డక్కన్ హెరాల్డ్ పత్రికలు తమ సంపాదకీయాల్లో ఈసీ తీరును ఎండగట్టాయి.

ఎన్నికల ప్రసంగాల్లో మతపరమైన అంశాలు లేవనెత్తవద్దని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఈసీ తాజాగా రాసిన లేఖను 'ది హిందూ' పత్రిక సంపాదకీయం ప్రస్తావించింది. అయితే ఇప్పటికే ఆలస్యమైందని, తాను నిస్పాక్షికంగా వ్యవహరిస్తున్నానని ప్రజలకు ఈసీ నచ్చచెప్పలేకపోయిందని వ్యాఖ్యానించింది. డక్కన్ హెరాల్డ్ పత్రిక మరింత కఠిన పదజాలంలో ఈసీపై మండిపడింది. అన్ని విషయాల్లో ఈసీ వైఫల్యం కొట్టొచ్చినట్లు కన్పిస్తోందని తెలిపింది.

అసమర్థత చాటుకున్న ఈసీ : ది హిందూ

'బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఈసీ లేఖలు రాయడం గుడ్డిలో మెల్ల మాదిరిగా ఉంది. ఈసీ తన అసమర్థత కారణంగా ఓటర్లను నిరుత్సాహానికి గురిచేసింది. సమర్థతతో, నిస్పాక్షికతతో సజావుగా ఎన్నికలు నిర్వహించి కాపలా కుక్క మాదిరిగా ఉండాల్సిన ఈసీ తన అసమర్థతను చాటుకుంది. దీనంతటికీ కమిషన్ సభ్యులను నియమించిన పాలకులే బాధ్యత వహించాల్సి ఉంటుంది. వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు జగన్, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, తెలంగాణ మంత్రి కొండా సురేఖ, బీజేపీ నేతలు శోభా కరంద్లజే, దిలీప్ ఘోష్, కాంగ్రెస్ నాయకులు సుప్రియా ష్రినాటే, రణదీప్ సూర్జివాలాపై ఈసీ తీసుకున్న చర్యల కారణంగా కొంత నిస్పాక్షికత కన్పించినా అది సరిపోదు' అని 'ది హిందూ' సంపాదకీయం తెలిపింది. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్, అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మపై వచ్చిన ఫిర్యాదులు ఇప్పటికీ పెండింగులోనే ఉన్నయని ఆ పత్రిక గుర్తు చేసింది.



దాని పనులు కోర్టులు చేస్తున్నాయి : డక్కన్ హెరాల్డ్

ఈసీ చేయాల్సిన పనులను ఇప్పుడు న్యాయస్థానాలు చేస్తున్నాయని డక్కన్ హెరాల్డ్ వ్యాఖ్యానించింది. 'అభ్యంతరకరమైన, అపవాదులు వేసే ప్రకటనలు ఇవ్వవద్దని కలకత్తా హైకోర్టు బీజేపీని ఆదేశించింది. ఫిర్యాదులపై ఈసీ సకాలంలో స్పందించడం లేదని చెప్పడానికి ఇదో ఉదాహరణ. కొల్‌కతా కేసు ఒక్కటే కాదు. ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు సంబంధించి సకాలంలో చర్యలు తీసుకోవడంలో ఈసీ వైఫల్యం అనేక సందర్భాల్లో బహిర్గతమైంది. ఒకవేళ చర్యలు తీసుకున్నప్పటికీ అవి ఛోటా నాయకుల పైనే. అది కూడా సకాలంలో కాకుండా ఆలస్యంగా తీసుకున్నది. గత ఎన్నికల్లో కంటే ఇప్పుడు విద్వేష ప్రసంగాలు, మతపరమైన ప్రకటనలు ఎక్కువగా చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యంగా ప్రధాని మోడీ ముస్లింలపై విషం చిమ్ముతున్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తున్నారు. ఎన్నికల కమిషన్ తన స్వతంత్రతను తానే నీరుకారుస్తోంది. ఫిర్యాదులపై సకాలంలో చర్యలు తీసుకోవడంలో విఫలం కావడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని కోల్పోతోంది. రాజకీయ పార్టీలకు బుధవారం జారీ చేసిన సాధారణ మార్గదర్శకాలు ఈ అభిప్రాయాన్ని మార్చలేకపోతున్నాయి' అని తెలిపింది.

ఓట్ల తారుమారుకు అవకాశం

120 పౌర సమాజ సంస్థల హెచ్చరిక



న్యూఢిల్లీ : లెక్కింపు రోజున ఓట్లను తారుమారు చేసే అవకాశం ఉన్నదని 120 పౌర సమాజ సంస్థలు హెచ్చరించాయి. ఎన్నికల కమిషన్‌ను ఎలా జవాబుదారీ చేయాలనే విషయంపై పలువురు హక్కుల కార్యకర్తలు, ప్రభుత్వ మాజీ ఉన్నతోద్యోగులు, నిపుణులు కర్నాటకలో ఆరు గంటల పాటు కూలంకషంగా చర్చించారు. న్యూఢిల్లీలోనూ, దేశంలోని ఇతర ప్రాంతాల్లోనూ ఇలాంటి సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. విధి నిర్వహణలో ఈసీ తరచుగా విఫలమవుతున్న నేపథ్యంలో ఈ సమావేశం అవసరమైందని రాజకీయ ఆర్థికవేత్త పరకాల ప్రభాకర్ తెలిపారు.

'ఇప్పుడు మాకు ఓ పరిమితమైన లక్ష్యం ఉంది. ప్రజలు బ్యాలెట్ ద్వారా తమ తీర్పును వెలువరించాలి. అది ఏదైనా సరే. అలా జరగకపోతే ప్రజల పౌర హక్కుల పరిరక్షణ కోసం పౌర సమాజం దానిని సవాలు చేయాల్సి వస్తుంది' అని పరకాల చెప్పారు. ఎన్నికల కమిషన్ సభ్యుల నియామక ప్రక్రియ నుండి భారత ప్రధాన న్యాయమూర్తిని తప్పించడం ఈసీ నిస్పాక్షికతపై తీవ్రమైన అనుమానాలు రేకెత్తిస్తోందని అన్నారు. తాము ఈసీని నిందించడం లేదని, అయితే తమ అనుమానాలు నిరాధారమైన వని ఆ సంస్థ తేల్చాల్సి ఉంటుందని చెప్పారు. కానీ ఈసీ చర్యలు తమ అనుమానాలను మరింత పెంచుతున్నాయని అన్నారు. ప్రధాని, ఆయన పార్టీ విద్వేష ప్రసంగాలు చేస్తున్నా, ప్రవర్తనా నియమావళిని తరచూ ఉల్లంఘిస్తున్నా దానిని అడ్డుకోవడంలో లేదా కనీసం నిరుత్సాహపరచడంలో ఈసీ విఫలమైందని ఆరోపించారు.

దేశంలో ఇప్పుడు జరుగుతున్నంతగా గతంలో ఎన్నడూ ఎన్నికలు అనుమానంతో, అపోహలతో జరగలేదని రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఎంజీ దేవసహాయం చెప్పారు. ప్రజాస్వామ్యం కావాలా నియంతృత్వం కావాలా అనేదే ఇప్పుడు ప్రజల ముందు ఉన్న ప్రశ్న అని ఆయన అన్నారు. ఓట్ల లెక్కింపు సమయంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని హక్కుల కార్యకర్త తీస్తా సెతల్వాడ్ సూచించారు. ఉత్తరప్రదేశ్‌లోని సంబల్, అమేథీలో ఓటర్లపై లాఠీచార్జీ చేశారని 'యునైటెడ్ అగనెస్ట్ హేట్' సంస్థకు చెందిన నదీమ్ ఖాన్ తెలిపారు.

ప్రజాస్వామ్యాన్ని బీజేపీ జైల్లో పెడితే..

అక్కడి నుంచే నడుపుతాం: కేజ్రీవాల్



(మొదటి పేజీ తరువాయి)

వ్యాపారం చేయడం, ఢిల్లీకి పూర్తి రాష్ట్ర హోదా ఇస్తాం. అవినీతిపరులకు రక్షణ కల్పించే బీజేపీ "వాషింగ్ మెషీన్"ని నాశనం చేయడంలో ఇండియా వేదిక పార్టీలు భాగస్వాములౌతాయని నేను కచ్చితంగా అనుకుంటున్నా. ఇండియా వేదికకి బలమైన మూలస్తంభం ఆప్. జూన్ 4న ఇండియా వేదిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడు, మేము ఈ హామీలను సమిష్టిగా నెరవేరుస్తాం.

మీరు గతంలో శరద్ పవార్, సోనియా గాంధీ వంటి పలువురు నేతలను అవినీతిపరులని అన్నారు. మీరు ఇప్పుడు వారిలో కొందరితో వేదికను పంచుకుంటు న్నారు. మార్పును మీరు ఎలా వివరిస్తారు?

కేజ్రీవాల్ : చరిత్రలో ఎన్నడూలేనంతగా భారతదేశ ప్రజాస్వామ్యం సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. 'ప్రతిపక్ష-ముక్త్' భారతదేశం అనే కల కోసం మన ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే ప్రతి సంస్థపై 10 సంవత్సరాలు ఎడతెగని దాడులను మనం చూశాము. ప్రతిపక్ష పార్టీలుగా విభేదాలను లెక్కించడానికి ఇది సమయం కాదు. అందరూ ఏకమై భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి భాగస్వాములు కావాల్సిన సమయం ఇది. ప్రజాస్వామ్యం లేకపోతే, మనం ఏ పార్టీలో ఉన్నామన్నది ఎలా ముఖ్యం అవుతుంది? రష్యాలో పుతిన్ తన శాశ్వత పాలనను స్థాపించి, ఇటీవల ఎన్నికల్లో 84 శాతం ఓట్లతో ఎలా గెలిచారు. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనాకు ఇటీవల 75 శాతం ఓట్లు వచ్చాయి. ప్రతిపక్షాన్ని ఎలా తుడిచిపెట్టి గెలిచారు. అదే విధంగా భారతదేశంలో ప్రధాని మోడీ 'వన్ నేషన్, వన్ లీడర్' మిషన్‌ను ప్రారంభించారు. వీరే ప్రధాని మోడీకి ఆదర్శం. దేశంలో ఇది జరగడానికి మనం అనుమతిస్తే, సాధారణ ప్రజల స్వరం లేకుండా పోతుంది. మనకు శాశ్వతంగా ఒకే పార్టీ పాలన మిగిలిపోతుంది. ఇప్పటికే చాలా నష్టం జరిగిపోయినప్పటికీ, అది జరగకుండా నిరోధించడానికి, నియంతత్వం నుంచి మన దేశాన్ని రక్షించడానికి '2024' భారతదేశ ప్రజలకు ఉన్న చివరి అవకాశం.

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో మీ పార్టీ రెండు నిర్ణయాత్మక విజయాలు సాధించగలిగింది. కానీ ఢిల్లీ నుంచి లోక్‌సభ సీటును గెలుచుకోలేకపోయింది. ఈసారి మీ పార్టీ విధానం దీనికి భిన్నంగా ఉంటుందా?

కేజ్రీవాల్ : ఈసారి రెండు పెద్ద మార్పులు చోటుచేసుకున్నాయి. గత పదేండ్లలో ఆప్ శరవేగంతో అభివద్ధి చెందింది. దశాబ్దంలో జాతీయ పార్టీగా అవతరించిన మొదటి పార్టీగా నిలిచింది. బీజేపీ, కాంగ్రెస్ తర్వాత రెండు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు ఉన్న ఏకైక పార్టీ మాదే. మాకు నాలుగు రాష్ట్రాలలో ఎమ్మెల్యేలు ఉన్నారు. భారతదేశం అంతటా స్థానిక సంస్థలకు ఎన్నికైన అసంఖ్యాక సభ్యులు ఉన్నారు. గతంలో లోక్‌సభ ఎన్నికల్లో చిన్న ప్రాంతీయ పార్టీగా పోటీ చేశాం. నేడు మేము జాతీయ శక్తిగా ఉన్నాం. జాతీయంగా ఆకర్షించే పాలనా నమునాను కలిగి ఉన్నాం. మరో పెద్ద మార్పు ఏమిటంటే మేము పోరాడడం ఇదే మొదటిసారి.

మీరు కుల ఆధారిత రిజర్వేషన్లకు మద్దతిస్తారా?

కేజ్రీవాల్ : కచ్చితంగా. సమాజంలోని అట్టడుగున నివసిస్తున్న వర్గాలు ప్రధాన స్రవంతిలో ఖాళీలను ఆక్రమించుకోవడానికి కుల ఆధారిత రిజర్వేషన్లు సహాయపడతాయి. ఇది వారి హక్కు. రాజ్యాంగాన్ని మార్చాలని, రిజర్వేషన్‌ను అంతం చేయాలని భావిస్తున్నందున తమకు 400 ప్లస్ సీట్లు కావాలని సీనియర్ బీజేపీ సభ్యులు బహిరంగంగా చెప్పడం నాకు షాకింగ్‌గా ఉంది. బీజేపీ రాజ్యాంగాన్ని, బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను గౌరవించడం లేదు. వారు దానిని మార్చడానికి తహతహలాడుతున్నారు. కాని మేము మా చివరి శ్వాస వరకు వారితో పోరాడుతాం.

సంపాదకీయం

ఆ నిర్ణయాన్ని స్వాగతిద్దాం..

అనేక తర్జన భర్జనల తరువాత 2024 మేనెల 28లోగా పాలస్తీనాను స్వతంత్ర దేశంగా గుర్తించాలని స్పెయిన్, ఐర్లాండ్,నార్వే నిర్ణయించాయి. నిజానికి 2014 నవంబరు 17న ఒక తీర్మానంలో 319-2 ఓట్ల తేడాతో గుర్తించేందుకు ప్రభుత్వానికి అధికారమిస్తూ ఒక తీర్మానాన్ని స్పెయిన్ పార్లమెంటు తీర్మానించింది. ప్రధాన స్రవంతికి దూరంగా లేదా వ్యతిరేక శిబిరంలో ఉండి ఇంతకాలంగా విమర్శలపాలైన ఈ దేశాలు ఇప్పటికైనా ఈ సముచిత నిర్ణయం తీసుకోవటాన్ని స్వాగతించాల్సిందే. అయితే

> మూడు దేశాల చర్యతో ఐరోపాలో మరికొన్ని దేశాలు అదే బాట పట్టవచ్చనే చర్చ జరుగుతోంది.తాము కూడా పరిశీలిస్తున్నట్లు మాల్టా, స్లోవేనియా మార్చినెలలో ప్రకటించాయి. ఐరోపా స్పందన ఎంతో బలహీనంగా ఉన్నందున మిగతా దేశాలతో నిమిత్తం లేకుండా ఏకపక్షంగా గుర్తింపు ఇచ్చేందుకు ముందుకు పోవాల్సిన పరిస్థితిలో ఉన్నామని ఈ రెండు దేశాల ప్రధానులతో మాడ్రిడ్‌లో జరిపిన చర్చల తరువాత స్పెయిన్ అధ్యక్షుడు పెడ్రో సాంచెజ్ ప్రకటించాడు.తాము కూడా వీటితో జతకడతామని బెల్జియం, పోర్చుగల్ దేశాలు సంకేతాలు పంపినప్పటికీ అడుగు ముందుకు పడలేదు.

దీనివలన కొత్తగా పాలస్తీనా అరబ్బులకు ఒరిగేదేమి ఉంటుంది అన్న వ్యాఖ్యానాలు వెలువడ్డాయి. ఇప్పటికే 139 దేశాలు గుర్తించాయి. ఐరాసలో పాలస్తీనాకు ఇప్పుడున్న పరిశీలక హోదా స్థాయికి బదులు పూర్తిస్థాయి దేశంగా గుర్తించాలనే బాటలో మరొక అడుగువేసే తీర్మానంపై తాజాగా 143 దేశాలు మద్దతుగా ఓటువేశాయి. పరిశీలక హోదాకు పరిమితం కాకుండా కొత్త హక్కులు, చర్చల్లో అన్ని అంశాలపై మాట్లాడే సభాహక్కులు ఇవ్వాలన్నదే దాని సారం, మరో విధంగా చెప్పాలంటే పూర్తి స్థాయి సభ్యత్వ హోదాను ఆమోదించటమే. భద్రతా మండలిలో తీర్మానం పెడితే నరుకుతా అంటూ 'వీటో' కత్తితో వీరంగం వేస్తున్న అమెరికా ఉన్నంతవరకు ఇలాంటి ఎన్ని తీర్మానాలు చేసినా ప్రయోజనం ఉండదు. మరి మూడుదేశాల గుర్తింపుతో ఎలాంటి ప్రభావం ఉండదా అంటే తప్పకుండా ఉంటుంది. పాలస్తీనాను వ్యతిరేకిస్తున్న శక్తులపై ఒత్తిడి పెరుగుతుంది. వాటి ప్రజాస్వామ్య, మానవత్వ ముసుగులు మరికొంత చిరిగి నగ్నరూపాలు మరింతగా కనిపిస్తాయి. మొద్దుబారిన పాలకుల దున్నపోతు చర్మాల మీద స్పందన లేకున్నా పౌరుల్లో చురుకు పుట్టిస్తాయి. అమెరికా, ఐరోపా దేశాల్లోని విశ్వవిద్యాలయాల్లో ఉద్యమిస్తున్న విద్యార్థులకు ఊపుని స్తాయి, దూరంగా ఉన్నవారికి మనమెందుకు స్పందించటం




లేదనే ఆలోచన కలిగిస్తాయి.

ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు, రక్షణ మంత్రి గాలాంట్‌కు సమన్లు జారీచేయాలని అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు ప్రాసిక్యూటర్ కోరటం ఇజ్రాయిల్‌కు దిగ్భ్రాంతి కలిగించింది. దీనికి తోడు మూడు దేశాల ప్రకటనతో ఇజ్రాయిల్‌కు ఆగ్రహం కలిగింది. ఉక్రోషంతో ఆ దేశాల నుంచి తమ రాయబారులు వెనక్కు రావాలని ఆదేశించింది. ఉగ్రవాదానికి ఇచ్చిన బహుమతి అంటూ చిందులేసింది. స్వతంత్ర పాలస్తీనాను రెండుగా విభజించి ఇజ్రాయిల్ ఏర్పాటుకు ఐరాస తీర్మానించిన సంగతి తెలిసిందే. తరువాత అడ్డం తిరిగిన పశ్చిమదేశాలు పాలస్తీనాను గుర్తించేందుకు అంగీకరిస్తూనే ఆచరణ సాధ్యం గాని షరతులను ముందుకు తెస్తూ అడ్డుపడుతున్నాయి.రెండు పక్షాల మధ్య నేరుగా సంప్రదింపులు జరిగిన తరువాతే తప్ప ఏకపక్షంగా గుర్తింపు ఇవ్వకూడదన్న తన అప్రజాస్వామిక వైఖరిని మరోసారి మూడు దేశాల ప్రకటన తరువాత అమెరికా ప్రదర్శించింది. గాజాలో హమాస్ ఉన్నంత వరకు పాలస్తీనా దేశాన్ని తాము గుర్తించబోమని బ్రిటన్ విదేశాంగ మంత్రి కామెరాన్ సెలవిచ్చాడు. హమాస్ నిన్నగాక మొన్న ఉనికిలోకి వచ్చింది, అంతకు ముందు ఎందుకు గుర్తించలేదన్న ప్రశ్నకు సమాధానం ఏమిటి ? మేకపిల్లను తినదలచుకున్న తోడేలు చెప్పిన కుంటిసాకు కథ తప్ప మరొకటి కాదు. తనకు కేటాయించిన ప్రాంతాలకు పరిమితం గాకుండా తమ రక్షణకు హామీగా ఉండాలంటూ అడ్డగోలు వాదనలతో పాలస్తీనా ప్రాంతాలను ఆక్రమించుకోవటమే కాదు, జనాభా స్థితిగతులను మార్చివేసేందుకు ఆ ప్రాంతాలలో యూదుల నివాసాలను ఏర్పాటు చేసింది ఇజ్రాయిల్. అరబ్బులను మైనారిటీగా మార్చి వాటిని చూపి అవి కూడా తమవే అంటున్న ఇజ్రాయిల్‌తో పాలస్తీనా విముక్తిని కోరుకుంటున్నవారికి ఏకీభావం ఎలా ఉంటుంది.

మూడు దేశాల చర్యతో ఐరోపాలో మరికొన్ని దేశాలు అదే బాట పట్టవచ్చనే చర్చ జరుగుతోంది.తాము కూడా పరిశీలిస్తున్నట్లు మాల్టా, స్లోవేనియా మార్చినెలలో ప్రకటిం చాయి. ఐరోపా స్పందన ఎంతో బలహీనంగా ఉన్నందున మిగతా దేశాలతో నిమిత్తం లేకుండా ఏకపక్షంగా గుర్తింపు ఇచ్చేందుకు ముందుకు పోవాల్సిన పరిస్థితిలో ఉన్నామని ఈ రెండు దేశాల ప్రధానులతో మాడ్రిడ్‌లో జరిపిన చర్చల తరువాత స్పెయిన్ అధ్యక్షుడు పెడ్రో సాంచెజ్ ప్రకటించాడు. తాము కూడా వీటితో జతకడతామని బెల్జియం, పోర్చుగల్ దేశాలు సంకేతాలు పంపినప్పటికీ అడుగు ముందుకు పడలేదు. ఇన్ని దేశాలు తమ వైఖరిని స్పష్టంగా వెల్లడిం చినా ఇజ్రాయిల్, దాని దుండగాలకు మద్దతు, పాలస్తీనా స్వతంత్ర దేశ ఏర్పాటుకు మోకాలడ్డుతున్న అమెరికా మరికొన్ని దేశాల వైఖరిలో రాని మార్పు ఇప్పుడు వస్తుందని భావించనవసరం లేదు. వీటో కత్తిని ఝులిపిస్తున్న అమెరికా ఉన్నంత వరకు దానికి తోడుగా ఇజ్రాయిల్ మినహా ప్రపంచ దేశాలన్నీ గుర్తించినా ఆచరణలో తక్షణ ప్రయోజనం కనిపించదు.

మోడీకి కలలో అయోధ్య రాముడెందుకు చెప్పలేదూ?




డాక్టర్ దేవరాజు మహారాజు

> ప్రజలు వాస్తవమైన ఆనందం ఏమిటో గ్రహించిన రోజున, ఆ ఆనందాన్ని పొందడం సాధ్యమేనని తెలుసుకున్న రోజున, మతం అదృశ్యమౌతుంది- అయితే, పాలకవర్గాలు తమ ప్రయోజనాల రీత్యా- ప్రజలు అసలు విషయం తెలుసుకోకుండా అడ్డుపడు తుంటారు. తమ ఆధిపత్యాన్ని కాపాడుకోవడానికి మతాన్ని ఉపయోగించుకుంటారు.
>
> - ఆగస్ట్ బెబెల్, రచయిత, వక్త, జర్మన్ సోషలిస్ట్ రాజకీయవేత్త.

తెలివిగలవాడికైతే వాడి మెదడు పనిచేస్తుంది. తెలివిలేనివాడికైతే వాడి నాలుక పనిచేస్తుంది - అనే మాట ఉంది. తెలివిగల నాయకుడే కదా సకారాత్మకమైన నిర్ణయాలు తీసుకుని, ఒకవైపు ప్రజా సంక్షేమం మీద, మరోవైపు అభివృద్ధి మీద దృష్టి పెడతాడూ? అవి చేయలేని నాయకుడు మన్‌కీ బాత్ పేరిట నాలుకను తెగ ఉపయోగిస్తాడు. కోతల పురాణం వినిపిస్తాడు. అది పదేండ్ల పాటు విన్న ఈ దేశ ప్రజలు తమకు రవ్వంతైనా లాభం చేకూరిందా?- అని ఆలోచనలో పడ్డారు! ఒక సంప్రదాయవాదుల ఇంట్లో నామకరణ మహోత్సవం జరుగుతూ ఉంది. పురో హితుడు పిల్లవాడికి 'నరేంద్ర' అనే పేరు పెట్టమని సూచించాడు. పక్కన ఓమూల కూర్చున్న పిల్లవాడి నానమ్మకు దు:ఖం ఆగలేదు. బోరున ఏడ్చింది. "ఏందమ్మా? ఏమైందీ?"- అని అందరూ ఆత్రంగా అడిగారు. "నా మనవడు ఇక ఎప్పుడూ నిజం మాట్లాడలేడు కదా?- అని ఏడుపొచ్చింది!" - అని చెప్పింది. పురోహితుడు తలవంచుకున్నాడు. బంధువులంతా పగలబడి నవ్వారు.

ఒక బఫూన్ (హాస్యగాడు) రాజు మందిరంలోకి ప్రవేశించినంత మాత్రాన అతను రాజు కాలేడు. కానీ, రాజమందిరమే సర్కస్ అవుతుంది-అనేది ఒక టర్కిష్ సామెత. ఇది మన దేశంలో ఎవరికి వర్తిస్తుందో ఈ దేశ ప్రజలకు తెలుసు. చిత్ర విచిత్ర వేషధారణలతో జనాన్ని ఆకర్షించాలనుకునే వాడు-ఈ దేశ ప్రధాని నరేంద్ర మోడీనే! ఆయన కాలంలో విదేశాల్లో దేశానికి ఉన్న పరువుపోయింది. దేశంలో కరువు పెరిగింది. ధర్మ వ్యాధి గ్రస్తుడయిన అధర్మ పాలకుడుగా ఆయన చరిత్రలో మిగిలి పోయాడు. పెద్దనోట్ల రద్దు కాలంలో ఒక పెద్దాయన ఇలా అన్నాడు. 'మాటిమాటికీ నోట్లు మార్చుకునే బదులు, ఒక్కసారే ప్రభుత్వాన్ని మార్చుకోవడం మేలు' - అని! ఈ దేశ ప్రజలు ఎప్పటినుండో అనుకుంటున్నారు. ఇక ఇప్పుడు మార్చుకునే సమయం రానే వచ్చింది.

ఇటీవల ఈ దేశ ప్రధాని తాను విలేకరుల సమావేశాలు ఎందుకు ఏర్పాటు చేయడో దాని వెనుక ఉన్న రహస్యం ఏమిటో బట్టబయలు చేశాడు. సోషల్ మీడియాలో అబద్ధపు వార్తలు ప్రచారమవుతున్నాయనీ, అందుకని తాను ప్రెస్‌మీట్లు పెట్టడం లేదని సెలవిచ్చారు. వంద ఎలుకల్ని మింగిన పిల్లి సత్యవచనాలు ప్రవచించినట్టుగా ఉందా వివరణ. పైగా ఆయన ఈ దేశ ప్రజల్ని కూడా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించాడు. తప్పుడు వార్తల్ని నమ్మొద్దన్నాడు. బాగానే ఉంది కానీ, నాలుగు వేల ఐటి ఉద్యోగులతో ఐటిసెల్ ఏర్పాటు చేసి తప్పుడు వార్తలు, మార్ఫింగ్ చేసిన ఫొటోలు రోజూ వేలకు వేలు దేశ వ్యాప్తంగా పంపిణీ చేస్తున్న పార్టీ ఏది తండ్రీ? ముందా విషయం చెప్పు అని అడిగేవాడు లేకనే కదా? ఇలాంటి పనికి మాలిన వివరణలా? సరే, ఆ విషయం అలా ఉండనివ్వడి. "బీజేపీ- ఆవు- రాముడు- మధుర- కాశీ- కబ్రస్థాన్- పాకిస్థాన్- శ్మశాన్- తాలిబన్‌ల మీద ఆధారపడి ఇంకా ఎంత కాలం ఎలక్షన్లు గెలుస్తుందీ? అసలు ఎప్ప టికైనా తమ స్వంత బలం మీద గెలుస్తుందా?"- అని ప్రశ్నిం చాడు ప్రసిద్ధ జర్నలిస్ట్ అశోక్ వాంఖేడే.



భారత సైన్యంలో మూడు వేల అగ్నివీర్‌లను నియుక్తం చేయడానికి అప్లికేషన్‌లు ఆహ్వానిస్తే తొమ్మిది లక్షల యాభై అయిదు వేల నిరుద్యో గులు అప్లికేషన్ పెట్టు కున్నారు. దేశం ఎంత ప్రమాదకర స్థితిలో ఉందో ఎంత దయ నీయమైన స్థితిలో ఉందో చెప్పుకొవాలంటే మన ముందు ఇలాంటి ఎన్నో సంఘటనలున్నాయి. ఇలాంటి విషయాలేవీ పట్టించుకోకుండా. "మనమంతా కలిసి అమృత్ మహోత్సవంలో పాల్గొందాం!" అని ఊకదంపుడు ఉపన్యాసాలిచ్చే బీజేపీ ప్రభుత్వ పెద్దలకు, బాధ్యులకు కండ్లు మూసుకుపోయాయా ? దేశ పరిస్థితులేవీ కనిపించడం లేదా? అని ఈ దేశ ప్రజలు ఆందోళన పడుతున్నారు. వీరిది ఎంతగొప్ప పరిపాలనో చెప్పుకోవడా నికి మరొక సంఘటన చూడండి- మణిపూర్ ముఖ్యమంత్రి రాజీనామా పత్రం సమర్పిద్దామని వెళుతూ ఉంటే, ఆయన మద్దతుదారులు ఆయన రాజీ నామా పత్రాన్ని ఆయన నుండి లాక్కుని చింపేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రికే రక్షణ లేకపోతే ఇక, సామాన్యుల సంగతేమిటీ? వెంటనే అక్కడ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి కదా? చేశాడా? బీజేపీ వారి పాలన ఆ విధంగా సాగిందన్నమాట!

> దేశానికి తిండి పెట్టే రైతుల మీద మోడీ ప్రభుత్వం బుల్లెట్లు కురిపిస్తుందా? వారి దారిలో మేకులు కొట్టిస్తుందా? ఏడు వందల మంది రైతుల ప్రాణాలు తీసి మోడీ ప్రభుత్వాన్ని ఈ దేశ ప్రజలు ఇప్పడే కాదు, ఇక ఎప్పటికీ క్షమించరు. గుజరాత్, మణిపూర్ మారణకాండలు జరిపించిన మోడీ-షాలు తమ గొయ్యి తామే తవ్వుకున్నారు. మనుషులుగా కూడా మిగిలిలేరు. అయినా, జడ్జిని చంపించిన వాడిని దేశ హోంమంత్రిగా చేసుకోవడమా? ఎంత అమానవీయం? ఎంత అమానుషం? రచయితల్ని, ఆలోచనాపరుల్ని, ప్రతిపక్ష నాయకుల్ని చంపించి, లేదా జైళ్లలోకి తోయించి రాజ్యమేలుతామనుకుంటే ఎలా? ప్రశ్నను ఎవడూ అణిచివేయలేడని తెలుసుకోని బుద్ధిహీనులు అహంకారంతో ప్రవర్తిస్తే ఏమవుతుందీ? ఆలస్యమవుతుందేమోగానీ, చివరికి మట్టి కరవాల్సిందే తప్పదు!

"జ్ఞానవంతుడు తన శత్రువులను ప్రేమించడమే కాకుండా తన స్నేహితులను ద్వేషించనూగలడు" అని అన్నాడు జర్మన్ తత్వవేత్త ఫ్రెడరిక్ నీషే. ఆ మాట అర్థం చేసుకోగలిగే స్థాయి ఆరెస్సెస్ బీజేపీలకు ఎక్కడుందీ? ప్రశ్నించిన వారిని జైల్లో తోయడమో లేక చంపేయడమో చేస్తున్న మోడీ ప్రభుత్వానికి అంతకన్నా లేదు. పదేండ్లుగా చూస్తూనే ఉన్నాం కదా? "మనిషి అత్యంత క్రూర జంతువు' - అని కూడా అన్నాడు. మరో సందర్భంలో ఫ్రెడరిక్ నీషే. గుజరాత్, మణిపూర్ మారణ కాండలు జరిపించిన మోడీ- షాల గురించే చెప్పాడా నీషే? కాదు. ఆయనె ప్పుడో ఒక యూనివర్సల్ ట్రూత్ చెప్పాడు. ఇక్కడ మన దేశ నాయకులు దాన్ని నిజం చేసి చూపారు. ఇటీవల ఒక లోక్‌సభ ఎన్నికల ర్యాలీలో మాట్లా డుతూ దేశ ప్రధాని ఇలా అన్నాడు. "కాంగ్రెస్ గనక అధికారంలోకి వస్తే అయోధ్య రామాలయం పైకి బుల్‌డోజర్లు పంపి కూలగొడతారు'' -అని! గతంలో ఆలయాలను కూల్చిన రికార్డు ఆ పార్టీకి లేదు. కానీ, ఉత్తరప్రదేశ్‌లో పేద ముస్లింల ఇండ్లపైకి బుల్‌డోజర్లు పంపిన గొప్ప సంప్రదాయం బీజేపీ - యోగి ప్రభుత్వానికి ఉందని ఈ దేశ ప్రజలకు తెలియదా? ప్రజల చెవుల్లో బీజేపీ వారు కమలం పూలు ఏనాటికీ పెట్టలేరు. వాళ్లు పెడతామన్నా ప్రజలు పెట్టించుకోరు. ముస్లిం మహిళలు చేపట్టిన షహీన్‌బాగ్ ఉద్యమం తక్కువదా? ఒక్కసారి గుర్తు చేసుకోండి! వంటచేసి టిఫిన్ బాక్సులు పెట్టి పిల్లల్ని స్కూలుకు పంపే మహిళలు, భర్తల్ని ఆఫీసులకు పంపే మహిళలు, రాజకీయాలు అంతగా తెలియని మహిళలు రోడ్డెక్కి షహీన్‌బాగ్‌లై విస్తరిం చారు. నిరసన గళాల్ని బలంగా వినిపిం చారు. నియంతలమని అనుకున్న వాళ్లంతా ఊడిపోయే 'ఖాకీ నిక్కర్లు' పట్టుకుని పరుగులు తీశారుకదా?

అది అలా ఉండనిచ్చి, రైతుల నల్లచట్టాల్ని ఈ దేశంలో రైతులు ఎలా తిప్పికొట్టారో చూశాం. వృద్ధులు, యువకులు పొలం పనులు మానుకుని, నిద్రాహారాలు మానుకుని నిరసన నినాదాలు చేస్తే-అవి ఢిల్లీ దాకానే కాదు. ప్రపంచ దేశాలన్నిటికీ వినిపించాయి. బీజేపీ ప్రభుత్వం తోకముడిచి నల్లచట్టాల్ని వెనక్కి తీసుకోవాల్సి వచ్చింది. దేశానికి తిండి పెట్టే రైతుల మీద మోడీ ప్రభుత్వం బుల్లెట్లు కురిపిస్తుందా? వారి దారిలో మేకులు కొట్టిస్తుందా? ఏడు వందల మంది రైతుల ప్రాణాలు తీసి మోడీ ప్రభుత్వాన్ని ఈ దేశ ప్రజలు ఇప్పడే కాదు, ఇక ఎప్పటికీ క్షమించరు. గుజరాత్, మణిపూర్ మారణకాండలు జరిపించిన మోడీ-షాలు తమ గొయ్యి తామే తవ్వుకున్నారు. మనుషులుగా కూడా మిగిలిలేరు. అయినా, జడ్జిని చంపించిన వాడిని దేశ హోంమంత్రిగా చేసుకోవడమా? ఎంత అమానవీయం? ఎంత అమానుషం? రచయితల్ని, ఆలోచనా పరుల్ని, ప్రతిపక్ష నాయకుల్ని చంపించి, లేదా జైళ్లలోకి తోయించి రాజ్యమేలుతామనుకుంటే ఎలా? ప్రశ్నను ఎవడూ అణిచివేయలేడని తెలుసుకోని బుద్ధిహీనులు అహంకారంతో ప్రవర్తిస్తే ఏమవుతుందీ? ఆలస్యమవుతుందోమోగానీ, చివరికి మట్టి కరవాల్సిందే తప్పదు!

ఇది హిందూ దేశమని అంటున్నారు కదర్రా? హిందూ దేవీ దేవతలు శక్తిమంతులని భ్రమిస్తున్నారు కదర్రా? మరి ఈ దేశాన్ని ఈ దేవుళ్లు వందల ఏండ్లు ముస్లింలకూ, క్రైస్తవులకు ఎందుకు అప్పగించినట్లు? విశాలమైన హిందూ దేశాన్ని లోగడ ఏ హిందూ రాజు పరిపాలించాడూ? కాస్త చరిత్ర పుస్తకాల దుమ్ము దులిపి చదువుకోండి. విశాలమైన భారత సామ్రాజ్యాన్ని పరిపాలించింది బౌద్ధ చక్రవర్తి అశోకుడు ఒక్కడే! మరి ఆ స్థాయి హిందూ రాజు ఎందుకు లేడూ? ఉన్నా ఎవరో కొందరు చిన్నా చితక రాజులున్నారు తప్ప, ఆ స్థాయి చక్రవర్తులే లేరు కదా? అయినా చదువుకున్న వారికి విషయాలు తెలుస్తాయి.

దొంగ సర్టిఫికెట్లు సంపాదించుకున్న వారికి దొంగ మాటలే వస్తాయి. ఈ బీజేపీ పాలకులు హిందూ హిందూ అని అంటూ ఉంటే దేశంలోని హిందువులకే అసహ్యం వేస్తోంది. ఏదైనా అతి చేయకూడదు కదా? మోడీ స్కాంలలో అయోధ్య రాముడు కూడా ఒక స్కామే! ఇంత అశక్తుడైన అయోధ్య రాముణ్ణి ఈ దేశ ప్రధాని ఎందుకు ప్రమోట్ చేస్తున్నట్టూ? బూచీ- అని పిల్లల్ని భయ పెట్టినట్టు ఈయన రాముణ్ణి చూపించి ప్రజలను భయపెడుతున్నాడని ఇట్టే అర్థమైపోతుంది. స్కాం అంటే కుట్ర- మోసం. అధిక సంఖ్యలో ప్రజలు నమ్ము తున్నారు కదా అని మోసపూరితంగా రాముణ్ణి రాజకీయాల్లోకి లాగి, జనాన్ని మోసపుచ్చడం స్కామ్‌కాక మరేమిటీ? అయోధ్య రామాలయం సర్వరోగ నివారిణి అనుకుంది మోడీ ప్రభుత్వం.

అయోధ్య రాముడికి అన్ని మహిమలే ఉంటే, వాటిని ఉపయోగించి ఈ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలిప్పించాలి కదా? రైతుల సమస్యకు, పౌరసత్వ సమస్యకు పరిష్కారం కనుక్కోవాలి కదా? పడిపోయిన రూపాయి విలువను హంగర్ ఇండెక్స్‌లో స్థానాన్ని గణనీయంగా పెంచు కోవాలి కదా? మన ప్రధానికి రాముడు కలలో కనిపించి మతాల వారిగా జనాన్ని విడగొట్టమ న్నాడా? అవినీతి పరులైన వారినందరినీ తమ పార్టీ వాషింగ్ మిషన్‌లో వేసి ఉతుక్కోమన్నాడా? అయోధ్య రాముడు కలలో కనిపిం చి మోడీకి ఏం చెప్పాడు? మన ప్రజలకి తెలియాలి! - సృష్టికర్త, శక్తిమంతుడు అని చెప్పే ఆ దేవుడికి అందరినీ కలిపి ఉంచగలిగే శక్తి లేదా? ఆ అయోధ్య రాముడి ఆశీస్సులతో ఈ బీజేపీ ప్రభుత్వ పెద్దలు భారత రాజ్యాంగాన్ని కాపాడేపని చేయ లేరా? రోజుకు పది అబద్ధాలాడమని రాముడేమైనా కలలో కనబడి మోడీకి చెప్పాడా? గుజరాత్, మణిపూర్ మారణ కాండలు జరిపించమని ఆ అయోధ్య రాముడే మోడీకి షాలకు కలలో కనబడి ఆజ్ఞాపించాడా? ఒక వేల ఆ దేవుడే ఇవన్నీ జరిపించండని చెప్పి ఉంటే - మణి పూర్‌లో మహిళల్ని నగ్నంగా ఊరేగించమని చెప్పిఉంటే- ఈ దేశ ప్రజలు ఆ దేవుణ్ణీ, ఈ ప్రభుత్వాన్నీ తిరస్కరించడానికి సిద్ధంగా ఉన్నారు.

> మన ప్రధానికి రాముడు కలలో కనిపించి మతాల వారిగా జనాన్ని విడగొట్టమన్నాడా? అవినీతి పరులైన వారినందరినీ తమ పార్టీ వాషింగ్ మిషన్‌లో వేసి ఉతుక్కోమన్నాడా? అయోధ్య రాముడు కలలో కనిపించి మోడీకి ఏం చెప్పాడు? మన ప్రజలకి తెలియాలి! - సృష్టికర్త, శక్తిమంతుడు అని చెప్పే ఆ దేవుడికి అందరినీ కలిపి ఉంచగలిగే శక్తి లేదా? ఆ అయోధ్య రాముడి ఆశీస్సులతో ఈ బీజేపీ ప్రభుత్వ పెద్దలు భారత రాజ్యాంగాన్ని కాపాడే పని చేయలేరా? రోజుకు పది అబద్ధాలాడమని రాముడేమైనా కలలో కనబడి మోడీకి చెప్పాడా? గుజరాత్, మణిపూర్ మారణకాండలు జరిపించమని ఆ అయోధ్య రాముడే మోడీకి షాలకు కలలో కనబడి ఆజ్ఞాపించాడా? ఒక వేల ఆ దేవుడే ఇవన్నీ జరిపించండని చెప్పి ఉంటే - మణిపూర్‌లో మహిళల్ని నగ్నంగా ఊరేగించమని చెప్పిఉంటే- ఈ దేశ ప్రజలు ఆ దేవుణ్ణీ, ఈ ప్రభుత్వాన్నీ తిరస్కరించడానికి సిద్ధంగా ఉన్నారు.

- కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు విజేత, జీవశాస్త్రవేత్త (మెల్బోర్న్ నుంచి)


మెయిల్ @ నవతెంగాణ

కార్పొరేట్ ఆస్పత్రుల దోపిడీని అరికట్టాలి

కార్పొరేట్ ఆస్పత్రుల దోపిడీ రోజురోజుకూ విపరీతమవుతున్నది. రోగికి ఉన్న జబ్బు బాధ కన్నా హాస్పిటల్స్‌లో కట్టే బిల్లే మరింత ఆందోళనకు గురిచేస్తోంది. ఎందుకంటే రోగమొక్కటే కానీ డాక్టర్‌ను, హాస్పిటల్‌ను బట్టి డబ్బులు వసూలు చేస్తున్నారు. అవసరమున్నా, లేకున్నా రోగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారు. ఈ హాస్పిటల్స్‌కు వైద్య చికిత్స కోసం వెళ్తే రెండునెలలకు మందులు రాసి తీసుకోమంటున్నారు.కానీ వారం, పదిరోజుల్లో ఉచితంగా వైద్య సేవలు పొందచ్చని చెబుతున్నారు. పూర్తిగా మందులు వాడితేనే కదా జబ్బు తగ్గిందా లేదా అనే విషయంలో ఒక నిర్ధారణకు వస్తాము. పదిరోజుల్లో ఎలా తెలుస్తుంది?ఒక్కసారి ఆలోచించాలి. పేరుకు మాత్రం ఉచితం అనడమే గానీ దీనివల్ల ఎవరికి ఉపయోగం లేదు. ఇంకా వ్యాధికి సంబంధించిన ఏదైనా ఇంజక్షన్లు రాస్తే అవి కొని తెచ్చుకోవడం మనవంతు. అది వేసినందుకు కూడా అదనంగా వంద రూపాయలు వసూలు చేయడం ఎంతవరకు సమంజసమో హాస్పిటల్ యాజమాన్యాలకే తెలియాలి. అందుకే ప్రభుత్వం ప్రయివేటు,కార్పొరేట్ ఆస్పత్రుల్లో బిల్లుల్ని నియంత్రించాలి. ఓపి ఫీజులు ఒకే విధంగా ఉండేలా చూడాలి. దానికి ఒక నిపుణులతో కూడిన కమిటీని నియమించి పర్యవేక్షించాలి.అలాగే అన్ని హాస్పిటల్స్‌లో వారానికి ఒకసారి ప్రజలందరికీ ఉచిత వైద్య సేవలందించేలా నిబంధన తీసుకురావాలి. ప్రస్తుతం ఏ హాస్పిటల్‌లో చూసిన డాక్టర్ల కనుసన్నల్లోనే మందుల దుకాణాలు నడుస్తున్నాయి. అవసరానికి మించి మందులు రాసి రోగి దగ్గర మరిన్ని డబ్బుల్ని పిండుకుంటున్నారు. అందుకే ప్రతి హాస్పిటల్‌లో ఎక్కువ నాణ్యత ఉండి తక్కువ ధరకు లభించే జనరిక్ మందుల దుకాణాలు ఏర్పాటు చేసేలా, ఇందులో అన్ని రకాల మందులు ఇతర వైద్య పరికరాలు ఉండేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలి.

-డి.రాంచందర్ రావు,
9849592958

అవకాశవాదం...ఆరెస్సెస్ వ్యూహాం!



ఎం.వి.ఎస్. శర్మ

ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలలో బీజేపీకి, దాని మిత్రులకు దేశమంతటా ఎదురు గాలులు వీస్తున్నాయి. పైకి మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నా, లోలోపల మోడీ అండ్ కో భయపడుతున్నారు. రానురాను మరింత ముస్లిం వ్యతిరేకతను రెచ్చగొట్టటం, ప్రతిపక్షాలపై పచ్చి అబద్ధాలను, పుకార్లను ప్రచారంలో పెట్టడం చేస్తున్నారు. స్వయానా మోడీయే ఈ పనిలో ముందున్నారు. అయినా ప్రయోజనం వుండేలా కనిపించడంలేదు. ఈ పరిస్థితుల్లో ఒక కొత్త ప్రచారం తెర మీదికి వస్తోంది. మోడీ బృందానికి, ఆరెస్సెస్ అధినాయకత్వానికి మధ్య విభేదాలు పెరుగుతున్నాయన్నదే ఆ ప్రచార సారాంశం. ఈ మారు మోడీ కోరుతున్న 400 సీట్లు కాదుగదా మెజారిటీ అయినా ఎలా వస్తుందో చూస్తాం అని ఒక ద్వితీయ శ్రేణి ఆరెస్సెస్ నాయకుడు పత్రికా సమావేశం పెట్టి మరీ సవాలు చేసినట్టు ఒక వీడియో వైరల్ అవుతోంది. ఆరెస్సెస్‌ను మరిచిపోయి మోడీ తన స్వంత ఇమేజ్‌ను పెంచుకుంటున్నారని, రామాలయ ప్రారంభానికి కూడా ఆరెస్సెస్ నేతలను పిలవలేదని, గౌరవించలేదని..ఇలా ప్రచారం జరుగుతోంది.

ఈ ప్రచారం కూడా ఆరెస్సెస్ వ్యూహంలో భాగమే. అప్రదిష్టపాలై ప్రజల్లో చెడ్డ పేరు వస్తే అదేదో మోడీ బృందానికి రావాలే తప్ప ఆ పాపం ఆరెస్సెస్‌కు అంటకూడదన్నదే దాని విధానం. ఈ మారు ఒకవేళ మోడీ ఓడిపోయినా, ఇప్పటికే ప్రభుత్వ యంత్రాం గంలో వివిధ రాజ్యాంగ, రాజ్యాంగేతర వ్యవస్థల్లో లోతుగా చొచ్చుకుపోయిన నెట్‌వర్క్ ఆరెస్సెస్‌కు వుండనే వుంది. ఎన్డీయేకు ప్రత్యామ్నాయంగా వేరే ప్రభుత్వం వచ్చినా, అందులోని భాగస్వాముల్లో సైతం మోడీ పట్ల వ్యతిరేకత వున్నా, ఆరెస్సెస్ హిందూత్వ పట్ల సానుభూతి, మెతకదనం ప్రదర్శించేవారు వున్నారు. కనుక వ్యూహాత్మకంగానే వెనకడుగు వేసినట్టు నటిస్తూ తన హిందూత్వ ఎజెండాను కొనసాగించడానికి ఆరెస్సెస్ ప్లాన్-బి రూపొందించి నట్టు కనిపిస్తోంది.

ఇదేమీ ఆరెస్సెస్‌కి కొత్త కాదు. ఆ సంస్థ పుట్టుకే కపటత్వంతో మొదలైంది. సావర్కర్ అండమాన్ జైలులో వున్నపుడు క్షమాపణలు కోరుతూ రాసిన లేఖలు, అందులో బ్రిటిష్ వలస పాలకుల ఎడల ప్రదర్శించిన రాజభక్తి అందుకు మొదటి ఉదాహరణ. ప్రజలలో స్వాతంత్ర్యాభిలాష వుంది కనుక ముందు స్వాతంత్ర్యం కోసం పోరాడేందుకు రంగంలోకి దిగి, నిర్బంధం చవిచూడగానే వలస పాలకులకు దాసోహం అన్నాడు. ఆరెస్సెస్‌కి మూల పురుషుడిగా, సిద్ధాంతవేత్తగా పరిగణించబడే సావర్కర్ ప్రదర్శించిన కపటత్వం ఆరెస్సెస్ సంస్థ నరనరాల్లో జీర్ణించుకు పోయింది. ప్రజలలో ముస్లింల పట్ల విద్వేషాన్ని రగిల్చే విష ప్రచారం చేసే సంఘపరివారం సింధ్, బెంగాల్ ప్రావిన్షియల్ ప్రభుత్వాలలో ముస్లింలీగ్‌తో కలిసి (1946లో) అధికారం పంచుకుంది.



అఖండ భారత్ గురించి ప్రచారం చేసి ఆఫ్ఘనిస్తాన్ నుంచి బర్మా దాకా వున్న ఉపఖండం యావత్తూ హిందూ దేశమేనని తప్పుడు ప్రచారం చేయడం ఆరెస్సెస్ విధానం. కాని ముస్లిం లీగ్ మాదిరిగానే ద్విజాతి సిద్ధాంతాన్ని బలపరిచి దేశ విభజనకు దోహదం చేసింది.విభజన వెనువెంటనే దేశవ్యాప్త మత కల్లోలాలకు తెరతీసింది ఆరెస్సెస్. మహాత్ముడు నిరశన దీక్షకు పూనుకుని ప్రజల మధ్య సామరస్యం నెలకొనాలని విజ్ఞప్తి చేస్తే, దేశ వ్యాప్తంగా వచ్చిన స్పందన చూసి సంఘ్ పరివార్ నేతలు గాంధీ దగ్గరకు పోయి దీక్షకు సంఘీభావం ప్రకటించి వచ్చారు.కొద్ది రోజుల్లోనే, అంతా సద్దు మణుగుతుంది అనుకున్న ప్పుడు గాంధీజీని హత్య చేశారు. ఈ కుట్ర వెనుక సావర్కర్ హస్తం వుందని స్పష్టం అయ్యింది. వెంటనే ఆరెస్సెస్ తమ సంస్థకు, గాంధీ హత్యకు సంబంధం లేదని..సావర్కర్‌కు, ఆరెస్సెస్‌కు సంబంధంలేదని ప్రకటించింది. చెడ్డ పేరు వస్తే గాడ్సేకు, సావర్కర్‌కు రావాలి తప్ప ఆ మకిలి ఆరెస్సెస్‌కు అంటకూడదన్నదే వాళ్ల విధానం. మళ్లీ మోడీ ప్రధాని అయ్యాక సావర్కర్‌ను, గాడ్సేను ఆకాశానికెత్తే ప్రచారం ప్రారంభించారు. అవకాశవాదం ఆరెస్సెస్ వ్యూహం.

జయప్రకాష్ నారాయణ్ నాయకత్వంలో 1974లో ఇందిరాగాంధీ నియంతృత్వానికి వ్యతిరేకంగా ఉద్యమం మొదలైంది. భారతీయ జన సంఘం (ప్రస్తుత బీజేపీకి అప్పటి పేరు) అందులో భాగస్వామి అయ్యింది. 1975లో ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ విధించి ఆరెస్సెస్‌పై నిషేధం ప్రకటించింది. వెంటనే ఆరెస్సెస్ అధినేత బాలా సాహెబ్ దేవరస్ ఎమర్జెన్సీకి మద్దతు ప్రకటించాడు. జె.పి ఉద్యమానికి, ఆరెస్సెస్ కి సంబంధం లేదని ప్రకటించాడు. ఎమర్జెన్సీని ప్రజలు తిరస్కరించిన తర్వాత ఆరెస్సెస్ నేతలు నియంతృత్వాన్ని ఓడించింది తామేనని చెప్పుకుంటూ తిరగడం మొదలుబెట్టారు. నియంతృ త్వాన్ని ఓడించి ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టిన జనతా పార్టీ ముక్కలై మళ్లీ ఇందిరా గాంధీ గద్దెనెక్కారు. జనతా పార్టీ ముక్కలు కావడానికి ప్రధాన కారణం ఆరెస్సెస్ అనేది అందరికీ తెలుసు.

'అయోధ్యలో రామ మందిరం నిర్మిస్తాం' అంటూ దేశమంతటా తిరిగారు. కాని అక్కడ బాబ్రీ మసీదును కూల్చివేశారు. దానిపై దేశమంతటా వ్యతిరేకత వ్యక్తమైంది. వెంటనే ఆరెస్సెస్ తమకు, మసీదు విధ్వంసానికి సంబంధం లేదని ప్రకటించింది. గుజరాత్ మారణ హోమం విషయంలో కూడా అదే వైఖరి తీసుకున్నారు. ప్రపంచం యావత్తూ ఆనాడు మోడీ ప్రభుత్వాన్ని (2002లో) ఖండించింది కనుక వాజ్‌పేయి కూడా ఖండించారు. కాని మోడీ ప్రభుత్వానికి ఢోకా లేకుండా చూసుకున్నారు.ఇప్పుడు కూడా వారిది అదే వైఖరి. దేశంలో విజయాలు ఏవైనా సాధిస్తే ఆ ఘనతనంతటినీ వాళ్ల ఖాతాలోకి వేసుకుంటారు.బీజేపీ గాని ఆరెస్సెస్ గాని దేశానికి చేసిందేమీ లేదు. కాని అంతా తమ ఘనతేనంటారు. అదే పేదరికం, అవినీతి, నిరుద్యోగం, ఆకలి వంటి అంశాలు చర్చకొస్తే ఆ పాపం అంతా 2014కు ముందు పాలించిన వారిదేనంటారు. వెరసి, ప్రజలు నిజానిజాలు గ్రహించి స్పందించిన ప్రతీ సందర్భంలోనూ ఆరెస్సెస్ కొందరు అనుయాయుల్ని ఎంచి బలిపశువులను చేస్తుంది. తాను తప్పుకుంటుంది. తనకేమీ సంబంధం లేదంటుంది. మళ్లీ ప్రజలు తన హిందూత్వ మాయాజాలంలో చిక్కుతూంటే తన విశ్వరూపాన్ని ప్రదర్శిస్తుంది.

> 'అయోధ్యలో రామ మందిరం నిర్మిస్తాం' అంటూ దేశమంతటా తిరిగారు. కాని అక్కడ బాబ్రీ మసీదును కూల్చివేశారు. దానిపై దేశమంతటా వ్యతిరేకత వ్యక్తమైంది. వెంటనే ఆరెస్సెస్ తమకు, మసీదు విధ్వంసానికి సంబంధం లేదని ప్రకటించింది. గుజరాత్ మారణ హోమం విషయంలో కూడా అదే వైఖరి తీసుకున్నారు. ప్రపంచం యావత్తూ ఆనాడు మోడీ ప్రభుత్వాన్ని (2002లో) ఖండించింది కనుక వాజ్‌పేయి కూడా ఖండించారు. కాని మోడీ ప్రభుత్వానికి ధోకా లేకుండా చూసుకున్నారు.ఇప్పుడు కూడా వారిది అదే వైఖరి. దేశంలో విజయాలు ఏవైనా సాధిస్తే ఆ ఘనతనంతటినీ వాళ్ల ఖాతాలోకి వేసుకుంటారు. బీజేపీ గాని ఆరెస్సెస్ గాని దేశానికి చేసిందేమీ లేదు. కాని అంతా తమ ఘనతేనంటారు. అదే పేదరికం, అవినీతి, నిరుద్యోగం, ఆకలి వంటి అంశాలు చర్చకొస్తే ఆ పాపం అంతా 2014కు ముందు పాలించిన వారిదేనంటారు.

వాజ్‌పేయి ప్రధానిగా వున్నా, ఇప్పుడు మోడీ ప్రధానిగా వున్నా వాళ్ల హయాంలో సాధ్యమైన మేరకు అమలు జరిపింది సంఘ పరివార్ ఎజెండానే. ఆ ఎజెండా అమలులో ఆరెస్సెస్‌కి పూర్తి ఏకీభావం వుంది. కార్పొరేట్లకు దోచిపెట్టడం ఆరెస్సెస్ విధానమే. నిరంకుశత్వం ఆరెస్సెస్ విధానమే. మోడీకి వేరే ఎజెండా లేదు.ఇప్పుడు మోడీ ప్రభుత్వానికి ఎదురుగాలి వీస్తోంది. ఆ గాలికి కొట్టుకుపోతే మోడీ బృందం పోవాలి తప్ప ఆరెస్సెస్ సంస్థ మాత్రం చెక్కు చెదరకూడదు. అందుకోసం అవసరమైతే మోడీని దూరం పెడతారు. తామేదో పవిత్రులమన్నట్టు పోజు కొడతారు. ■

ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలలో అడ్మిషన్లు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వ వికలాంగుల సాధికారత శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలలో అడ్మిషన్లు జరుగుతున్నాయి. ఒకటోవ తరగతి నుంచి 8వ తరగతి వరకు అడ్మిషన్ ఇస్తారు. అడ్మిషన్ పొందాలనుకునే (మలక్‌పేట్) ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటలకు వరకు దరఖాస్తులు పొందవచ్చు. అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు ఉచిత విద్యతోపాటు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్, ఉచిత భోజనం, హస్టల్ వసతి, కంప్యూటర్ శిక్షణ తదితర సౌకర్యాలు కల్పిస్తున్నది. అడ్మిషన్ల కోసం 9440362946,9490942597లో సంప్రదించగలరు.

ఎడ్ సెట్ కు 87 శాతం హాజరు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎడ్‌సెట్ - 2024 కు 87 శాతం మంది హాజరయినట్టు ఎడ్ సెట్ కన్వీనర్ తెలిపారు. గురువారం 79 కేంద్రాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి సెషన్ ను, మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు రెండో సెషన్ ను నిర్వహించారు. పరీక్ష రాసేందుకు 33,879 మంది రిజిస్టర్ చేసుకోగా వారిలో 16,929 మందిని మొదటి సెషన్‌కు, 16,950 మందిని రెండో సెషన్‌కు పరీక్ష రాసేందుకు కేటాయించారు. మొదటి సెషన్‌కు 14,633 (86..43 శాతం), రెండో సెషన్‌కు 14,830 (87.49) శాతం మంది హాజరయ్యారు.

రాష్ట్రంలో సరికొత్త పారిశ్రామిక పాలసీ

- సీఎం ఆదేశాలతో ఉన్నతాధికారుల కసరత్తు
- గత ప్రభుత్వ హయాంలో రూ.3,736 కోట్ల బకాయిలు
- బడ్జెట్‌లో కేటాయింపులూ అంతంత మాత్రమే



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో సరికొత్త పారిశ్రామిక పాలసీ కోసం ప్రభుత్వం కసరత్తులు చేస్తోంది. సీఎం ఆదేశాల మేరకు ఆ ప్రక్రియను ప్రారంభించినట్టు ఉన్నతాధికారులు వెల్లడించారు. నూతన పారిశ్రామిక విధానం పేరిట గతంలో హడావుడి చేసిన బీఆర్ఎస్ సర్కార్... చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు భారీగా బకాయి పడిందని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోంది. పారిశ్రామికవర్గాలకు హామీనిచ్చిన ప్రోత్సాహకాలను సైతం కేసీఆర్ సర్కార్ పెండింగ్‌లో పెట్టిందనీ, దీంతో చాలా పరిశ్రమలు మూతబడ్డాయని పేర్కొంది. ఈ రూపంలో ఈనెల 20 నాటికి రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలకు ఇవ్వాల్సిన ప్రోత్సాహాల కింద దాదాపు రూ.3,736 కోట్లు బకాయిలున్నాయి. వీటిలో చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు సంబంధించిన బకాయిలు రూ.3,007 కోట్లు కాగా.. భారీ, మెగా పరిశ్రమలకు సంబంధించినవి రూ.728 కోట్లున్నాయి. గత ప్రభుత్వం పరిశ్రమలకు రాయితీలు, ప్రోత్సాహకాల నిమిత్తం బడ్జెట్‌లో పెద్ద మొత్తంలో నిధులు కేటాయించినప్పటికీ, వాటిని ఆయా పరిశ్రమలకు విడుదల చేయలేదని ఓ అధికారి పేర్కొన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి కొన్ని పరిశ్రమలకు ఇచ్చిన రూ.684 కోట్ల విలువైన చెక్కులు కూడా ల్యాప్స్ అయినట్టు ఆర్థిక శాఖ వర్గాలు వివరించాయి.

ఉపకార వేతనాలు, ఫీజురీయింబర్స్‌మెంట్స్ విడుదల చేయాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి ఉపకార వేతనాలు, ఫీజురీయింబర్స్‌మెంట్స్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎల్.మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు ఒక ప్రకటన విడుదల చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి ఆరేండ్లుగా రూ.7,200 కోట్లను విడుదల చేయలేదని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పూర్తిస్థాయిలో ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయలేదని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో కోర్సులు పూర్తయి ప్రవేశ పరీక్షలు, కౌన్సిలింగ్ నిర్వహించే సమయం వస్తున్నదని తెలిపారు. ఈ సమయంలో విద్యార్థులు ఒక కళాశాల నుంచి మరొక కోర్సులోకి వెళ్లేందుకు అవసరమైన సర్టిఫికెట్ ఇవ్వకుండా స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్ రాలేదంటూ యాజమాన్యాలు వేధిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక సంవత్సరాల నుంచి పేద విద్యార్థులు ప్రధానంగా అణగారిన వర్గాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వం నుంచి ఉపకార వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వమైనా... బకాయిలు లేకుండా ఫీజులన్నింటినీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రయివేటు, కార్పొరేట్ కళాశాలలు ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి నడుస్తున్నాయని గుర్తుచేశారు. ఇలాంటి కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు బకాయిలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. తక్షణమే పెండింగ్‌లో ఉన్న ఫీజులన్నింటినీ చెల్లించాలనీ, లేదంటే భవిష్యత్‌లో ఉద్యమం తప్పదని వారు హెచ్చరించారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు పెండింగ్ వేతనాలివ్వాలి

- టీయుఎం హెచ్ఇయూ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నేషనల్ హెల్త్ మిషన్‌లో పని చేస్తున్న 17 వేల మంది ఉద్యోగులకు పెండింగ్ వేతనాలను వెంటనే ఇవ్వాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (టీయుఎంహెచ్ఇయూ) డిమాండ్ చేసింది. ఈ మేరకు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ ఫసియొద్దీన్ ,గౌరవ అధ్యక్షులు భూపాల్, రాష్ట్ర కార్యదర్శులు విజయవర్ధన్ రాజు, కిరణ్మయి, రాష్ట్ర కోశాధికారి ఏ.కవిత నేతృత్వంలో నాయకులు గురువారం హైదరాబాద్‌లోని కోఠిలో ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ కర్ణన్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. కాంట్రాక్టు రెండవ ఏఎస్ఎంలను రెగ్యులర్ చేయాలని కోరారు. 104 ఉద్యోగుల జీతాలు కూడా చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎన్‌హెచ్‌ఎంలో ఉన్న ఉద్యోగులందరికీ వెంటనే జీతాలు చెల్లిస్తున్నామని, బడ్జెట్ ఫైల్ మీద సంతకాలు పెట్టినట్టు చెప్పారు. 104 ఉద్యోగుల జీతాలు వారం రోజుల్లో విడుదల అవుతాయని తెలిపారు. ప్రస్తుతం ఈ అంశం సచివాలయంలో పెండింగ్ లో ఉందని తెలిపారు. ఏఎస్ఎంల రెగ్యులరైజేషన్ ఇతర సమస్యల పైన గతంలో వేసిన కమిటీతో చర్చిస్తామని హామీ ఇచ్చారు. కమిషనర్‌ను కలిసిన వారిలో నర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భూలక్ష్మి, టి సువర్ణలత తదితరులున్నారు.

చర్లపల్లి శాటిలైట్ టెర్మినల్‌ను తనిఖీ చేసిన దక్షిణ మధ్య రైల్వే జీఎం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్: అంతర్జాతీయ విమానాశ్రయానికి సమానంగా సరికొత్త ఆధునిక సౌకర్యాలతో చర్లపల్లిలోని శాటిలైట్ టెర్మినల్‌ను అభివృద్ధి చేస్తున్నామని దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్ తెలిపారు. గురువారం ఆయన చర్లపల్లి, సనత్‌నగర్ రైల్వే స్టేషన్లను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అత్యాధునిక సౌకర్యాలు, ప్రయాణీకుల సౌకర్యార్థం రూ. 430 కోట్లవ్యయంతో వీటిని అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు. చర్లపల్లి స్టేషన్‌లో ఆరు బుకింగ్ కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు. ఈ తనిఖీలో పలువురు అధికారులు పాల్గొన్నారు.



మహోన్నత వ్యక్తి పెన్నా అనంతరామ శర్మ

- వారి ఆశయాలు, ఆదర్శాలు యువతరానికి మార్గదర్శకం
- కమ్యూనిస్టులు లేకపోతే దేశానికి భవిష్యత్ లేదు : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం
- దొడ్డి కొమరయ్య భవనంలో శర్మ భౌతికకాయానికి నివాళులు
- స్వగ్రామంలో ముగిసిన అంత్యక్రియలు
- పాల్గొన్న పార్టీ రాష్ట్ర నాయకత్వం

నవతెలంగాణ-నల్లగొండటౌన్/కట్టంగూర్

సమ సమాజ స్థాపన కోసం కృషి చేసిన మహోన్నత వ్యక్తి, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు పెన్నా అనంతరామ శర్మ అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. అనంతరామ శర్మ బుధవారం రాత్రి కన్నుమూసిన విషయం తెలిసిందే. అంత్యక్రియలు గురువారం సాయంత్రం ఆయన స్వగ్రామమైన కట్టంగూర్ మండలంలోని పిట్టంపల్లిలో ముగిశాయి. అంతకుముందు ఉదయం నల్లగొండ జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవనంలో కార్యకర్తలు, అభిమానుల సందర్శనార్థం అనంతరామశర్మ భౌతికకాయాన్ని ఉంచారు. తమ్మినేనితోపాటు రాష్ట్ర నేతలు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో తమ్మినేని మాట్లాడుతూ.. కమ్యూనిస్టులు లేకపోతే దేశానికి భవిష్యత్ లేదన్నారు. అనంతరామశర్మ ఆదర్శ కమ్యూనిస్టుగా జీవించారని కొనియాడారు. నిరంతరం పేదల హక్కుల కోసం పోరాడిన శర్మ మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటన్నారు. ఆయనతో తనకు సన్నిహిత సంబంధం ఉందని, నమ్మిన సిద్ధాంతం కోసం పోరాడిన వ్యక్తి శర్మ అని అన్నారు. ఆయన ఆశయాలు, ఆదర్శాలు యువతరానికి మార్గదర్శకం అని చెప్పారు. అనంతరామ శర్మ మరణం కమ్యూనిస్టు పార్టీలకు ముఖ్యంగా సీపీఐ(ఎం)కి తీవ్ర నష్టమని చెప్పారు.

కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ.. పెన్నా అనంతరామ శర్మ ప్రజా సంఘాల్లో బాధ్యతలు నిర్వహించి కార్మికుల సమస్యలు పరిష్కరించారని గుర్తు చేశారు. కమ్యూనిస్టులకు చివరికి మిగిలేది ఎర్రజెండా మాత్రమే అని అన్నారు. చనిపోయాక కూడా ఎర్రజెండా కప్పుకోవడమే నిజమైన కమ్యూనిస్టు అని తెలిపారు. ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ.. అనంతరామ శర్మ నిస్వార్థ ఉద్యమకారుడని, ప్రజా ఉద్యమంలో తనతో కలిసి పనిచేశానని గుర్తు చేసుకున్నారు.

రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య మాట్లాడుతూ.. వయసులో తేడా ఉన్నా ఉద్యమంలో కలిసి పని చేశామని తెలిపారు. అసంఘటిత రంగాన్ని సంఘటితం చేయడంలో అనంతరామ శర్మ కీలక పాత్ర పోషించారన్నారు. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మీ మాట్లాడుతూ.. పెన్నా అనంతరామశర్మ మరణం ప్రజాతంత్ర ఉద్యమానికి, పార్టీకి తీరనిలోటని అన్నారు. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డీజీ నరసింహారావు మాట్లాడుతూ.. అనంతరామశర్మ సీపీఐ(ఎం)లో సీఐటీయూ యూనియన్‌కు సలహాదారునిగా వ్యవహరించి ఎన్నో కార్మికుల సమస్యలు పరిష్కరించారని తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ.. శర్మ చిన్న వయసు నుంచే ఎర్రజెండా పట్టి తుద వరకు ఎన్నో ప్రజాపోరాటాలు చేశారన్నారు. పోరాటాల్లో ఆటుపోటులు, ఆటంకాలు ఎదుర్కొంటూ ముందుకు సాగారని తెలిపారు. జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సభలో సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల కార్యదర్శులు మల్లు నాగార్జున రెడ్డి, ఎండీ.జహంగీర్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కమిటీ సంతాపం

తెలంగాణ రాష్ట్రం నల్లగొండ జిల్లా సీపీఐ(ఎం) నాయకులు, కార్మికోద్యమ నాయకులు పెన్నా అనంతరామ శర్మ మృతికి సీపీఐ (ఎం) ఆంధ్ర ప్రదేశ్ కమిటీ తీవ్ర సంతాపం ప్రకటంచింది. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు గురువారం ఈ మేరకు ఒక సంతాప సందేశాన్ని పంపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రముఖ పాత్ర నిర్వహించడమే కాక ఆ తర్వాత పార్టీ విచ్ఛిన్నాలను ఎదుర్కొని దృఢంగా నిలబడ్డ నాయకుడు అనంతరామ శర్మ అని ఆయన కొనియాడారు. చివరి శ్వాస వరకు నిలబడి ఉద్యమాన్ని కాపాడి, దాని అభివృద్ధికి అహరహం కృషిచేసిన అనంతరామశర్మ మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అని వ్యాఖ్యానించారు. ఆయనకు సీపీఐ(ఎం) ఆంధ్ర ప్రదేశ్ కమిటీ శ్రద్ధాంజలి ఘటిస్తున్నదని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నదని శ్రీనివాసరావు తన సందేశంలో పేర్కొన్నారు.

పోరాట యోధునికి ఘనంగా తుది వీడ్కోలు

సీపీఐ(ఎం) శ్రేణులు, పెద్దఎత్తున తరలివచ్చి పోరాట యోధునికి ఘనంగా తుది వీడ్కోలు పలికారు. అనంతరామ శర్మ స్వగ్రామం కట్టంగూరు మండలంలోని పిట్టంపల్లి గ్రామంలో అంత్యక్రియలు జరిగాయి. అనంతరామశర్మ కుమారులు పెన్నా రవికాంత్ శర్మ, పెన్నా యాదగిరి శర్మ, సరేశ్ శర్మ, కుమార్తె సీతమ్మ కార్యక్రమాలు పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మి, రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, కార్యదర్శులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, ఎండీ జహంగీర్, మల్లు నాగార్జున రెడ్డి, నాయకులు నారి ఐలయ్య, పాలడుగు నాగార్జున, బొజ్జ చిన్న వెంకులు, చిన్నపాక లక్ష్మీనారాయణ, దండంపల్లి సత్తయ్య, నాంపల్లి చంద్రమౌళి, ప్రభావతి, పెంజర్ల సైదులు, ఇటుకల సురేందర్, చిలుముల హేమంతయ్య, ఎన్నా నర్సిరెడ్డి, సయ్యద్ హాశం, కారింగు మల్లేష్, జూలాంజనేయులు, గోలి స్వామి, గుండమల్ల బిక్షం, కటికం సత్తయ్య గౌడ్, మాజీ ఎంపీపీ కొండా లింగస్వామి, మాజీ జెడ్పీటీసీ మాద యాదగిరి, పాటల వెంకట్ రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మెన్ చేగోని సాయిలు, పల్సాటి నరసింహారెడ్డి పాల్గొన్నారు.



రోడ్డుపై వరద నీటిలో కూర్చుని మహిళ నిరసన

- ఏండ్లుగా రోడ్డుకు మరమ్మతులు చేపట్టడం లేదని ఆవేదన
- వాహనదారుల అవస్థలు

నవతెలంగాణ- నాగోల్

హైదరాబాద్ నగరంలో భారీ వర్షమైనా.. చిన్న వర్షమైనా రహదారులు జలమయమవుతాయి. దీంతో వాహనదారులకు చుక్కలే. రోడ్లు బాగాలేని ప్రాంతాల్లో అయితే, వాహనదారులతో పాటు ప్రజలకూ నరకమే. ఏండ్ల కిందట వేసిన రోడ్డు వాహనాల రద్దీకి గుంతలు పడినా కొన్నిచోట్ల మరమ్మతులు చేయరు. అధికారులు, ప్రజాప్రతినిధులూ పట్టించుకోరు.. వర్షాలు వచ్చినప్పుడు ఆ గుంతలు నీటితో నిండి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతుంటాయి. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ నగరానికి చెందిన ఓ మహిళ సమస్యను అధికారుల దష్టికి తీసుకెళ్లేందుకు వినూత్న రీతిలో నిరసన చేపట్టింది. రోడ్డుపై నీటి గుంటలో కూర్చుని నిరసన తెలిపింది. ఈ ఘటన గురువారం హైదరాబాద్ నాగోలు పరిధిలో జరిగింది. నాగోల్-బండ్లగూడ రహదారిలోని ఆనందనగర్ చౌరస్తాలో రోడ్డుపై ఏర్పడిన గుంత బుధవారం రాత్రి కురిసిన వర్షానికి నీటితో నిండిపోయింది. దాంతో హయత్‌నగర్ మండలం కుంట్లూరు గ్రామానికి చెందిన నిహారిక గురువారం నాగోల్ వైపు వెళ్తూ దాన్ని గమనించింది. రోడ్డు మరమ్మతులు చేపట్టడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ అప్పటికప్పుడు నీటి గుంటలో కూర్చుని నిరసన తెలిపింది. రోడ్డుపై గుంతలు ఏర్పడి వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పట్టించుకునే వారు లేరంటూ ఆవేదన వ్యక్తం చేసింది. ఆనంద్‌నగర్ వద్ద రోడ్డు అధ్వానంగా తయారైందని, వర్షపు నీరు గుంతల్లోనే ఉండటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని తెలిపింది. రోడ్డుకు మరమ్మతులు చేస్తామని జీహెచ్‌ఎంసీ అధికారులు స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేసింది. సుమారు గంటపాటు ఆమె నీటి గుంటలో బైటాయించి నిరసన తెలిపింది. సమాచారం తెలుసుకున్న నాగోల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఆమెతో మాట్లాడి నచ్చజెప్పి పంపించారు.

వాహనాల రద్దీ పెరగడంతో రేడియల్ రోడ్డు ధ్వంసం

నాగోల్ నుంచి బండ్లగూడ, ఆనంద్‌నగర్, మత్తుగూడ మీదుగా గౌరెల్లి వరకు ఓఆర్ఆర్‌కు చేరుకునేందుకు ఏడేండ్ల కిందట రేడియల్ రోడ్డు నిర్మించారు. దాంతో ఓఆర్ఆర్‌కు చేరుకునేందుకు ఈ రహదారిగుండా వందల సంఖ్యలో వాహనాల రాకపోకలు సాగిస్తుంటాయి. రద్దీ పెరగడంతో బండ్లగూడ చౌరస్తా, ఆనంద్ నగర్ చౌరస్తాలతోపాటు వివిధ ప్రాంతాల్లో రోడ్లు ధ్వంసమై అక్కడక్కడ గుంతలు పడి కంకర తేలింది. సంవత్సరాలుగా రేడియల్ రోడ్డు మరమ్మతులకు నోచుకోకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

లోక్‌సభ ఎన్నికల ఫలితాలనంతరం బీఆర్ఎస్ భూస్థాపితం

ఆ పార్టీ ఎక్కడా గెలవదు

- అందులో ఒక్కరూ మిగలరు : మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్య



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

లోక్‌సభ ఎన్నికల ఫలితాల అనంతరం బీఆర్ఎస్ పార్టీ భూస్థాపితం అవుతుందనీ, ఆ పార్టీలో ఒక్కరూ మిగలరని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గురువారం హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో మీడియాతో మంత్రి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఎక్కడా గెలవదనీ, ఒకటి, రెండు చోట్ల డిపాజిట్లు మాత్రమే వస్తాయని అన్నారు. పదేండ్లు అధికారంలో ఉండి నాలుగు నెలల్లో బంద్ అయిన చరిత్ర ప్రపంచంలో ఎక్కడా లేదన్నారు. ఆ రికార్డును బీఆర్ఎస్ సృష్టించబోతున్నదన్నారు. రాష్ట్రంలోని అన్ని పార్లమెంటు స్థానాల్లో బీఆర్ఎస్‌కు కనీసం ఏజెంట్లు కూడా లేరని చెప్పారు. బీజేపీకి ఓటువేయాలని బీఆర్ఎస్ నాయకులే ఎన్నికల్లో బహిరంగంగా చెప్పారని గుర్తు చేశారు. జూన్ నాలుగో తేదీ తరువాత బీఆర్ఎస్‌ను మూసివేస్తారనీ, కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావును ఆపార్టీ కార్యకర్తలే కొడతారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ తొమ్మిది నుంచి 14 లోక్‌సభ సీట్లను గెలుచుకుంటుందని చెప్పారు. కవిత జైల్లో ఉండటం, ఎన్నికల్లో ఓటమి పాలుకావడం, ఇంట్లో గొడవల కారణంగా కేటీఆర్ ఇష్టానుసారం మాట్లాడుతున్నారని విమర్శించారు. 30 వేల ఉద్యోగాలను ఎన్నికల ముందు ఎందుకు ఇవ్వలేదో కేటీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

కేసీఆర్ ఫాంహౌస్‌లో ఉంటే, మంత్రులను డమ్మీలను చేసి రాజ్యం నడిపింది కేటీఆర్ కాదా ? అని ప్రశ్నించారు. కేబుల్ బ్రిడ్జిని చూపించి హైదరాబాద్ అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్న కేటీఆర్, మూసీ నదిని ఎందుకు అభివృద్ధి చేయలేదో చెప్పకపోవడం గమనించాలని ప్రజలను కోరారు. హైదరాబాద్ నుంచి ఏ కంపెనీ పోలేదనీ, కేటీఆర్ అర్థం లేకుండా మాట్లాడుతున్నారని అభిప్రాయపడ్డారు. త్వరలో ఓల్డ్ సిటీలో మెట్రోను ప్రారంభించబోతున్నామని చెప్పారు. బీఆర్ఎస్ అవినీతి దేశమంతా తెలుసనీ, పక్క రాష్ట్రాలకు పోతే తెలంగాణ అనగానే కాళేశ్వరం, లిక్కర్ స్కాంను గుర్తు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓఆర్ఆర్ టెండర్లను తక్కువ ధరకు కోట్ చేసి, కమిషన్లు దండుకున్నారనీ, దీనిపై విచారణ జరుగుతున్నదన్నారు. ఆగస్టులో ఆర్ఆర్ఆర్ టెండర్లను పిలుస్తామని చెప్పారు. భూసేకరణకు హడ్కో రుణం తీసుకుంటామని తెలిపారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కేటీఆర్ మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న మీద కేసులున్నాయని అంటున్నారనీ, ఆ కేసులు పెట్టింది మీరు కాదా ? అని మంత్రి ప్రశ్నించారు. మందకృష్ణ మాదిగ మీద కూడా కేసులు పెట్టారని గుర్తు చేశారు. పదేండ్లపాటు కాంగ్రెస్ లీడర్లను గృహనిర్భందం చేశారని వివరించారు. దొడ్డు వడ్లకు బోనస్ ఇవ్వబోమని తాము ఎక్కడా చెప్పలేదన్నారు. సన్న వడ్లను కొనుగోలు చేసి హాస్టళ్లు, రేషన్ కింద పేద వారికి ఇస్తామని అన్నారు. బీజేపీ ఫ్లోర్ లీడర్ మహేశ్వర్‌రెడ్డి తీరుపై కోమటిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాజాసింగ్‌ను కాదనీ పైరవీ చేసుకుని ఫ్లోర్ లీడర్ పదవి తెచ్చుకున్నారని చెప్పారు. ఆయన యూటాక్స్ గురించి ఆరోపణలు చేస్తున్నారనీ, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఆయన సతీమణి ఎమ్మెల్యేలుగా ఉన్నా సొంత ఇల్లు లేదని చెప్పారు. ఏడుసార్లు ఎమ్మెల్యేగా, ఎంపీగా గెలిచిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటని అన్నారు. ముఖ్యమంత్రి పదవికి గౌరవం ఇవ్వకుండా ఇష్టారాజ్యంగా మాట్లాడటాన్ని ఖండించారు. తన పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్‌లోని తన నివాసానికి వచ్చి శుభాకాంక్షలు చెప్పిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ధన్యవాదాలు తెలియజేశారు.

మిల్లర్ల నుంచి క్వింటాకు రూ.216 వసూలు నిజం కాదా?

- సమాధానం చెప్పలేకనే మొహం చాటేసిన మంత్రి ఉత్తమ్
- జగ్గారెడ్డికేం తెలుసు.. మంత్రి ఎప్పుడొచ్చినా చర్చకు సిద్ధం : బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి





నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ధాన్యం కొనుగోళ్లలో మిల్లర్ల నుంచి క్వింటాకు రూ.216 అదనంగా వసూలు చేసింది నిజం కాదా? అని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ప్రశ్నించారు. సివిల్ సప్లయ్ శాఖలో జరిగిన అవినీతి, అక్రమాలపై సమాధానం చెప్పడానికి చేతగాకనే మంత్రి మొహం చాటేశారనీ, అధికారులతో స్టేట్మెంట్లు ఇప్పిస్తున్నారని విమర్శించారు. ప్రజాసమస్యలపై ప్రతిపక్ష నేతగా ప్రశ్నిస్తే పోలీసులకు ఫిర్యాదు చేయించి కేసులు పెట్టిస్తారా? ప్రజాపాలన అంటే ఇదేనా? అని నిలదీశారు. తాను ఎత్తిచూపిన లోపాలను ఎలా సరిచేసుకోవాలనే దానిపై ఆలోచించుకోవాలని సూచించారు. తన దగ్గర అన్ని ఆధారాలున్నాయనీ, దీనిపై మంత్రి ఉత్తమ్ ఎప్పుడొచ్చినా చర్చకు సిద్ధమేనని మరోమారు సవాల్ విసిరారు. సివిల్ సప్లయ్ శాఖ అవినీతిపై రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. జగ్గారెడ్డికి ఆ శాఖపై ఏం అవగాహన ఉందని ప్రశ్నించారు. తాను బాధ్యతగల ప్రజాప్రతినిధిగా బయటపెట్టానన్నారు. జనవరి 25 ఒక్కరోజే టెండర్ల కమిటీ వేయడం, గైడ్‌లైన్స్ రూపొందించడం, గ్లోబల్ టెండర్ల ప్రకటన చేయడం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. పంజాబ్, హర్యానా రాష్ట్రాల నుంచి ముందుకొచ్చిన కాంట్రాక్టర్లను కొందరు అధికారులు బెదిరించారని ఆరోపించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండగానే ఏప్రిల్ 18న హైదరాబాద్‌లోని జలసౌధలో రైస్‌మిల్లర్లతో ఒప్పందాలు చేసుకున్నారని విమర్శించారు. క్వింటాకు రూ.216ను మిల్లర్ల నుంచి వసూలు చేసింది నిజం కాదా? మిల్లర్లు బియ్యం ఇస్తామంటే డబ్బులే ఇవ్వాలని బెదిరించింది వాస్తవం కాదా? స్థాయికి మించి అదనపు ధాన్యాన్ని మిల్లర్లకు ఇస్తే ఎలా భరిస్తారు? జలసౌధలో మీరు చేసిన అరాచకాలు బయటపెట్టాలా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. కాంట్రాక్టర్ మే 23లోపు ధాన్యాన్ని పూర్తిగా లిఫ్ట్ చేయకపోతే బ్లాక్ లిస్టులో పెడతామన్నారు కదా ఎందుకు అలా చేయలేదని నిలదీశారు. క్వింటాకు రూ.2259 చొప్పున లక్షా 59 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం అమ్మేశారని తెలిపారు. ఇప్పుడు మధ్యాహ్న భోజనం, హాస్టల్ విద్యార్థుల కోసం అంటూ మళ్ళీ ఎందుకు కొంటున్నారని ప్రశ్నించారు. క్వింటాకు రూ.5700 చొప్పున 22 లక్షల క్వింటాళ్ల బియ్యాన్ని కొనుగోలు చేశారని చెప్పారు. 10శాతం నూక ఉన్న బియ్యం బహిరంగ మార్కెట్ లో రూ.38 రూపాయలకే దొరుకుతున్నదన్నారు. రూ.2259కి ప్రభుత్వం అమ్మేసి ఇప్పుడు రూ.5700 చొప్పున ఎందుకు కొంటున్నదని ప్రశ్నించారు. సివిల్ సప్లయ్ శాఖలో ఇలా జరిగిన ఎన్నో అవినీతి, అక్రమాలపై తమ దగ్గర స్పష్టమైన ఆధారాలున్నాయని చెప్పారు. కాలేజీలను, కోట్ల ఆస్తులను వదులుకుని ప్రజా సేవ కోసం రాజకీయాల్లో వచ్చాననీ, కేసులకు భయపడే వ్యక్తిని కాదని చెప్పారు.

ఉత్తమ్ వైట్‌పేపర్ లాంటోడు

ఆయనపై ఇంక్ చల్లకండి : జగ్గారెడ్డి

భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వైట్ పేపర్ లాంటోడనీ, ఆయనపై ఇంక్ చల్లొద్దంటూ బీజేపీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వరరెడ్డికి టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు జగ్గారెడ్డి హితవు పలికారు. యూ ట్యాక్స్ అంటూ ఆరోపించిన ఏలేటి... మీ వద్ద ఆధారాలుంటే మీడియాకు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిది ఉన్నట్టు బట్టకాల్చి మీద వేయొద్దంటూ ఆయన హెచ్చరించారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో టీపీసీసీ అధికార ప్రతినిధులు డాక్టర్ లింగం యాదవ్, చనగాని దయాకర్‌గౌడ్‌తో కలిసి జగ్గారెడ్డి విలేకర్లతో మాట్లాడారు. ఉత్తమ్‌పై ఆయనకు ఎందుకు కోపమొచ్చిందో అర్థం కాలేదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షపాతి, రైతు పక్షపాతి అన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడ్డాక వర్షాలు పడి ధాన్యం తడిసిపోయిందన్నారు. తడిసిన ప్రతీ గింజా ప్రభుత్వం కొంటుందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. రైతులు, రైస్ మిల్లర్లు ఇబ్బంది పడకుండా, నష్టపోకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. అధికార పార్టీపై ప్రతిపక్షాలు బురద జల్లడం సహజమేనన్నారు. ఐదేండ్లు రేవంత్‌రెడ్డే ముఖ్యమంత్రిగా ఉంటారని స్పష్టం చేశారు. ఆయన్ను ఎవరూ డిస్టర్బ్ చేయబోరని ఈ సందర్భంగా జగ్గారెడ్డి తెలిపారు.

వంద రోబోటిక్ అసిస్టెడ్ సర్జరీలను పూర్తి చేసిన ఎంఎన్ జే ఆస్పత్రి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్ రెడ్‌హిల్స్‌లోని ఎంఎన్ జే క్యాన్సర్ ఆస్పత్రి వంద రోబోటిక్ అసిస్టెడ్ సర్జరీ (ఆర్ఏఎస్)లను పూర్తి చేసింది. ఈ నేపథ్యంలో గురువారం ఎంఎన్‌జే హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ ముక్తా శ్రీనివాసులు మీడియాతో మాట్లాడారు. గతేడాది సెప్టెంబర్‌లో ఈ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చినట్టు తెలిపారు. ఈ వ్యవస్థ రావడంతో దేశంలో పీజీ చదివేందుకు అత్యంత ప్రాధాన్యం కలిగిన వైద్య సంస్థల్లో ఒకటిగా ఎంఎన్‌జే నిలిచిందని చెప్పారు. రాష్ట్రంలో పెరుగుతున్న క్యాన్సర్ కేసులకు వేగంగా సేవలందించేందుకు ఈ వ్యవస్థ దోహదం చేస్తుందని తెలిపారు. పీజీ విద్యార్థులకు రోబోటిక్ సర్జరీపై ప్రయోగాత్మకంగా శిక్షణనిస్తున్నట్టు తెలిపారు. రోబోటిక్ అసిస్టెడ్ సర్జరీ విధానంలో నొప్పి తక్కువగా ఉండటం, శస్త్రచికిత్స అనంతర గాయం ఇన్ఫెక్షన్లు స్వల్పంగా ఉండటం , శస్త్రచికిత్స అనంతర మచ్చలు తక్కువగా ఉండటం, వేగంగా కోలుకోవడం వంటి ప్రయోజనాలుంటాయని తెలిపారు.

మోడీకి రైతు సెగ

(మొదటి పేజీ తరువాయి)

(బీకేయూ, ఉగ్రహన్), కిసాన్ మజ్దూర్ మోర్చా(కేఎంఎం) సహా అనేక రైతు సంఘాలు ప్రధాని మోడీకి వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలకు పిలుపునిచ్చాయి. ఆయన పర్యటనలో నల్ల జెండాలు చూపించాలని రైతులను, నిరసనకారులను కోరాయి. దీంతో పోలీసు ఉన్నతాధికారులు భద్రతను పెంచారు. వాస్తవానికి, సాయంత్రం ఐదు గంటలకు షెడ్యూల్ చేయబడిన మోడీ ర్యాలీకి కొన్ని గంటల ముందు నుంచే కొంత మంది రైతులు పాటియాలా ఎంట్రీ పాయింట్ల వద్ద నిరసనలు ప్రారంభించారు. ఈ నేపథ్యంలో పోలీసులు పలు ఆంక్షలు విధించారు. మోడీ ర్యాలీకి వచ్చేవారిని నిర్దేశించిన పార్కింగ్ ప్రాంతాలకు ఆదేశించారు. వేదిక వద్దకు కనీసం ఒక కిలోమీటరు నడిచి వెళ్లవలసి వచ్చింది. అన్ని ఎంట్రీ పాయింట్ల వద్ద కూడా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

తాము శాంతియుతంగా నిరసనలు వ్యక్తం చేస్తుంటే పోలీసులు అడ్డుకుంటున్నారని రైతులు తెలిపారు. సింఘు, ఖనౌరీతో పాటు తమను అనుమతించిన ఇతర సరిహద్దు ప్రాంతాల్లో రైతులు సమావేశమయ్యారు. తమ డిమాండ్ల సాధన కోసం కేంద్రానికి వ్యతిరేకంగా జరుపుతున్న పోరాటం వంద రోజులు పూర్తయిన నేపథ్యంలో రైతులు గుమిగూడారు. భద్రతా దళాలు, పోలీసులు రైతులను ఢిల్లీలోకి ప్రవేశించకుండా నిరోధించటంతో అన్నదాతలు సరిహద్దు ప్రాంతాల్లోనే ఈ ఏడాది ఫిబ్రవరి 13 నుంచి నిరసనలు వ్యక్తం చేస్తున్నారు.

రైతులు మూడు రహదారులను దిగ్బంధం చేశారు. పాటియాలలోని అడ్మినిస్ట్రేటివ్ కాంప్లెక్స్ వద్ద తమకు కేటాయించిన ప్రదేశంలో రైతులు వందలాది మందిగా చేరి ర్యాలీ చేపట్టారు. కొందరు రైతులు గురువారం ఉదయం ధరేరి జట్టన్ టోల్ ప్లాజా వద్ద గుమిగూడి ర్యాలీకి అంతరాయం కలిగించకుండా నిరసన తెలిపారు. బీజేపీ నేత జగదీష్ జగ్గా, ఆయన మద్దతుదారులు ప్రయాణిస్తున్న బస్సులను రైతులు మోడీ పాటియాలా ర్యాలీకి వెళ్లకుండా అడ్డుకున్నారు. తాము ఉదయాన్నే వచ్చామని సిద్ధూపూర్‌కు చెందిన మరో రైతు కార్యకర్త దర్శన్ సింగ్ తెలిపారు. టోల్ ప్లాజా వద్ద రైతులు మోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తుండగా.. "మేము ఇక్కడే ఉంటాం కానీ బీజేపీ నాయకులు తమ మద్దతుదారులను ముందుకు తీసుకెళ్లడానికి అనుమతించం" అని ఆయన అన్నారు. ఇంతలో, ఎస్కేఎం (నాన్ పొలిటికల్) పిలుపు మేరకు రైతులు గురువారం మధ్యాహ్నం శంభు సరిహద్దు నుంచి పాటియాలాకు వెళ్లటం ప్రారంభించారు. పోలీసులు వారిని నిరోధించారు.

గతంలోనూ మోడీకి రైతుల నుంచి వ్యతిరేకత

ప్రధాని మోడీ పంజాబ్ పర్యటనలో రైతుల ఆగ్రహాన్ని ఎదుర్కోవటం ఇదే మొదటిసారి కాదు. 2022లో, ఫిరోజ్‌పూర్ సమీపంలోని ఫ్లై ఓవర్‌పై రైతుల నిరసన కారణంగా మోడీ కాన్వాయ్‌కు అంతరాయం ఏర్పడింది. దిగ్బంధం కారణంగా.. అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీజేపీ ర్యాలీలో ప్రసంగించే ప్రణాళికలను మోడీ రద్దు చేసుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.

రైతుల నిరసనలు దేనికి?

వివిధ రైతు సంఘాలతో అనుబంధం ఉన్న రైతులు తమ పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) చట్టంతో సహా తమ వివిధ డిమాండ్లను నెరవేర్చనందుకు బీజేపీ నేతృత్వంలోని కేంద్రంపై అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఢిల్లీ వైపు వెళ్లకుండా తమను పంజాబ్, హర్యానాలోని శంభు, ఖానౌరీ సరిహద్దు పాయింట్ల వద్ద వారిని బలవంతంగా క్యాంప్‌ను ఏర్పాటు చేసేలా ఒత్తిడి చేయటంపైనా రైతన్నలు ఆగ్రహంతో ఉన్నారు. సిర్హింద్ రోడ్‌లోని ఫగ్గన్ మజ్రా వద్ద పాటియాలా, పాత్రన్ రోడ్‌లోని అసర్‌పూర్ చుప్కీ, గురుద్వారాస్ పరమేషర్ ద్వార్ సంగ్రూర్ రోడ్, రఖ్రా మాండౌర్ నభా రోడ్, ఖాసియాన్ పెహెవా రోడ్ వద్ద ఐదు ఎంట్రీ పాయింట్ల వద్ద నిరసనకు రైతు సంఘాలు పిలుపునిచ్చాయి.

అక్కినేని మూడు తరాల హీరోలు అక్కినేని నాగేశ్వరరావు, యువ సామ్రాట్ నాగార్జున, నాగచైతన్య, సమంత, దర్శకుడు విక్రమ్ కే కుమార్ దర్శకత్వంలో నటించిన మనం సినిమా ఫ్రీ రిలీజ్ సినిమా ఆర్టీసీ క్రాస్ రోడ్ లోని దేవి థియేటర్ లో ప్రదర్శితమవుతున్న సందర్భంగా ప్రేక్షకులతో కలిసి సినిమాను చూశారు యువ సామ్రాట్ అక్కినేని నాగ చైతన్య, డైరెక్టర్ విక్రమ్ కె కుమార్, సినిమా హీరోని చూడడానికి అభిమానులు పెద్ద ఎత్తున హాజరైనారు.

నవతెలంగాణ-ముషీరాబాద్



పొంచి ఉన్న ప్రమాదం

తెరుచుకొని ఉన్న మ్యాన్ హెూల్



నవతెలంగాణ-చాంద్రాయణగుట్ట

పాతబస్తీ లాల్ దర్వాజా మెయిన్ రోడ్డుపై మ్యాన్ హెూల్‌పై కప్పు పగిలిపోయి వారం రోజులు గడుస్తున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదు. ఛత్రినాక నుండి లాల్ దర్వాజా శాలి బండ వెళ్లే మెయిన్ రోడ్డుపై ఈ మ్యాన్ హెూల్ తెరుచుకుని ఉండడం వల్ల దారిన వెళ్లే వాహనదారులకి తీవ్ర ఇబ్బందులు గురి కావడమే కాకుండా ద్విచక్ర వాహనదారులు ఉదయం తమ ఆఫీసు పనులపై వెళ్తుతున్న సమయంలో అందులో పడి ప్రమాదంలో గురవుతున్నారని స్థానిక బస్తీవాసులు, మున్సిపల్ అధికారులకు ఫోన్లు చేయగా రేపు మాపు అంటూ చెబుతున్నారని కానీ మ్యాం హెూల్‌కు పైకప్పు వేయడం లేదని స్థానికులు వాపోతున్నారు.

ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక కృషి



నవతెలంగాణ-అంబర్‌పేట:

దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేకంగా తన వంతు సహాయ సహకారాలు నిరంతరం అందిస్తున్నానని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. గురువారం నల్లకుంట డివిజన్ పరిధిలోని నరసింహ బస్తీలో పోచమ్మ అమ్మ వారి 13వ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ మాట్లాడుతూ పోచమ్మ అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని, సుఖసంతోషాలతో, ప్రశాంతంగా జీవించాలని కోరాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డా.విజయ్ మోహన్‌కు కామదేను అవార్డు



నవతెలంగాణ-అంబర్‌పేట

వంశీ ఇంటర్నేషనల్ సోషియో, కల్చరల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బర్కత్ పురకు చెందిన ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. విజయ్ మోహన్ "డాక్టర్ కాకర్ల సుబ్బారావు మెమోరియల్ లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ కామదేను" అవార్డును అందుకున్నారు. ఈ అవార్డును ప్రముఖ సినీనటుడు మురళీమోహన్ అందజేశారు. ఈ సందర్భంగా బర్కత్‌పురలోని ఆయన కార్యాలయంలో డాక్టర్ విజయ్ మోహన్ మాట్లాడుతూ వైద్య విద్యలో, రోగులకు అందిస్తున్న సేవకార్యక్రమలను గుర్తించి తనకు ఈ అవార్డును అందించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ అవార్డు రావడం తన బాధ్యతను గుర్తు చేసిందని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇతరులు కూడా సేవా కార్యక్రమాల్లో పాల్గొనే విధంగా వారిని ప్రోత్సహిస్తానని ఆయన తెలిపారు.

ఇంటర్నేషనల్ కరాటే పోటీల్లో ఆర్.కె.కృష్ణకు గోల్డ్ మెడల్



నవతెలంగాణ-అంబర్‌పేట

మలేషియాలో ఇటీవల జరిగిన ఇంటర్నేషనల్ గోజు -రైయు -ఐపో సిటీ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ పోటీలలో మెరిట్ గోల్డ్ మెడల్ అందుకున్న యమగుచ్చి కరాటే ఇంటర్నేషనల్ గ్రాండ్ మాస్టర్ ఆర్.కె. కృష్ణను వైఎంసీఏ గ్రేటర్ హైదరాబాద్ ప్రధానకార్యదర్శి ప్రిస్ట్ లీ గైస్, కరాటే విద్యార్థులు అభినందించారు. నారాయణగూడ లోని వైఎంసీఏలో గురువారం జరిగిన ఆర్.కె. కృష్ణ అభినందన కార్యక్రమంలో టీజే వినయ్ స్వరూప్, కె. కృష్ణ, రోహిత్, అనన్య, నందిని తదితరులు పాల్గొన్నారు.

బాలిక కిడ్నాప్ కేసును ఛేదించిన పోలీసులు.. నిందితుడు అరెస్ట్..



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

మైనర్ బాలికను కిడ్నాప్ చేసి వివాహం చేసుకున్న ఓ యువకుడిని సుల్తాన్ బజార్ పోలీసులు గురువారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. సుల్తాన్ బజార్ ఏసీపీ శంకర్ తెలిపిన వివరాల ప్రకారం.. నల్గొండ జిల్లాకు చెందిన హరికృష్ణ (30) ఈ నెల 11న సుల్తాన్ బజార్ మెట్రో స్టేషన్ నుంచి మైనర్ బాలికను మాయ మాటలతో కిడ్నాప్ చేసి విజయవాడకు తీసుకువెళ్లి హనుమాన్ మందిరంలో పెళ్లి చేసుకున్నాడు. అనంతరం ఓ లాడ్జికి తీసుకువెళ్లి అత్యాచారం చేశాడు. ఇతనికి ఇంతక ముందే వివాహం జరిగి విడాకులు తీసుకున్నాడు. ఆ కేసు ఇంకా కోర్టులో నే ఉంది...బాలిక అదృశ్యం కావడంతో తల్లిదండ్రులు సుల్తాన్ బజార్ పోలీసస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు బాలిక ఆచూకీ కోసం గాలించి విశ్వసనీయ సమాచారంతో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనలో బాలికను కిడ్నాప్ చేసి వివాహం చేసుకున్న హరికృష్ణను పోలీసులు పోక్సో చట్టం కింద అరెస్టు చేసి జైలుకు తరలించారు. ఈ సమావేశంలో సుల్తాన్ బజార్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస చారి. ఎస్ ఐ లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-సంతోష్ నగర్

ఆర్ అండ్‌బి మినిస్టర్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మెన్ మద్ది కర్ణాకర్‌రెడ్డి, ఎల్బీ నగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ గోపాల్ ముదిరాజ్, చైతన్య రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి పూలే బొక్కేను అందజేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-1 ప్రిలిమినరి పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

- పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించవద్దు
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన టీఎస్‌పీఎస్‌సీ గ్రూప్-1 ప్రిలిమినరి పరీక్షను అత్యంత జాగ్రత్తగా, ప్రశాంతంగా, పారదర్శకంగా, పకడ్బందీగా జరిగేలా చూడాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు. టీఎస్‌పీఎస్సీ గ్రూప్-1 ప్రీమిలినరీ పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై రీజినల్ కోఆర్డినేటర్స్, పోలీస్ నోడల్ ఆఫీసర్స్, సూపరింటెంట్‌లు, డిపార్టుమెంటల్ అధికారులు, జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారి నిర్వహిస్తున్న టీఎస్పీఎస్సీ గ్రూప్-1 ప్రీలిమినరీ పరీక్షను ఎంతో జాగ్రత్తగా, పారదర్శకంగా, ఎలాంటి తప్పిదాలు లేకుండా పగక్బందీగా నిర్వహించాలని తెలిపారు. వచ్చే నెల 9వ తేదీన ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు నిర్వహించనున్న టీఎస్పీఎస్సీ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు హైదరాబాద్ జిల్లా నుంచి 40,569 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని తెలిపారు. ఇందుకోసం 77 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష నిర్వహణ కోసం 11 మంది రూట్ ఆఫీసర్లు, 5గురు రీజినల్ కోఆర్డినేటర్లు, 77 మంది డిపార్టుమెంటల్ అధికారులు, 5గురు రిజర్వ్, 16 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించామన్నారు. పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. వాష్ రూమ్స్, టాయిలెట్స్ శుభ్రంగా ఉంచాలని, తాగునీరు ప్రతి రూమ్ బయట ఉంచాలని, ఫ్యాన్లు, లైట్స్, మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అభ్యర్థుల బయోమెట్రిక్ వెరిఫికేషన్ క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఎక్కడ ఇలాంటి తప్పిదాలు జరగకుండా అధికారులు చూసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి సెల్ ఫోన్, బ్లూటూత్, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదన్నారు. ఎగ్జామ్ క్యాంపస్‌లోకి చీఫ్ సూపరింటెండెంట్‌కు తప్ప ఎవరికి సెల్ ఫోన్ తీసుకెళ్లేం దుకు అనుమతించవద్దని సూచించారు. డిపార్టుమెంటల్ అధికారులు పరీక్ష రోజున ఉదయం 8.00 గంటలకే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, పరీక్ష పూర్తయ్యే వరకు ఉం డాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండేలా చూసుకోవాలన్నారు. వికలాంగులు, అంధ అభ్యర్థుల కోసం స్క్రైబ్స్‌ను గుర్తింపు కార్డు చూసి అనుమతించాలని తెలిపారు. గుర్తింపు కార్డు లేకుండా ఎవరినీ అనుమతించొద్దని సూచించారు. పరీక్ష సమయం ముగిసేంతవరకు రీజినల్ కోఆర్డినేటర్స్, సూపరిండెంట్‌లు అప్రమత్తంగా ఉండి పరీక్ష ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి, జాయింట్ కస్టోడియన్స్ కె. వీరబ్రహ్మ చారి, టి. రవి, ఎం. సూర్యప్రకాష్, ఎస్. రాజేష్ కుమార్, బి. అపర్ణ,రీజినల్ కోఆర్డినేటర్లు డాక్టర్ ఎస్. చందన, డాక్టర్ లక్ష్మి శ్రీనివాసరెడ్డి, డాక్టర్ బి.సత్య నారాయణ, డాక్టర్ ఏ.కృష్ణయ్య డాక్టర్ రాజేందర్ నాయక్, డిపార్టుమెంటల్ అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్, సూపరింటెండెంట్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలపై డీఐఈవో సమీక్ష



నవతెలంగాణ-సిటీబ్యూరో

నేటి నుంచి జూన్ 3వరకు జరగనున్న ఇంటర్ అడ్వాన్స్ సప్లి మెంటరీ పరీక్షలపై జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి దాసరి ఒడ్డెన్న గురు వారం తన కార్యాలయంలో ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ అధికారులతో సమావేశం నిర్వహించార్లే సందర్భంగా సప్లిమెంటరీ పరీక్షల నేపథ్యంలో సంబంధిత అధికారుల విధులతో పాటు వారికి పలు సలహాలు, సూచనలు చేశారు. అనంతరం డీఐఈవో మాట్లాడుతూ ప్రతి పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు పనిచేసేలా చూడాలని, మాస్ కాపీయింగ్ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వారిని ఆదేశించారు. విద్యార్థులు హాల్ టికెట్స్ కాలేజీ ద్వారా లేదా వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవ చ్చని, ప్రిన్సిపాల్ సంతకం లేనప్పటికీ పరీక్ష కేంద్రంలోనికి అనుమతించాలని సీఎస్‌లకు ఆయన సూచించారు. విద్యార్థులందరూ పరీక్ష సమయాని కంటే ముందుగానే చేరుకోని ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని కోరారు.

మంత్రి కోమటిరెడ్డి జన్మదినం సందర్భంగా అన్నదానం

- కాంగ్రెస్ యువ నాయకులు ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

రోడ్లు భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొమురెల్లి ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం హయత్‌నగర్‌లోని మానసిక వికలాంగుల సంస్థలో దాదాపు 100 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ అన్నా అంటే నేనున్నానంటూ కదిలి వచ్చే మహానేత, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మంత్రి పదవినే త్యాగం చేసిన గొప్ప వ్యక్తి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో ప్రధాన పాత్ర పోషించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని తాను మన స్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. ఈ అన్నదానం సందర్భంగా పలువురు ప్రదీప్ రెడ్డిని అభినందించారు.

మతపరమైన రిజర్వేషన్లు రద్దు చేయాలి

- ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డా.లక్ష్మణ్



నవతెలంగాణ-అంబర్‌పేట:

మతపరమైన రిజర్వేషన్లు రద్దు చేయాలని కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాలను ఇప్పటికైనా మానుకోవాలని ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. గురువారం అంబర్‌పేట డివిజన్ పరిది లోని అలీ కేఫ్ చౌరస్తా వద్ద పూలె విగ్రహానికి పూలమాల వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన వైఖరిని ఇప్పటికైనా మార్చుకోవాలని హెచ్చరించారు. ముస్లిం ఉప కులాలకు ఇచ్చిన ఓబీసీ హెూదాను కలకత్తా హైకోర్టు రద్దు చేయడానికి స్వాగతిస్తున్నామని తెలిపారు. హైకోర్టు ఇచ్చిన తీర్పును ఖాతరు చేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర అధ్యక్షులు గంధమాల ఆనంద్ గౌడ్, బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్ గౌతమ్ రావు, కార్పొరేటర్లు కన్నె ఉమా రమేష్ యాదవ్, వై అమృత, తదితర నాయకులు పాల్గొన్నారు.

బుద్ధుడి బోధనలు ఆదర్శప్రాయం



నవతెలంగాణ-తుర్కయంజాల్

గౌతమ బుద్ధుడి బోధనలు ప్రజలకు ఆదర్శప్రాయమని, శాంతియుత, సమ సమాజాన్ని నిర్మించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య పిలుపునిచ్చారు. గురువారం బుద్ధ పౌర్ణమి సందర్భంగా మసాబ్ చెరువు కట్టపై బుద్ధుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కోశాధికారి బచ్చిగళ్ల రమేష్, కొశికె ఐలయ్య లు మాట్లాడుతూ బుద్ధుడి ఆలోచనలు, బోధనలు అందరికి ఆదర్శమన్నారు. శాంతి, కరుణ, వివేకమనే మార్గం వైపు ప్రజలు నడవాలన్నారు. గౌతమ బుద్ధుని జీవితం స్ఫూర్తి దాయక మన్నారు. సమస్త లోకానికి సత్యం, శాంతి, అహింసామార్గం, ధర్మ సిద్ధాం తాన్ని ప్రబోధించిన గొప్పతత్వవేత్త గౌతమ బుద్ధుడని కీర్తించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాజు నాయక్, దూదిమెట్ల వెంకటేష్ యాదవ్, బాయిముత్య శ్రీనివాస్, వేముల శంకర్, ఎండి షఫీ, గిరి, ఉపేందర్, రాములు, హనుమంత్ రెడ్డి, వెంకటేష్, శ్రీశైలం నాయక్, వివిధ కాలనీల నాయకులు పాల్గొన్నారు.

కార్వాన్ లైన్ మెన్ నర్సింగ్ రావు మృతి

- శ్రద్ధాంజలి ఘటించిన సీఐటీయూ సౌత్ జిల్లా నాయకులు



నవతెలంగాణ-ధూల్‌పేట్

కార్వాన్ లైన్ మెన్ నర్సింగ్ రావు మృతి పట్ల సీఐటీయూ సౌత్ జిల్లా నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు. కార్వాన్ సెక్షన్ లో లైన్ మెన్‌గా పనిచేస్తూ గుండెపోటుకు గురై, అకాల మృతి చెందిన వి.నర్సింగ్ రావుకు సీఐటీయూ హైదరబాద్ సౌత్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, ఎం.మీన, ఎం.శ్రావణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు పి.నాగేశ్వర్, కార్వాన్ సెక్షన్ ఏఈ రియాజ్ సహచర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) సభ్యులు జియాగుడలోని దుర్గా నగర్ లోని ఆయన నివాసంలో చేరుకుని ఆయన పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం గౌరవాధ్యక్షులు ఎం.శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.. నిత్యం ప్రజల విద్యుత్ అవసరాలు తీర్చడంలో లైన్‌మెన్‌గా చురుకైన పాత్ర పోషించే వి. నర్సింగ్‌రావు విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరి ష్కారంలో తన వంతు పాత్ర పోషించేవారని గుర్తు చేశారు. అతనికి భార్య లత, కుమారుడు వినయ్ రాజ్ (15), కూతురు ఆరాధ్య (12) ఉన్నారని, ప్రభుత్వం ,విద్యుత్ శాఖ అధికారులు ఆ కుటుంబాన్ని అన్నివిధాల ఆదుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

వర్షాల నేపథ్యంలో అప్రమత్తమైన జలమండలి

- గత అనుభవాలతో ప్రత్యేక చర్యలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

వాతావరణం చల్లబడడం, ఈ సారీ అనుకున్న దానికంటే ముందే రుతుపవనాలు రావడం, దాంతో వర్షాలు పడే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అందుకు తగ్గట్టుగా జలమండలి అప్రమత్తమైంది. ఎలాంటి ప్రాణనష్టం జర గకుండా చర్యలు తీసుకుంటోంది. గ్రేటర్ హైదరా బాద్‌లో వర్షం కురిస్తే చాలు మ్యాన్ హెూళ్లు పొంగి కాలనీలు, ప్రధాన కూడళ్లు, రోడ్లు, వరద నీటితో నిండిపోతున్నాయి. రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. కొన్ని ప్రాంతాలల్లో డ్రైనేజీలు పొంగి పోర్లుతున్నాయి. వాటిని నివారించేందుకు గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా జలమండలి అధికారులు ముందస్తు చర్యలపై దృష్టి సారించారు. దీనికోసం ఇప్పటికే క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్‌లు (ఈఆర్టీ), ఎస్పీటి వాహనాలను సైతం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. తరచూ సీవరేజీ ఓవర్‌ఫ్లో అయ్యే మ్యాన్‌హెూళ్లు గుర్తించి నివారణ చర్యలు చేపట్టారు. తాగునీటి సర ఫరా, నాణ్యతపై జలమండలి ప్రత్యేక దృష్టి సారించింది. కలుషిత నీరు సరఫరా కాకుండా ప్రత్యేక చర్య లు తీసుకుంటున్నారు.

మ్యాన్ హెూళ్లపై సేఫ్టీ గ్రిల్స్ ఏర్పాటు

ఇప్పటికే పలు మ్యాన్ హెూళ్లకు సేఫ్టీ గ్రిల్స్ ఏర్పాటు చేశారు. ఎక్కువ లోతుగావున్న మ్యాన్ హెూళ్లపై మూతలు, సేఫ్టీ గ్రిల్స్ తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలని క్షేత్రస్థాయిలో సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. జలమండలి, జీహెచ్ఎంసీ వాటర్ లాగింగ్ పాయింట్లను నిత్యం పర్యవేక్షించాల న్నారు. మ్యాన్ హెూళ్ల నుంచి తీసిన వ్యర్థాలను (సిల్ట్) ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు. తాగునీటి పైపు లైన్స్, నాలా క్రాసింగ్ వద్ద చెత్త చేంకుండా సంబంధిత అధికారులు జాగ్రత్త వహిం చాలంటూ అధికారులు పలు సూచనలు, సలహాల ను అందించారు. ఒకవేలా భారీ వర్షం కురుస్తే ఎలాంటి చర్యలు తీసుకోవాలో సిబ్బందికి సూచించారు. ముఖ్యంగా ముంపునకు గురైన మ్యాన్‌హెూళ్ల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, డీప్ మ్యాన్‌హెూళ్ల దగ్గర సీవరేజి సూపర్‌వైజర్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని మేనేజర్లకు ఆదేశాలు జారీ చేశారు. క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది తప్పని సరిగా రక్షణ పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

మ్యాన్ హెూల్స్ తెరిస్తే క్రిమినల్ కేసులు

తప్పవు : ఎండీ

వర్షాకాల ప్రణాళికకు సన్నద్ధం కావాలని అధికారులను జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. నగర ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ మ్యాన్ హెూళ్ల మూతలను తెరవకూడదని విజ్ఞప్తి చేశారు. మ్యాన్ హెూళ్ల మూతలు తెరవడం జల మండలి యాక్ట్ లోని 74 వ సెక్షన్ ప్రకారం నేరమని, వీటిని అతిక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదవుతాయని పేర్కొన్నారు. ఎక్కడైనా మ్యాన్ హెూల్ మూత ధ్వంసమైనా, తెరిచి ఉంచినట్లు గమనించినా జలమండలి కస్టమర్ కేర్ నంబరు 155313కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.

నగరంలో కశ్మీర్ అందాలతో సమ్మర్ ఉత్సవ మేళా



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ మహానగరంలో కశ్మీర్ అందాలతో సమ్మర్ ఉత్సవ మేళా బుధవారం సాయంత్రం ప్రారంభమైంది. ఐమాక్స్ పక్కన హెచ్ఎండిఏ మైదానంలో ప్రతీ రోజు మధ్యాహ్నం రెండు గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు ఈ సమ్మర్ ఉత్సవ్ మేళా జరగనుంది. నగరవాసులకు కశ్మీర్ మంచు కొండల్లోని అద్భుత సన్నివేశాలను, అందాలను పరిచయం చేస్తూ అత్యంత అద్భుతంగా ఏర్పాటుచేసిన సమ్మర్ ఉత్సవ్ మేళా నగరవాసులను అలరించేందుకు సిద్ధమైంది. గత 20 సంవత్సరాలుగా ప్రతి ఏటా వివిధ ప్రత్యేక అనుభూతులను పరిచయం చేస్తూ, కొనసాగుతూ వస్తున్న సమ్మర్ ఉత్సవ్ మేళ ఈ సంవత్సరం కశ్మీర్ అందాలను పరిచయం చేయడంతో పాటు, మైనస్ డిగ్రీ చలిలో ఎగ్జిబిషన్ ప్రవేశ ద్వారం, ప్రత్యేక టన్నుల్ గుండా వెళ్తూ కశ్మీర్ అందాలను తిలకించేలా నిర్వాహకులు మిర్జా రఫీక్ బేగ్ అద్భుతంగా ఏర్పాట్లు చేశారు. వీటితోపాటు అమ్యూజ్మెంట్ రైడ్స్, వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన వ్యాపారులు స్టాల్స్ ఏర్పాటు చేశారు. కుటుంబ సమేతంగా నగరవాసులను సమ్మర్ ఉత్సవ్ మేళా ఆకట్టుకుంటుందని నిర్వాహకులు తెలిపారు.సమ్మర్ ఉత్సవ్ మేళా ప్రారంభోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, హెచ్ఎండిఏ, లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీసులకు నిర్వాహకులు మిర్జా రఫీ బేగ్ ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.



నవతెలంగాణ
మనుగడ తెలుగు దినపత్రిక
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
శుక్రవారం | మే 24, 2024 | www.navatelangana.com

మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ -అల్వాల్

మద్యం అలవాటు మానుకోలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన అల్వాల్ పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మచ్చ బొల్లారం సాయి రెసిడెన్సి రుక్మిణి ఎంక్లేవ్ కాలనీలో నివసించే రాణా ప్రతాప్ (33) ఓ సాఫ్ట్‌వేర్ సంస్థలో ఉద్యోగం చేసేవాడు. మద్యానికి బానిసై ఉద్యోగం మానేశాడు. తాగుడు మానడానికి తీవ్ర ప్రయత్నం చేసినా విఫల మయ్యాడు. దీంతో తీవ్ర డిప్రెషన్ కి లోనై బుధవారం మధ్యాహ్నం బ్లీచింగ్ పౌడర్‌ను నీళ్లలో కలుపు కొని తాగడంతో తీవ్రవాంతులు అయ్యాయి. స్థానికులు గమనించి ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శుక్రవారం ఉదయం ఐదు గంటలకు మరణించాడు. మృతుని తండ్రి సమీర్ సింగ్ ఫిర్యాదు మేరకు అల్వాల్ పోలీసులు.. ఆత్మహత్య కేసుగా నమోదు చేసుకుని, పోస్టు మార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. మృతునికి భార్య, ఒక కొడుకు ఉన్నారు.

అన్నదానం.. మహాదానం

- అంబేద్కర్ నగర్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు



నవతెలంగాణ-జవహర్‌నగర్

అన్నదానం మహా దానమని, అన్నం పరబ్రహ్మ స్వరూపమని అంబేద్కర్ నగర్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు అన్నారు. గురువారం బుద్ధ పౌర్ణమి పురస్కరించుకొని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అంబేద్కర్ నగరలో శ్రీ వాసవి అన్నపూర్ణ పౌర్ణమి సేవా సమితి, అంబేద్కర్ నగర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నోబుల్ హై స్కూల్ ఎదురుగా శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ ప్రతి నెలా అమావాస్య, పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బల్లి శ్రీనివాస్ గుప్తా, నంగునూరు అశోక్ గుప్తా, బాల మహేష్, గౌరీ శంకర్, కొండల్, మురళి, శ్రీ వాసవి అన్నపూర్ణ పౌర్ణమి. సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కమిటీలు రద్దు



నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ ఆదేశాల మేరకు ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని పార్టీ అన్ని డివిజన్ల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో పాటు మొత్తం కమిటీ, బీఆర్ఎస్ అనుబంధ సంఘాల కమిటీలు (యూత్, మహిళ, బీసీ సెల్, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, బీఆర్ఎస్వీ, బీఆర్ఎస్ యూత్) మొత్తం రద్దు చేస్తున్నట్టు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రకటించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచన మేరకు త్వరలోనే నూతన కమిటీలను ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఎమ్మెల్యే చెప్పారు.



'సోనియా గాంధీ నగర్' అసోసియేషన్ సభ్యులకు సన్మానం

నవతెలంగాణ-కాప్రా

సోనియా గాంధీ నగర్ ఫేస్ వన్ అసోసియేషన్‌కు నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు శ్యామల బిక్షపతి, ప్రధాన కార్యదర్శి పలుగుల గోపాల్, కోశాధికారి చింతల వెంకటేశ్వర్లు ముదిరాజ్ కమిటీ సభ్యులను కుషాయిగూడ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా కుషాయిగూడ ముదిరాజ్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు పిట్టల నాగరాజు ముదిరాజ్, గడ్డల పాండు ముదిరాజ్ మాట్లాడుతూ నూతన కమిటీకి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేస్తూ, ఈ నూతన కమిటీ కాలనీలో ఉన్న ప్రతి ఒక్కరినీ కలుపుకొని భేద భావం లేకుండా పూర్తిగా కాలనీ అభివద్ధికి కృషి చేస్తుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సీనియర్ నాయకులు మైలారం బాల నరసింహ, తాండ్ర యాదగిరి, కమిటీ సభ్యులు మోడం రాజు, కలమట శ్రీనివాస్, కుషాయిగూడ ముదిరాజ్ సంఘం నాయకులు బొల్ల పద్మారావు ముదిరాజ్, కొలిపాక కనకయ్య ముదిరాజ్, జడల శంకర్ ముదిరాజ్, సాయి కిరణ్ ముదిరాజ్, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



ఘనంగా శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

నవతెలంగాణ-ఘట్కేసర్

మండల పరిధి వెంకటాపూర్‌లోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి కల్యాణం గురువారం కనుల పండువగా జరిగింది. ఉదయం స్వామివారికి సుప్రభాత సేవ, నిత్యహోమం, బలిహరణ కార్యక్రమాలు జరిపించారు. అనంతరం ఆలయ అవరణలోని కల్యాణ మండపాన్ని పచ్చని తోరణాలతో సుందరంగా అలంకరించి అమ్మవార్లను, స్వామివారిని ప్రతిష్ఠించారు. ఆలయ చైర్మెన్ ఉద్గారి వేణుగోపాల్ స్వామివారికి, అమ్మవారకు పటువసాలు, తలంబ్రాలు సమర్పించారు. వేదపండితుల అమ్మవార్లను. స్వామివారిని ప్రతిష్ఠించారు. ఆలయ చైర్మెన్ ఉదారి వేణుగోపాల్ స్వామివారికి, అమ్మవార్లకు పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య స్వామివారి కల్యాణం గురించి భక్తులకు వివరించి కల్యాణం జరిపించారు. అమ్మవార్లకు, స్వామివారికి జీలకర్రబెల్లం సమర్పించారు. వేదపండితులు భక్తులకు మాంగళ్యధారణ చూపించి కల్యాణం చేయించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్లకు. స్వామివారికి ఒడిబియ్యాలు సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు కందుల నవీన్, శంకర్, లింగం, రామకృష్ణరెడ్డి, గుర్రం కళాపతి. కట్ట శేఖర్, ఆలయ ఈవో లగడపాటి బాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణం జరిపించారు. మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్యాద్, ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, ఎంపీటీసీ నీరుడి రామారావు, డీసీసీ అధ్యకుడు హరివర్ధన్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు నీరుడి గీతాశ్రీనివాస్ బాల్డ్, బుర్ర వెంకటేష్ గౌడ్, బీజేపీ మండల అధ్యక్షుడు చలువాది ప్రవీణ్ రావు, కర్రె రాజేష్, వినోద్, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు



లక్ష హనుమాన్ చాలీసా పారాయణ మహాయజ్ఞం



నవతెలంగాణ- మేడ్చల్

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి కండ్లకోయ గ్రామంలోని దుర్గాప్రసాద్ స్వామీజీ ఆశ్రమంలో గురువారం ఆలయ 10వ వార్షికోత్సవం సందర్భంగా లక్ష హనుమాన్ చాలీసా పారాయణ మహా యజ్ఞాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ భక్తి గేయాలతో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ మాలాధారులు, భక్తులతో దుర్గాప్రసాద్ స్వామీజీ లక్ష తమలపాకుల అర్చన కార్యక్రమాన్ని చేయించారు. విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాఘవ రెడ్డి,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గౌరారం జగన్ గౌడ్, రాఘవులు,మహేష్, హనుమాన్ మాలదారులు రాజీ రెడ్డి,రమేష్ రెడ్డిలు పాల్గొన్నారు.



మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పుట్టినరోజు సందర్భంగా బంజారా హిల్స్ రోడ్ నెంబర్ 12 మంత్రుల నివాసంలో గురువారం ఆయనను కార్పొరేటర్, పి. విజయరెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నవతెలంగాణ-బంజారాహిల్స్

విద్యార్థులకు యూనిఫాంలు అందించాలి

- ప్రభుత్వ పాఠశాలల ప్రారంభానికి ముందే అందుకు చర్యలు తీసుకోవాలి
- మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్
- మహిళా శక్తి టైలరింగ్ సెంటర్లను సందర్శించిన కలెక్టర్



నవతెలంగాణ-శామీర్‌పేట

ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభానికి ముందే విద్యార్థిని, విద్యార్థులకు యూనిఫామ్ దుస్తులు అందించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గురువారం మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండలం హెడ్ క్వార్టర్‌లో , కేశవరం గ్రామాన్ని ఆయన సందర్శించారు. మహిళా శక్తి టైలరింగ్ సెంటర్‌లను స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో స్కూల్ యూనిఫామ్ కుట్టు శిక్షణ కేంద్రాన్ని గ్రామీణ అభివృద్ధి అధికారి సాంబశివరావు తో కలిసి కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. స్వయం సహాయక సంఘాల సభ్యుల చే స్కూల్ యూనిఫాం తయారు చేస్తున్న విధానాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఇప్పటి వరకు ఎంత మేరకు కుట్టడం జరిగిందని అడిగి తెలుసుకున్నారు. దుస్తుల తయారీలో నాణ్యతను పాటించాలని ఆయన సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల కోసంఅందిస్తున్న యూనిఫామ్ దుస్తులు, సకాలంలో కుట్టించి అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

అదేవిధంగా మూడు చింతలపల్లి లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రైమరీ స్కూల్‌ను అమ్మ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న పనులను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీచేశారు .అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలతో మాట్లాడి పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను పురోగతిని పరిశీలించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకుని రావాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల క్రింద వచ్చిన నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తాగునీరు, మరుగుదొడ్లు, ఫ్యాన్లు, ట్యూబ్ లైట్ ను, కాంపౌండ్ వాల్‌ను పరిశీలించి చిన్న చిన్న మరమ్మతులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రతి స్కూల్స్‌లో ఎల్ఈడీ బల్బులే వాడాలన్నారు. పాఠశాలలు ప్రారంభానికి ముందే పూర్తి స్థాయిలో రిపేరు చేయించి అందుబాటులోకి తీసుకొని రావాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రయివేటు పాఠశాల కంటే దీటుగా తీర్చిదిద్దుతామని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపేలా కమిటీ సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వత్సలా దేవి, మెప్మా అధికారి అనిల్ కుమార్, డీపీఎం సురేఖ ,అసిస్టెంట్ డైరెక్టర్ లింగానందం, ఏ యం ఓ రవీంద్ర రాజ్, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేణుగోపాల్, ఏఈ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు సుబ్బారావు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సులోచన, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సకాలంలో విద్యార్థులకు యునిఫాంలు అందజేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య



నవతెలంగాణ-ఘట్కేసర్

సకాలంలో విద్యార్థులకు యునిఫారంలను అందజేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అభిషేక్ అగస్త్య కుట్టు మిషన్ కేంద్రం మహిళలను అదేశించారు. ఘట్కేసర్ మండల పరిధి కొర్రెములలోని కుట్టుమిషన్ కేంద్రాన్ని గురువారం ఆయన సందర్శించారు. మహిళలు కుడుతున్న విద్యార్థుల పాఠశాల యునిఫాంలను పరిశీలించారు. వచ్చే నెలలో పాఠశాలలు తిరిగి ప్రారంభమైతున్న సందర్భంగా విద్యార్థులకు యునిఫాంలను కుట్టి సకాలంలో అందించాలన్నారు. యునిఫాంల కుట్టు విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు తదితరులు పాల్గొన్నారు





రాంపల్లిలో కరెంట్ కష్టాలు

- పొంచి ఉన్న ప్రమాదం..
- పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు

నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపాలిటీ రాంపల్లి గ్రామంలోని ఎస్.సి కాలనీలో ఉన్న కరెంట్ తీగలకు చెట్లు ఏపుగా పెరిగి ఉండటంతో చిన్నపాటి గాలి వానలకు కరెంట్ ఎప్పుడు పోతాదో...ఎప్పుడు వాస్తదో తెలియక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామపంచాయతీ సమీపంలోని పోచమ్మ ,ఎల్లమ్మ ఆలయం దగ్గర కరెంట్ తీగలు అల్లుకుని ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయాందోళనకు గురౌతున్నారు. పలుమార్లు ప్రజాప్రతినిధులకు , విద్యుత్ అధికారులకు తెలిపినా ప్రయోజనం లేకుండా పోయిందని వాపోయారు. ఇక నైనా విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోకపోతే పెద్ద ఎత్తున్న ఆందోళన చేపడుతామని స్థానిక ప్రజలు హెచ్చరించారు.

మంత్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు



నవతెలంగాణ-కీసర

రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆయనను చీర్యాల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం సభ్యులు గురువారం కలిశారు. ఆలయం నుంచి స్వామివారి శేష వస్త్రాలు తీర్థ ప్రసాదాలు స్వామివారి చిత్రపటంతో ఘనంగా ఆశీర్వచనం అందజేశారు. ఆలయ చైర్మెన్ మల్లారపు లక్ష్మీనారాయణ, ధర్మకర్త శ్రీహరి పాల్గొన్నారు.

పనులను పరిశీలించిన కార్పొరేటర్లు



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్ బీ కాలని డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ సమీపంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నుంచి ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపు వరకు సీఆర్ఎంపీ ఏజెన్సీ చేపట్టిన స్ట్రోమ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ పనులను స్థానిక కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్ గురువారం పరిశీలించారు. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ గతంలో వేసిన పైప్ లైన్ సరిపోక డ్రయినేజీ వాటర్ పైకి పొంగుతూ వ్యర్థాలు రోడ్లపైకి చేరడంతో దుర్వాసన వస్తున్నదని, అలాగే ప్రయాణికులకు, స్థానికులకు చాలా ఇబ్బందిగాను, అసౌకర్యంగాను ఉంటున్నదని తెలిపారు. ఈ సమస్యపై త్వరిత గతిన స్పందించి శాశ్వత పరిష్కారం కోసం చర్యలు చేపట్టినట్టు తెలిపారు. తొందరలోనే పూర్తయ్యి అందుబాటులోకి వస్తుందని తెలిపారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు ప్రభుదాస్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మధు ముదిరాజ్, రమేష్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ పరిధిలో

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ పరిధిలోని నవోదయనగర్ బస్తీలో త్రీ ఫేజ్ సప్లైతో లైన్ ఏర్పాటుకు చేపట్టిన పనులను స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ పరిశీలించారు. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ చాలా కాలంగా ఈ బస్తీలో కొంత విద్యుత్ అంతరాయం కలుగుతోందని కాలనీవాసులు చెప్పడంతో ఏఈ, లైన్ మెన్‌లతో చర్చించి ఆయా కాలనీలలో పర్యటించి సమస్య వారి దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. అదే క్రమంలో సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘ నాయకులు కత్తుల రాజ్ కుమార్, జయపాల్, రంజాన్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.



అనురాగ్‌లో నేషనల్ స్టూడెంట్ ఫోరమ్ పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-ఘట్కేసర్

వెంకటాపూర్ అనురాగ్ యూనివర్శిటీలో గురువారం నేషనల్ స్టూడెంట్ ఫోరమ్ కార్యక్రమం పోస్టర్‌ను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అనురాగ్ యూనివర్శిటీ స్ట్రాటజీ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ పల్లా అనురాగ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికే నేషనల్ స్టూడెంట్ ఫోరమ్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. ఈ ఫోరమ్ లైఫ్‌స్టైల్, ప్రొడక్ట్ అండ్ ఫైనాన్స్ రంగాల్లో నెలకొన్న వాటిని పరిశీలించి పరిష్కారాలను ప్రతిపాదించే విధంగా కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ స్కూల్ అఫ్ ఇంజినీరింగ్ విజయకుమార్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



నవతెలంగాణ-ఘట్కేసర్

వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మిగిలి ఉన్న ధాన్యాన్ని వెంటనే సేకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఘట్కేసర్ మండలంలోని మాధారం, ఎదులాబాద్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఆయన సందర్శించి ధాన్య సేకరణ గురించి అడిగి తెలుసుకున్నారు. రైతులు కేంద్రానికి ధాన్యం తీసుకురాగానే తూకం వేసి రైస్ మిల్లులకు తరలించాలన్నారు. అకాల వర్షాలు కురుస్తున్నదున ధాన్య సేకరణలో జాప్యం లేకుండ చూడాలని అధికారులను ఆదేశించారు. రైతులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలన్నారు. ధాన్యసేకరణ ప్రక్రియలో క్షేత్రస్థాయి సిబ్బంది నుంచి అధికారుల వరకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. అన్ని శాఖ అధికారులు సమన్వయంతో జిల్లాలో ధాన్య సేకరణ కేంద్రాల్లో సరిపోను గన్ని బ్యాగులు, తార్పాలిన్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలన్నారు. ధాన్యసేకరణ ప్రక్రియలో క్షేత్రస్థాయి సిబ్బంది నుంచి అధికారులకు ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండి బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. అన్నిశాఖ అధికారులు సమన్వయంతో జిల్లాలో ధాన్య సేకరణ పూర్తి చేయాలన్నారు. దాన్యంను సేకరించిన వెంటనే ట్యాబ్‌లోకి అప్లోడ్ చేసి రైతులకు బిల్లులు సకాలంలో వచ్చే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్నాయక్, డీసీఎంఎస్ ఉమ్మడి జిల్లా మేనేజర్ పాండురంగం, జిల్లా ఇం చార్జ్ మేనేజర్ వెంకట్‌రెడ్డి, ఆర్ఐ పద్మనాభచారి, సిబ్బంది. రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థలో లోపాలు సరిదిద్దాలి

- కార్పొరేట్ విద్యా సంస్థల ధనదాహానికి అడ్డుకట్ట వేయాలి
- ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ అన్వర్



నవతెలంగాణ-బోడుప్పల్

కార్పొరేట్ విద్య కేవలం కాసుల విద్యాగా మారిందని విద్యా శాఖలో ఉన్న లోపాలను సరిదిద్ది విద్యావ్యవస్థను పటిష్ఠం చెయ్యాలని ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ అన్వర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం ఉప్పల్ డిపో వద్ద ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ స్కూళ్ల ఆగడాలు శృతి మించిపోయాయి అని ప్రయివేటు స్కూళ్లను కట్టడి చేయాల్సిన జిల్లా విద్యా శాఖ అధికారులే కార్పొరేట్ స్కూళ్లకు దాసోహం అవుతున్నారని ఆరోపించారు. నామమాత్రపు తనిఖీలు చేపడుతూ కనీస ప్రమాణాలు కూడా పట్టించుకోవడం లేదని వాపోయారు.

ఫీజుల నియంత్రణ అసలే లేదు..

కార్పొరేట్ స్కూళ్ళ ఫీజుల విషయంలో ఎలాంటి నియంత్రణ లేకుండా పోయిందని, ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు చెప్పిందే వేదం అన్నట్టుగా ఫీజుల దోపిడీ జరుగుతున్నదని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలో నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలను విక్రయిస్తున్నారని ఇదేమని ఎవరైనా అడిగితే ఎక్కడ చెప్పుకుంటారో మీ ఇష్టం ఉన్న దగ్గర చెప్పుకోండని నిర్లక్ష్యపు సమాధానం ఇస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా శ్రీ చైతన్య, నారాయణ పాఠశాలల దోపిడీ అధికమైందని దీనిపై జిల్లా విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకున్న పాపాన పోలేదని అన్నారు.

మౌలిక సదుపాయాలపై చర్యలు శూన్యం...

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఉన్న అనేక కార్పోరేట్ స్కూళ్లు ఇరుకైన గదులలో, అపార్ట్మెంట్ లో నిర్వహణ ఉందని కనీస సౌకర్యాలు కూడా లేవని ఆట స్థలం అంటేనే విద్యార్థులకు తెలియని పరిస్థితి ఉందని వాపోయారు. ఎత్తైన ఫ్లోర్లలో క్లాసులు నిర్వహణ కారణంగా బరువైన పుస్త కాల బ్యాగులను మోయడం ఇబ్బందిగా ఉందని తల్లిదం డ్రులు యాజమాన్యాలకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు లేవన్నారు.

జిల్లా విద్యాశాఖ అధికారి ఉన్నట్టా లేనట్టా?

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు అసలు విద్యా శాఖ అధికారి ఉన్నారా లేదా అనుమానం వ్యక్తం అవుతున్నదని అన్నారు. జిల్లాలో ఉన్న అనేక కార్పోరేట్ స్కూళ్లు ఇష్టం వచ్చినట్లు ఫీజుల దోపిడీ చేయడంతో పాటు పూర్తి స్థాయిలో నిబంధనలకు నీళ్లు వదులుతున్నా కనీసం చర్యలు లేవని అన్నారు. ఒకటి నుండి ఏడో తరగతి వరకు అనుమతులు తీసుకుని పదో తరగతి వరకు అడ్మిషన్లు తీసుకుంటూ ఇతర పాఠశాలల పేరుతో పరీక్షలు రాయిస్తున్న విషయం జిల్లా విద్యా శాఖ అధికారులకు తెలుసునని, అదే విధంగా కార్పొరేట్ శ్రీ చైతన్య, నారాయణ పాఠశాలలకు కొన్నింటికి అనుమతులు లేకున్నా కూడా విద్యా శాఖ అధికారులను వారి వారి పద్ధతులలో మ్యానేజ్ చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని ఫీజుల విషయంలో తిరుపతి రావు కమిషన్‌ను బహిర్గతం చేసి విద్యా శాఖను ప్రక్షాళన చెయ్యాలని కోరారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి



- నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి
- రాంపల్లిలో అలస్కా ప్లే స్కూల్‌ను ప్రారంభించిన చైర్మెన్

నవతెలంగాణ-కీసర

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. నాగారం మున్సిపాలిటీ రాంపల్లి లో మంచాల రాములు , బాబు ,మహేందర్ ,పరమేష్‌లు ఏర్పాటు చేసిన అలస్కా ప్లే స్కూల్‌ను గురువారం చైర్మెన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు విద్యార్థి దశ ఎంతో కీలకం అన్నారు.విద్యార్థులకు అన్ని వసతులను కల్పించాలన్నారు.కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ బండారు మల్లేష్ యాదవ్ , కౌన్సిలర్ లు ఎలిజాల నాగేష్ గౌడ్ , లక్ష్మీ వేణుగోపాల్, బిజ్జ శ్రీనివాస్ , కౌకుట్ల అనంత రెడ్డి , ఘట్కేసర్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి , మాజీ జెడ్పీటీసి సురేష్ , మాజీ ఎంపీటీసీ బలరాం, రామారావు బాలేష్ , ఏనుగు రాజిరెడ్డి , మాజీ వార్డ్ నెంబర్ నల్లోల కుమార్ , ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కప్పగార్ల కర్ణాకర్ , వివిధ పార్టీలకు సంబంధించిన నాయకులు పాల్గొన్నారు.



ఓబీసీ సర్టిఫికెట్లను రద్దు చేస్తూ బుధవారం కలకత్తా హైకోర్టు ఇచ్చిన తీర్పును బీజేపీ స్వాగతిస్తుందని బీజేపీ రాష్ట్ర ఓబిసి జనరల్ సెక్రెటరీ నందనం దివాకర్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ గతంలో జరిగిన జీహెచ్ఎంసీ ఎన్నికలలో 30 కి పైగా సీట్లలో ముస్లింలకు ఓబీసీలకు అన్యాయం జరిగిందని గుర్తు చేశారు. దేశంలో అన్ని రాష్ట్రాలలో కూడా ఓబీసీలకు జరుగుతున్న అన్యాయం ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దండుగుల వెంకటేష్ ,మల్కాజిగిరి కో కన్వీనర్ మల్లికార్జున గౌడ్ , వినయ్ శంకర్ మల్లికార్జున యాదవ్ ,అజిత్ సాయి ,చారి , పర్వతాలు కౌకూరు శ్రీనివాస్ శ్రీకాంత్, ఎం ప్రదీప్ ,పద్మిని పాల్గొన్నారు. నవతెలంగాణ-అల్వాల్

ఉచిత వైద్య పరీక్షలు చేయడం అభినందనీయం

- కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

వైద్యో నారాయణ హరి అన్నట్టుగా, ప్రతీ వైద్యుడు సేవా భావంతో రోగులకు వైద్యం చేయాలని, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. మూసా పేట కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎండి. చున్ను పాష ఆధ్వర్యంలో, నవ యువక యూత్ అసోసియే షన్ వద్ద ఏర్పాటు చేసిన ఫ్రీ మెడికల్ క్యాంపును గురువారం రోజు బండి రమేష్ ప్రారంభించారు. అనంతరం వైద్య పరీక్షలు చేయించుకున్న ఆయన, ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ మహమ్మద్ ముస్సినీ అభినందించారు. ఈ ఉచిత వైద్య పరీక్షలు మూసాపేట పరిధిలో పలు బస్తీల్లో వారం రోజులు పాటు కొనసాగుతాయని షుగర్, థైరాయిడ్ పరీక్షలు నిర్వహించబడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేణు, శ్రీను, సంతోష్, మల్లేష్ యాదవ్, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి సాయం



నవతెలంగాన-సిటీబ్యూరో

ముషీరాబాద్ నియోజకవర్గంలోని కవ్వాడిగుడా ఉన్నికోట బస్తీ దేవాలయ అభివృద్ధి పనుల కోసం ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ తనవంతు సాయంగా యువ నాయకులు ముఠా జైసింహ చేతుల మీదుగా రూ. లక్షని బస్తీ నాయకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బస్తి వాసులు వల్లాల రవి యాదవ్, ముద్దామ్ శివ గౌడ్, వెంకటేష్, సురేష్, నగేష్, నర్సింగ్, బాబా చారి, వినోద్, డివిజన్ ఆదక్షులు శ్యామ్ యాదవ్, సీనియర్ నాయకులు వల్లాల శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

వంతెనను వాడుకలోకి తీసుకురావాలి



నవతెలంగాణ-కూకట్‌పల్లి

వంతెనను (బ్రిడ్జ్ ను) వాడుకలోకి తీసుకురావాలని మాధవరం కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆకుల వీరస్వామి గురువారం కూకట్‌పల్లి మున్సిపల్ ఆఫీస్‌లో జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిష నర్‌ని వారి కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజే శారు. ఆయనతోపాటు మేడ్చల్ జిల్లా బీసీ సంఘం, బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శేర్లింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ 122 డివిజన్ వడ్డేపల్లి ఎంక్లేవ్ ముందు ఉన్న నాలాపై వంతెనను (బ్రిడ్జ్‌ను) వేసి దాదాపు సంవత్సరం కావస్తున్న ప్రజల సౌకర్యార్థం వాడుకలోకి తీసుకురాలేదన్నారు. స్థానిక ప్రజలు, మాధవరం కాలనీ వాసులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఈ వంతెనను వాడుకలోకి తీసుకువస్తే కొద్దిగా ట్రాఫిక్ సమస్య తీరుతుందనీ, రోజు ఉదయం, సాయంత్రం స్కూల్, కాలేజీ, ఆఫీసులకు ఈ దారిగుండా వెళ్లే వారికి కాస్త ఊరట కలుగుతుందని పేర్కొన్నారు. ఒక నెల రోజుల్లో స్కూలు, కాలేజీలు మళ్లీ యధావిధిగా తెరుచుకుంటాయి కాబట్టి, ఇదే నాలా పైన ఉన్న పాత బ్రిడ్జి పక్కన తరచూ వానాకాలంలో వరద నీళ్లతో రోడ్డు నిండి రాకపోకలకు చాలా ఇబ్బందికరంగా మారుతుంది. ఈ కొత్త బ్రిడ్జ్‌ను వాడుకలోకి తీసుకొస్తే బాగుంటుందన్నారు. వచ్చే వానాకాలం దృష్టిలో పెట్టుకొని, వంతెనను వాడుకలోకి తీసుకువస్తే స్థానిక ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని, మాధవరం కాలనీ వాసులు, చుట్టుపక్కల ప్రాంతాల వారు కోరారు.

డాక్టర్ కట్టా నర్సింహా రెడ్డికి వీడ్కోలు సభ



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

జేఎన్‌టీయూ యూనివర్సిటీకి మూడు సంవత్సరాల పాటు వైస్ ఛాన్సలర్‌గా బాధ్యతలు నిర్వహించిన డాక్టర్ కట్టా నర్సింహా రెడ్డి వీడ్కోలు సభ ఘనంగా ముగిసింది. గురువారం సెమినార్ హాల్‌లో యూనివర్సిటీ ఉద్యోగ స్తులు కాలేజీలోని ప్రొఫెసర్స్ కాంటాక్ట్ అధ్యాపకులు పొరుగు సేవలో పని చేసే ఉద్యోగస్తులు పాల్గొని, ప్రొఫెసర్ కట్టా నర్సింహా రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో యూనివర్సిటీ రెక్టర్ డా.కె.విజయ కుమార్ రెడ్డి, యూనివర్సిటీ రిజిస్ట్రార్, డా.కె .వేంకటేశ్వర్ రావు పలువురు డిపార్ట్‌మెంట్ డైరెక్టర్లు ఫైనాన్స్ ఆఫీసర్ పరీక్ష ల విభాగం డైరెక్ట్ ఏ.అరుణ కుమారి, డాక్టర్ శ్రీదేవి, పలువురు పాల్గొన్నారు. పలు డిపార్ట్‌మెంట్ విభాగాధిపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ వైస్ ఛాన్స లర్ కట్టా నర్సింహా రెడ్డి తన పదవి కాలంలో సహకరించిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు. కొన్ని కొన్ని సందర్భల్లో తాను మీ పట్ల కఠినంగా ప్రవర్తించి ఉండవచ్చన్నారు. మీకు భాధ కలిగించి ఉండవచ్చు కానీ, అది అంతా కూడ పరిపాలనలో భాగంగా జరిగిం ది. తప్ప నాకు మీ పట్ల ఎలాంటి కోపం లేదన్నారు. నా ఉద్యోగ ధర్మం నేను పాటించ తప్పదు నేనే కాదు ఆ స్థితిలో ఆ పదవిలో ఎవ్వరు ఉన్నా కూడ వారి వారి విధు లు నిర్వహించడం ఉద్యోగధర్మమన్నారు. వైస్ ఛాన్సలర్ వస్తూ ఉంటారు.. పోతూ ఉంటారు.. యూని వర్సిటీ, కాలేజీ ఎప్పుడు ఉంటుంది మీరు కాలేజీ కోసం యూని వర్సిటీ అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. పని చేసుకొని పోవడం అలవాటు చేసుకొని పొతే ఫలితం అదే వస్తుందని, ఆ ఫలితం అందరికి మేలు చేస్తుంద న్నారు. పేరు పేరున ప్రతీ ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలియచేశారు. చివరిగా డాక్టర్ రాజేష్ ఖన్నా ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ అధ్యాపకులు తన కవిత్వముతో సభను ముగించారు.

నల్ల పోచమ్మ ఆలయ ప్రథమ వార్షికోత్సవంలో కేఎస్ఆర్



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ 11వ డివిజన్లోని "శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ ఆలయ పునఃప్రతిష్టాపనం ప్రథమ వార్షికోత్సవ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం అంగరంగ వైభవంగా నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజాంపేట గ్రామ పెద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్, శ్రీనివాస్ రెడ్డి విచ్చేసి అమ్మవారి పూజాకార్యక్రమాలలో పాల్గొని అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ వారు కొలోన్ శ్రీనివాసరెడ్డికి శాలువా కప్పి పూలమాలతో సన్మానించు కొని వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమం లో గ్రామపెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కేఎస్ఆర్, అభిమానులు ఉన్నారు.

శ్రీ లక్ష్మీనరసింహ స్వామి జయంతి ఉత్సవాలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం డివిజన్ పరిధి సూపర్ మాక్స్ పరిశ్రమ ఆవరణలో గల నల్లగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి జయంతి పురస్కరిం చుకొని రెండవ రోజు గురువారం స్వామివారి అభిషేకం, కళ్యాణ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు శంభీపూర్ రాజు, మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, సూరారం కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, కేకేఎం ట్రస్ట్ చైర్మెన్ కూన శ్రీనివాస్ గౌడ్‌తో పాటు పలు పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారిని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పలువురి ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు డి.విజయ్ రామ్ రెడ్డి, పుప్పాల భాస్కర్, బీఆర్ఎస్ నాయకులు కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ ఎస్.కమలాకర్, ఆలయ కమిటీ అధ్యక్షులు అమురి ఇంద్రసేనగుప్తా, సభ్యులు యాదగిరి, శ్రీరాములు పాల్గొన్నారు.



నల్లగుట్ట శ్రీలక్ష్మి నర్సింహాస్వామి కల్యాణ మహోత్స వంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ ..
నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

బౌరంపేట్ 33/11కె.వి సబ్‌స్టేషన్ నుంచి వెలువడే కోకాకోలా11కె.వి ఫీడర్‌లో మరమ్మతుల, విద్యుత్ వైర్లకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు నిర్వహణ పనుల కారణంగా, నేడు సాయంత్రం 03.00గంటల నుంచి 04:30 గం' ని, వరకు సింహపురి కాలనీ, డాలర్ డ్రీమ్స్, ఎస్బిఐ కాలనీ, నెక్స్ విల్లాలు, గోకుల్ బృందావన్, డిఆర్‌కె కళాశాల మొదలైన ప్రాంతాలలో విద్యుత్తు సరఫరా లో అంతరాయం ఏర్పడుతుంది. ఈ అంతరాయానికి ప్రజలు సహకరించాలని బౌరంపేట ఏఈ బి.సాయి కిరణ్ తెలిపారు.

జగద్గిరిగుట్ట: ప్రాగా విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని రంగారెడ్డినగర్ డివిజన్, గాంధీనగర్ ప్రాంతంలో చెట్ల కొమ్మలు నరికివేత కారణంగా పలు ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్ అంతరాయం నిలిపివేస్తున్నట్లు ఏడిఈ కృష్ణ, ఏఈ.శంకర్ నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గాంధీనగర్, ఐడీపీఎల్ చౌరస్తా, చింతల్ డివిజన్ శ్రీ సాయికాలనీలోని 11 కేవి.ఫీడర్ల మరమ్మతుల కారణంగా గాంధీనగర్, మారుతినగర్, వెంకట్రామిరెడ్డి నగర్ కమ్యూనిటీ హాల్, తదితర ప్రాంతాలలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం12:30 వరకు విద్యుత్ నిలిపివేయబడుతుందన్నారు. అదే విధంగా శ్రీ సాయి కాలనీలో గల 11 కేవి.ఏఓఎల్ ఫీడర్ మరమ్మత్తుల కారణంగా కాలనీలో మధ్యాహ్నం 1:30 నుంచి 3:00గం॥ వరకు, చింతల్‌లోని 11 కేవి.ఫీడర్ మరమ్మత్తుల కారణంగా చింతల్ మెయిన్ రోడ్, అయ్యప్ప స్వామి దేవాలయం ప్రాంతం, చింతల్ బస్టాప్ ప్రాంతంలో సాయంత్రం 3:30 నుంచి 5 గం॥ వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు వారు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఘనంగా బుద్ధ జయంతి



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) బాలానగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో బుద్ధ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం) పార్టీ సీనియర్ నాయకులు వి.చెన్నకేశవులు హాజరై పూల మాలవేసి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రపంచ మానవాళికి చక్కటి జీవన విధానాన్ని అందించిన గౌతమ బుద్ధుడు గొప్ప దార్శనియకుడని ఆయన చూపిన మార్గం ఆచరణీయమని ఆయన అన్నారు. బహుజన హితయ.. బహుజన సుఖయ అంటూ సకల వివక్షతల పై సమరభేరి మోగించిన వాడు బుద్ధుడు అనీ కొనియాడారు. ఈ కార్యక్రమాలలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రాజశేఖర్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి చైతన్య రెడ్డి, ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కార్తీక్, ఐద్వా మండల అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, సీపీఐ(ఎం) నాయకులు జగన్, డివైఎఫ్ఐ నాయకులు నగేష్ సతీష్ కుమార్, లక్ష్మణ్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కాళికాదేవి ఆలయంలో బుద్ధ పౌర్ణమి వేడుకలు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

బుద్ధ పౌర్ణమి సందర్భంగా బాలానగర్, శోభన కాలనీ, రోడ్ నెం.2 లో గల శ్రీ కాళికాదేవి ఆలయంలో కాపు సేవా సమితి అధ్యక్షులు దొండపాటి సూర్య నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, భోగాది వెంకటేశ్వరరావు, కొల్లా శంకర్, కలిగినిడి ప్రసాద్, అడబాల షణ్ముఖ్, మారుతి, పులగం సుబ్బు, సేవా సమితి సభ్యులు పి.ఎస్.రావు తదితరులు పాల్గొన్నారు.

'చెత్తను స్వచ్ఛ ఆటోలో వేయాలి'



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

చెత్త హాని కలిగించే పాయింట్ల (జీవీపీ) నుంచి ఉత్పన్నమయ్యే వివిధ ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని, పారిశుద్ధ్య ప్రమాణాలను పెంపొందించడా నికి ...కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ పరిధిలోని శానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆర్పీలతో గురువారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో ఒక్క జీవీపీ పాయింట్ లేకుండా శానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్స్, ఆర్పీలు, పొదుపు సంఘం సభ్యులు ఇంటింటికి వెళ్లి చెత్తను స్వచ్ఛ ఆటోలో వేయాలి... బయట ప్రాంతాలలో వేయకుండా ప్రజల్లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వి.నర్సింహ డిప్యూటీ కమిషనర్, డాక్టర్ భార్గవ నారాయణ, ఏఎంఓహెచ్, హిమబిందు డిప్యూటీ ప్రాజెక్టు అధికారి తదితరులు పాల్గొన్నారు.

కార్మికురాలిపై ఎస్ఎఫ్ఏ లైంగిక వేధింపులు

- బయటకొచ్చిన వీడియోలు
- జీహెచ్ఎంసీ కమిషనర్ ఆగ్రహం
- విధుల నుంచి తొలగింపు





నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ పరిధిలోని గాజులరామారం 25 సర్కిల్ పరిధిలో మున్సిపల్ శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్ (ఎస్ఎఫ్ఏ)గా విధులు నిర్వహిస్తున్న కిషన్ అనే కామాంధుడు తన కింద పని చేసే ఓ పారిశుద్ధ్య కార్మికురాలిపై కన్నేసాడు. ఆమెను ఎలాగైనా శారీరకంగా అనుభవించాలనుకున్న కామాంధుడు తన అధికారాన్ని ఉపయోగించుకున్నాడు. తాను చెప్పినట్టు వినాలని హుకూం జారీ చేశాడు. లేదంటే విధి నిర్వహణలో ఇబ్బందులు పెట్టడం మొదలు పెట్టాడు. దీంతో మానసిక వేదనకు గురైన బాధితురాలు అధికారి వేధింపులకు తట్టుకోలేక ఎవరికి చెప్పలేక నరక యాతన అనుభవించింది. కార్మికురాలు అతని చెరలో పడక తప్పలేదు. రోజూ విధులకు వచ్చే ఆమెను.. ఓ గదిలోకి తీసుకు వెళ్లి, కిషన్ లైంగిక వేధింపులకు గురి చేస్తూ, అంతటితో ఆగకుండా తన దాష్టీకాన్ని తన ఫోన్‌లో వీడియోలు తీసుకుని అవి చూసుకుంటూ నేత్రానందం పొందాడు.

ఎలా బయటకు వచ్చాయో తెలియదు కానీ.. కిషన్ వీడియోలు బయటకు వచ్చాయి. పారిశుధ్య కార్మికురాలిపై చేస్తున్న లైంగిక వేధింపుల వీడియోలు తోటి కార్మికుల చేతుల్లోకి వెళ్లాయి. వాటిని చూసిన తోటి కార్మికులు ఉద్యోగిని ప్రశ్నించటంతో.. ఎవరికి చెప్పవద్దంటూ ... కాళ్లావేళ్లా పడి వారికీ ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున దాదాపు 14 మందికి డబ్బులు ఇచ్చి కిషన్ వారి నోర్లు మూయిం చడానికి ప్రయత్నం చేశాడు. ప్రస్తుతం ఈ లైంగిక వేధింపుల వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కాగా.. అతడిపై కఠిన చర్యలు తీసుకోవాలని కార్మికులు డిమాండ్ చేశారు.

ఘటనపై జీహెచ్ఎంసీ కమిషనర్ ఆగ్రహం

కూకట్‌పల్లి జోన్ గాజులరామారం సర్కిల్ లో మహిళ శానిటేషన్ వర్కర్ పై లైంగిక వేధింపుల వార్తల పై జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటన పై పూర్తి వివరాలు సేకరించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు క్షేత్ర స్థాయిలో జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్, మెడిక ల్ ఆఫీసర్‌లతో విచారణ జరిపించారు వారు నివేదిక అందించడంతో కఠినమైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. దాంతో శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్‌లు పి.కిషన్, సిహెచ్. ప్రణయ్ లను విధుల నుంచి జోనల్ కమిషనర్ తొలగించారు. పని ప్రదేశంలో లైంగిక వేధింపులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు.

7వ నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ 58వ వర్ధంతి



నవతెలంగాన-సిటీబ్యూరో

7వ నిజాం 58వ వర్ధంతి సందర్భంగా, అసఫ్ జాహీ వంశానికి చెందిన రాజ వంశస్థుడు, 9వ నిజాం అయిన మీర్ ఉస్మాన్ అలీ ఖాన్, ఎన్ బి. రౌనక్ యార్ ఖాన్, రాజ నిజాం కుటుంబానికి చెందిన ప్రముఖులు, సర్టిఫికేట్ పొందిన సభ్యులతో కలిసి, కింగ్ కోటిలోని మస్జిద్-ఎ-జూడీలోని 7వ నిజాం విశ్రాంతి స్థలంలో ఈ ప్రత్యేక దినాన్ని స్మరించుకున్నారు. "మీర్ ఉస్మాన్ అలీఖాన్ సేవలను ఇప్పటికీ అన్ని మతాల ప్రజలు ప్రేమగా స్మరించుకుంటున్నారు. వివిధ మతాలకు చెందిన ప్రజలు రోజంతా వచ్చి నివాళులు అర్పించడంతో ఇది ఈ రోజు స్పష్టంగా కనిపిస్తుంది" అని ఎన్ బి. పేర్కొంది. హాజరైన వారిలో నవాబ్ రౌనక్ యార్ ఖాన్, వివిధ ప్రముఖ కుటుంబ సభ్యులు, 1 నుంచి 7వ నిజాంల ప్రత్యక్ష వారసులు, వారి ఉనికి గంభీరతను పెంచింది. అదనంగా రౌనక్ యార్ ఖాన్, హెచ్ ఈ హెచ్ నిజాం అవ్కాఫ్ 'వాస్తవ' 'ముతవల్లి'గా సేవ చేయడంలో తన కుటుంబం, సమాజ ప్రయోజనాలకు సేవ చేయాలనే ఆకాంక్షతో, మసీదులు, అషూర్ఖానాలతో సహా తన ఆధ్వర్యంలోని సంస్థల రోజువారీ కార్యకలాపా లను నిశితంగా పర్యవేక్షించే ప్రణాళికలను ప్రకటించారు. స్మశాన వాటికలు, అసఫ్ జాహీ నిజాంల 3వ శతాబ్ది గుర్తుగా. అవ్కాఫ్ కమిటీలోని అనధికార వ్యక్తుల సమస్యలను పరిష్కరించేందుకు కుటుంబ సభ్యులతో కలిసి తెలంగాణ ముఖ్యమంత్రి, ప్రభుత్వ అధికారులను కూడా కలవాలని ఆయన యోచిస్తున్నారు.

25, 26న ఉప్పల్ శిల్పరామంలో తెలంగాణ ఎడ్యుకేషన్ ఫెయిర్

- పాల్గొననున్న అనేక కాలేజీలు, యూనివర్సిటీలు



నవతెలంగాన-సిటీబ్యూరో

తెలంగాణ విద్య సమితి ఆధ్వర్యంలో ఈ నెల 25-26న ఉప్పల్ శిల్పరామంలో జరగనున్న తెలంగాణ ఎడ్యుకేషన్ ఫెయిర్‌కి ముఖ్య అతిథిగా పాల్గొనవలసిం దిగా రాష్ట్ర ముఖ్య సలహాదారులు వేం.నరేందర్ రెడ్డిని కలిసి ఆహ్వానించటం అందించారు. దానికి వారు సుముఖతా వ్యక్తం చేసారని తెలంగాణ విద్య సమితి అధ్యక్షులు పెండెం తారక్ గౌడ్ హర్షం వ్యక్తం చేసారు. ఈ సమ్మేళననికి ఐఏఎస్ శరత్ నాయక్, తెలంగాణ పబ్లిక్ ప్రసిక్యూటీర్ పల్లె నాగేశ్వరావు పాల్గొనున్నారు. ఈ సమ్మేళనంలో మన రాష్ట్రముతో వివిధ రాష్ట్రల కళాశా లలు, యూనివర్సిటీలు కెరీర్ గైడెన్స్ నిపుణులు కావున విద్యార్థి విద్యార్థిలు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని అవకాశంన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో కెరీర్ అశోక్, ఉపాధ్యక్షులు రమేష్ నాయుడు, పాల్గొన్నారు. ప్రవేశం ఉచితం..

పది ఎకరాల ప్రభుత్వ స్థలాలు మాయం

- ఆకుల సతీష్

నవతెలంగాణ-దుండిగల్



కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ సర్వే నెంబర్లలో ప్రభుత్వ భూములు పది ఎకరాల స్థలాలలో కబ్జాలు కావడానికి కేవలం ప్రజా ప్రతినిధుల అధికారుల ప్రమేయంతోనే జరుగుతున్నాయని బీజేపీ నాయకులు ఆకుల సతీష్ అన్నారు. ఇప్పటికైనా ఎలాంటి అనుమతి ఎలాంటి అనుమతులు లేని స్థలాలను కాపాడి ప్రజా ప్రయోజనాలకు వినియోగించాలని ఆకుల సతీష్ తెలి పారు. ఈ మేరకు బాచుపల్లి తాసిల్దార్ కార్యాలయంలో గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సర్వేనెంబర్ 346 లో గల 6ఎకరాల స్థలంలో ఏడాది కాలంగా ఇప్పటికీ ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు చేపట్టి, అమాయక ప్రజలకు రూ.15 లక్షలు మొదలు రూ.20 లక్షల వరకు ప్లాట్లుగా అమ్మకాలు కొనసాగిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని తెలిపారు. అలాగే సర్వే నెంబర్ 336 లో గల ప్రభుత్వ స్థలాలు ఇటీవల కొంతకాలంగా కొందరు వ్యక్తులు అధికారులను రాజకీయ పలుకుబడితో ప్రలోభాలతో వారిని వారి కనుసన్నల్లో అనేక రూములు నిర్మిస్తూ ప్లాట్ల అమ్మకాలు కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారులు బాధ్యతతో వ్యవహరించవలసిన వారు సైతం ప్రలోభాలకు లొంగి యదేచ్ఛగా కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలపై చోద్యం చూస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు అనుమతులు లేకుండా నిర్మిస్తున్న కబ్జాలపై చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. అధికారులు తమ తమ బాధ్యతలు గుర్తించి, అక్రమాలకు వత్తాసు పలుకుతున్నట్లయితే భవిష్యత్తులో వారే బాధ్యులు కాగలరని డిమాండ్ చేశారు.

ఇద్దరు వికలాంగులకు ట్రై వెహికిళ్లు అందజేత



నవతెలంగాణ - బంజారాహిల్స్


రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి 60 వ పుట్టినరోజు సందర్భంగా బంజార హిల్స్ రోడ్ నెంబర్ 12 మంత్రుల నివాసంలో గురువారం ఆయనను ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్, నియోజకవర్గ టీపీసీసీ జనరల్ సెక్రటరీ, పి. విజయరెడ్డి, కాంగ్రెస్ ఇన్‌చార్జి ,ధనరాజ్ రాథోడ్, ఖైరతాబాద్ బీసీ సెల్ సత్యనారాయణ, యాదగిరి ముదిరాజ్, బంజారాహిల్స్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నర్సింహ, బల్లురథోడ్ యూత్ ప్రెసిడెంట్ ఖైరతాబాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇద్దరు వికలాంగులకు ట్రై వెహికిళ్ల అందజేశారు.



రోడ్లు భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పుట్టినరోజు సందర్భంగా గురువారం జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మంత్రి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. నవతెలంగాణ - జూబ్లీహిల్స్

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు సర్వం సిద్ధం

- నేటి నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు
- జిల్లాలో 135 పరీక్ష కేంద్రాల ఏర్పాటు
- హాజరుకానున్న 43,689 మంది ఫస్ట్ ఇయర్ , 33,167 మంది సెకండ్ ఇయర్ విద్యార్థులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

నేటి నుంచి ఇంటర్మీ డియట్ అడ్వాన్స్ సప్లిమెం టరీ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. శుక్రవారం నుంచి జూన్ 3వరకు పరీక్షలు జరుగుతాయి. హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలో మొత్తం 135 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలను నిర్వహించనున్నారు. ఇందులో మొదటి సంవత్సరం విద్యార్థులు 43,689, సెకండ్ ఇయర్ విద్యార్థులు 33,167 మంది పరీక్షలకు హాజరుకానున్నారు. ప్రభుత్వం ప్రకటిం చిన షెడ్యూల్ ప్రకారమే ఈ నెల 24 నుంచి జూన్ 3వరకు పరీక్షలు జరపడానికి ఇప్పటికే సంబంధిత అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఫస్ట్ ఇయర్, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సెకండ్ ఇయర్ పరీక్షలు జరుగు తాయి. ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక చీఫ్ సూపరిం టెండెంట్, ఒక డిపార్టుమెంటల్ అధికారిని నియమించారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కన్వీనర్‌గా అయిదుగురు సభ్యులతో కూడిన జిల్లా పరీక్షల కమిటీ, హైపవర్ కమిటీ ఈ పరీక్షల నిర్వహణను పర్యవేక్షించనుంది. మాల్ ప్రాక్టీస్‌ను అరికట్టేందుకు నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, పది సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేశారు.

పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

ఇప్పటికే ఇంటర్ అడ్వాన్సు సప్లిమెంటరీ పరీక్షల నేపథ్యంలో అనేక మార్గదర్శకాలు, సూచనలు ప్రభు త్వం జారీ చేసింది. ఈ నేపథ్యంలో విద్యార్థులు పరీక్ష కేంద్రాలు నిర్ణీత సమయంలో రావాలని కోరింది. ఒక నిమిషం ఆలస్యమైన పరీక్ష కేంద్రాల్లోకి అనుమ తించరు. అదే విధంగా పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. పరీక్ష కేంద్రాల్లో సెల్‌ఫో న్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించరు. పరీక్ష కేంద్రాలున్న పరిసర ప్రాంతాల్లో జీరాక్స్ సెంటర్లు మూసివేయనున్నారు.



చెరువును తలపిస్తోన్న లాలాపేట్ బస్టాండ్

తార్నాక డివిజన్ పరిధిలోని లాలాపెట్ ప్రధాన బస్టాండ్ చిన్నపాటి వర్షం కురిసినా మినీ చెరువును తలపిస్తున్నది. ఇక వర్షం ముగిసి వర్షపు నీరు వెళ్లిన తరువాత బురద బురదగా దర్శనం ఇస్తోంది. దాంతో ప్రయాణికులు బస్టాండ్‌లో నించోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తక్షణమే అధికారులు స్పందించి బస్టాండ్ లో నీరు నిల్వకుండ చర్యలు చేపట్టాలని స్థానికులు, ప్రయాణికులు కోరుతున్నారు.
నవతెలంగాణ-ఓయూ

జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారి కన్నుమూత

నవతెలంగాణ-సిటీబ్యూరో



జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారి, మూసీ రివర్ డెవలప్‌మెంట్ సూపరిండెంట్ ఆఫ్ ఇంజనీర్ వెంకట రమణ కన్నుమూశారు. గత పది రోజులుగా ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన గురువారం ఉదయం పరిస్థితి విషమించి మృతి చెందారు. ఆయన మృతికి జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, ఉన్నతాధికారులు సంతాపం తెలిపారు.



పట్టభద్రుల్లారా కాంగ్రెస్‌ను గెలిపించండి

- టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్

నవతెలంగాణ-ఓయూ

ఈనెల 27న జరగబోయే పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించే బాధ్యత నిరుద్యోగులు తీసుకోవాలని టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ అన్నారు. ఓయూలో నిర్వహించిన ప్రచారం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఆలోచన చేస్తున్నదన్నారు. తెలంగాణలోని అన్ని యూనివర్సిటీలకు నియామకాలు నిధులు , యూనివర్సిటీల అభివద్ధి కోసం పాటుపడుతుం దన్నారు. బీఆర్ఎస్, బీజేపీలు నిరుద్యోగ వ్యతిరేక పార్టీలు అని అన్నారు. చన గాని దయాకర్ నిరుద్యోగుల తో మాట్లాడారు. ఎన్ఎస్‌యూఐ ఓయూ అధ్యక్షుడు మెడ శ్రీనివాస్,సుమన్ గౌడ్, క్రాంతి, మోతీలాల్ నాయిక్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

మీరు సరైన తూకం ఆయిల్ కొంటున్నారా?

- ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ సరికొత్త ప్రచారం

నవతెలంగాణ- జూబ్లీహిల్స్



ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి ఒక్క లీటర్ సన్‌ఫ్లవర్ ఆయిల్ ప్యాకెట్ 910 మిల్లీ లీటర్ల నూనె కలిగి ఉండాలి. అయితే మార్కెట్‌లో కొన్ని కంపెనీలు చేస్తున్న మోసాలపై ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్ యాజమాన్యం 'మీరు సరైన తూకం ఆయిల్ కొంటున్నారా?' అంటూ సరికొత్త ప్రచారానికి శ్రీకారం చుట్టా రు. ఈ సందర్భంగా ఫ్రీడమ్ ఆయిల్ జెమినీ ఎడిబుల్స్ పీఏటీఈఎస్ ఇండి యా సేల్స్ అండ్ మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి ఆయి ల్ వినియోగదారు లు మోసపోకుండా కొన్ని సూచనలు తెలిపారు. కొన్ని ఆయి ల్ కంపెనీలు ఒక లీటర్ ప్యాకెట్లను ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తక్కువ పరిమాణంతో విక్రయిస్తున్నాయని తెలిపారు. ఇలాంటి మోసపూరిత ఆయిల్ కంపెనీల పట్ల జాగ్రత్తగా ఉండి, లీటర్ ప్యాకెట్లను కొన్నప్పుడు తూకం వేయిం చుకొని తీసుకోవాలని సూచించారు. మార్కెట్‌లో ఫ్రీడమ్ ఆయిల్ ప్యాకెట్లు 910 మిల్లీ లీటర్ల నూనె ఉంటుందని వినియోగదారులకు హామీ ఇచ్చారు.

సామాన్య జనులకు అందుబాటు ధరలలో ఐక్యూ Z9X

నవతెలంగాణ-బంజారా హిల్స్



అధిక పనితీరు గల స్మార్ట్ ఫోన్ బ్రాండ్ ఐక్యూ జెడ్9ఎక్స్‌ను సంస్థ సీఈఓ నిపున్ మర్య, సీనియర్ ప్రోడక్ట్ మేనేజర్ శంకర్ సింగ్ చౌహన్‌లు గురువారం హైదరాబాద్ బంజారా హిల్స్ తాజ్ డెక్కన్‌లో ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో వద్ధిని పటిష్టం చేస్తూ సామాన్యులకు అందుబాటు ధరల్లోనే ఐక్యూ బ్రాండ్ ఫోన్లను అందించే లక్ష్యంతో ఉన్నామన్నారు. సరికొత్త ఫుల్ డే,ఫుల్లీ లోడ్ చేయబడిన స్మార్ట్ ఫోన్ రాష్ట్రంలో బ్రాండ్ అమ్మకాలలో ముందు వరసలో ఉంటూ సంవత్సరానికి 35 శాతం వాల్యూమ్ వద్ధిని సాధించిందన్నారు. విభిన్న ధరలలో నూతన ఆవిష్కరణలకు ఈ బ్రాండ్ పేరుగాంచిందన్నారు. నియో,ఫ్లాగ్‌షిప్ సిరీస్‌లను స్వీకరించడంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అత్యధిక వద్ధిని సాధించాయని చెప్పారు. తెలుగు రాష్ట్రాలలో వినియోగదారులు చూపుతున్న స్పందన, ఉత్సాహానికి కతజ్ఞతలు తెలిపారు.

అన్ని రకాల ఫోన్ల ధరలు..

12,999 (Effective Price - INR 11,999), 4GB+128GB, INR 14,499 (Effective Price - INR 12,999), 6GB+128GB, and INR 15,999 (Effective Price- INR 14,499) 8GB+128GB. 6000mAh బ్యాటరీతో అత్యంత సన్నని స్మార్ట్ ఫోన్ (7.99 మిమీ). ఒకే ఛార్జ్‌తో నేరుగా రెండు రోజులు ఉంటుందనీ వివరించారు.

సెల్ ఫోన్‌లకు స్క్రీన్ గార్డ్‌లు వేయిస్తారు
తలకు హెల్మెట్ మాత్రం ధరించరు



- ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ బేగంపేట ఏసీపీ శంకర్ రాజ్

నవతెలంగాణ- బేగంపేట

"మేము హెల్మెట్ దరిస్తున్నాం, మీరు తప్పకుండ ధరించండి, హెల్మెట్ వస్తువు కాదు ప్రాణాన్ని కాపాడే ఆయు ధం అని ట్రాఫిక్ ట్రెనింగ్ ఇన్స్టిట్యూట్, బేగంపేట ఏసీపీ జి శంకర్ రాజు అన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవచ్చు అని అన్నారు. గురువారం వారి సిబ్బంధి అధ్వర్యంలో టీటీఐ బేగంపేట ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, వారి పిల్లలకు ఉచితంగా హెల్మెట్ పంపిణీ కార్యక్ర మం నిర్వహించారు. అలాగే వారి సిబ్బందికి రోడ్డు ప్రమా దాల నివారణ అనే అంశంపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనం వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. సెల్ ఫోన్ పగలకుండ స్క్రీన్ గార్డ్, పౌచ్‌లు వేయిస్తాం కానీ బైక్ నడిపేటప్పుడు మాత్రం తల పగలకుండ హెల్మెట్ ధరించం అన్నారు. సెల్ ఫోన్ కు ఉన్నా విలువ కూడా మన తలలకు లేదా అని ఆయన ప్రశ్నించారు. హెల్మెట్ లేకుండా బైక్ నడిపి ఏదైనా ప్రమాదం జరిగితే జీవిత బీమా క్లెయిమ్ రాదన్నారు. హెల్మెట్ లేని ప్రయాణం నేరమని, ద్విచక్ర వాహనంపై ట్రిపుల్ రైడింగ్ చేస్తే రూ. 1,200 వరకు జరిమానా విధిస్తారని, మూడు నెలలు లైసెన్స్ సస్పెండ్ అవుతుందని తెలిపారు. వేగం థ్రిల్ ఇస్తుంది కానీ అది జీవితాన్ని చంపుతుందన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా పబ్లిక్ రోడ్లపై ఎవరూ వాహనం నడపకూడదని, అలా నడిపినచో రూ5000 వరకు చలాన్, మూడు నెలల జైలు శిక్షను కూడా విధిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఐసీఐసీఐ లాంబార్డ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ వారు, ట్రాక్స్ ఎస్ సొసైటీ రోడ్ సేఫ్టీ వారి సహకారంతో ట్రాఫిక్ సిబ్బంది, వారి పిల్లలకు హెల్మెట్స్ ఉచితంగా పంపిణీ చేశారు.

ముజీబ్‌ను
టీఎన్జీవోస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించాలి



- రాష్ట్ర అధ్యక్షుడికి జిల్లాలోని అన్ని యూనిట్ల ఉద్యోగుల వినతి

నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేనిని(ముజీబ్) కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శిగా నియమించాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్‌ను హైదరాబాద్ జిల్లాలోని అన్ని యూనిట్ల ఉద్యోగులు విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులతో పాటు పేదల కోసం ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేస్తున్న ముజీబ్ అభ్యర్థిత్వాన్ని పరిగణనలోకి తీసుకోవాలని వారు ముక్తకం ఠంతో అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా సహాధ్యక్షులు, విద్యాశాఖ విభాగం అధ్యక్షులు కె.ఆర్. రాజ్‌కుమార్, సెక్రటరీ ఎం.భాస్కర్, అసోసియేట్ అధ్యక్షులు వి.డేవిడ్, కోశాధికారి ప్రేమ్ కుమార్, ఉపాధ్యక్షులు బి.రవి, జెటి.కార్యదర్శి ముక్తాధర్, ప్రచార కార్యదర్శి ఎంవై రవి, ఈసీ మెంబర్లు ప్రియదేవ్ ఠాకూర్, ముజాహిద్ అలీతో పాటు యూనిట్ కార్యవర్గ సభ్యులతో కలిసి ముజీబ్‌ని శాలు వాతో సత్కారించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విక్రమ్ కుమార్, కోశాధికారి బాల్‌రాజ్, ఉపాధ్యక్షులు ఒమర్ ఖాన్, కె.శ్రీనివాస్, ఈ.నరేష్ కుమార్, జెటి.సె.ఖలీద్ అహ్మద్, ముజీబ్, సుజాత, గీత, ప్రచార విభాగం వైదిక్ శాస్త్ర, ఆర్గ్.సె. హరిబాబు, ఈసీ మెంబర్లు బి.శంకర్, శ్రీధర్, ముఖీద్, సలహాదారు వెంకట్ రెడ్డి, జానకి, పీఆర్వో జహంగీర్, ఏపీఆర్వో వహీద్, మాజీ సెక్రటరీ ప్రభాకర్, దేవేందర్, వెంకటేష్, మాజీ జాయింట్ సీసీ సత్యనా రాయణ, ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ కుతుబుద్దీన్‌తో పాటు అన్ని విభాగాలతో నాయకులతో పాటు స్కూల్ ఎడ్యుకేషన్ యూనిట్ ప్రాథమిక సభ్యులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

'అన్నమయ్య పద సేవా పరాయణుడు వెంకట్'



నవతెలంగాణ-కల్చరల్

అన్నమయ్య పదాలకు సరితూగు వ్యాఖ్యానం తో సంకీర్తనల సంపుటిలు తెస్తున్న వెంకట్ అన్నమయ్య పద సేవా పరాయణుడు అని సివిల్ సర్వీస్ విశ్రాంత ఉన్నతాధికారి డాక్టర్ కె వి రమణ ప్రశంసించారు. రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై శ్రీ రామ సాంస్కృతిక సేవా సంస్థ నిర్వహణలో వెంకట్ గరికపాటి తాళ్ళపాక పెద తిరుమ లయ్య రచించిన కీర్తనలకు వ్యాఖ్యానం చేసిన మాధవ పద మయూఖ సంపుటి, అన్నమయ్య ఆంజనేయ స్వామి పై రచించిన సంకీర్తనల వ్యాఖ్యానం సమీరి సంకీర్తనల సమీరం సంపుటి ఆవిష్కరణ సభ జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ రమణ సంపుటిలు ఆవిష్కరించి మాట్లాడారు. వెంకట్ బ్యాంక్ అధికారిగా ఉన్నత స్థాయి లో ఉండి సమయాన్ని వెచ్చించి అన్నమయ్య కీర్తన ల కు వ్యాఖ్యానం సముచిత రీతిలో చేసి, సామాన్యులకు సైతం అర్థమయ్యేలా చేస్తూ 20 సంపుటులు వెలువరించిన వైఖ్యాన శిరోమణి అన్నారు.

అధ్యక్షత వహించిన సాహితీవేత్త సుధామ మాట్లాడుతూ అన్నమయ్య వెంకట్ లో ఆవహిం చారని పేర్కొన్నారు. భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్ మామిడి హరికృష్ణ మాట్లాడుతూ గణాంక శాఖ కు చెందిన బ్యాంక్ ఉద్యోగిగా ఉన్న వెంకట్ ను అన్నమయ్య ప్రభావితం చేశారన్నారు. గొప్ప ఇంట్రప్రేటర్ వెంకట్ అని అభినందించారు. స్టేట్ బ్యాంక్ స్టాఫ్ కాలేజీ డైరెక్టర్ ప్రకాష్ చంద్ర బరర్ మాట్లాడుతూ వెంకట్ తమ బ్యాంక్ కు గర్వ కారణం అన్నారు. సంస్థ స్థాపకుడు చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు. గాయని సురేఖ వ్యాఖ్యానం సందర్భోచితంగా ఉంది. కార్యక్రమానికి తొలుత రామాచారి శిష్య బృందం వెంకట్ వ్యాఖ్యానంలో రామాంజనేయ రమ్య గీతిక పేరిట అన్నమయ్య కీర్తనలు మధురం గా గానం చేశారు

తెలంగాణలో ప్రమాదంలో స్మార్ట్ కార్డుల భద్రత



- నాసిరకం చైనీస్ చిప్‌లతో జాతీయ భద్రతకు ముప్పు
- రాహత్ చైర్మెన్ డాక్టర్ కమల్ సోయి
- తెలంగాణ రవాణా శాఖ మంత్రికి ఫిర్యాదు

నవతెలంగాణ-బంజారాహిల్స్

తెలంగాణలో సరఫరా చేస్తున్న స్మార్ట్ కార్డుల భద్రత ప్రమాదంలో ఉందని రాహత్ చైర్మెన్ డాక్టర్ కమల్ సోయి ఆందోళన వ్యక్తం చేశారు. కలర్‌ప్లాస్ట్ ఇండియా ప్రయివేటు లిమిటెడ్ సరఫరా చేస్తున్న స్మార్ట్ కార్డులపై ఆందోళన వ్యక్తం చేస్తూ రాహత్ కు పేరు లేని విజిల్ బ్లోయర్స్ లేఖ రాసినట్టు తెలిసింది. మే 8వ తేదీ నాటి ఈమెయిల్ కాపీ ఆధారంగా తెలంగాణ రవాణా శాఖ మంత్రికి ఫిర్యాదు చేసినట్టు కమల్ తెలిపారు. గురువారం సోమాజిగూడలోని మెర్క్యురీ హోటల్లో మీడియా సమావేశంలో ఆయన మాట్లా డుతూ... స్మార్ట్ కార్డ్ ఆపరేటింగ్ సిస్టమ్స్ ఫర్ ట్రాన్స్‌పోర్ట్ అప్లికేషన్స్ (ఎస్సీఓఎస్టీఏ) ప్రమాణాలకు అనుగుణంగా ఉందని ధ్రువీకరించడానికి, స్మార్ట్ కార్డ్ బ్యాచ్‌లపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్డులు సర ఫరా చేస్తున్న విక్రేతపై జరిమానా విధించాలన్నారు. బ్లాక్ లిస్ట్‌లో పెట్టడంతో పాటు కఠినమైన చర్యలు తీసుకోవా లన్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఉల్లంఘనలను నివారిం చడానికి వ్యవస్థాగత మార్పులు చేయాలన్నారు. పౌరుల డేటాను సురక్షితంగా భద్రపరచాలన్నారు. జాతీయ భద్రత కు భరోసా ఇస్తూ కఠినమైన నియంత్రణ, పర్యవేక్షణ తప్పని సరన్నారు. ప్రభుత్వ ఒప్పందాలు, సరఫరా గొలుసులో విధాన రూపకల్పన చేయాల న్నారు. ఈ స్మార్ట్ కార్డుల విషయంలో నిబంధనలను నిర్ణయించడంలో పరిశోధనలు, తదుపరి చర్యలకు ఉపక్రమించాలన్నారు. రవాణా శాఖ ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు వేగవంతమైన, నిర్ణయాత్మక చర్యలు తీసుకుం టుందని ఆశిస్తున్నానని తెలిపారు. పరిష్కారానికి చర్యలు తీసుకోకపోతే, ప్రజా సంక్షేమం దృష్ట్యా న్యాయస్థానాన్ని ఆశ్రయించనున్నట్టు ఆయన చెప్పారు.

అనుమతి లేని నిర్మాణం కూల్చివేత



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

వెంగళరావు నగర్ డివిజన్ లోని ప్రభుత్వ పాఠశాల సమీపంలో జీ ప్లస్ త్రీ కి అనుమతి తీసుకొని, నాలుగవ అం తస్తు నిర్మిస్తుండగా ఎన్నికల ముందు నోటీసులు ఇచ్చి పని నిలిపివేశారు. అయితే ఎన్నికల సమయంలో రెండు నెలలు అధికారులు బిజీగా ఉండగా ఇంటి యజమాని అనుమతి లేకుండా నాలుగో అంతస్తు స్లాబ్ వేసి రూములు ఏర్పాటు చేసి నిర్మాణాన్ని పూర్తి చేశారు. విషయం తెలుసుకున్న జీహెచ్‌ఎంసీ సర్కిల్ 19 టౌన్ ప్లానింగ్ అధికారులు, శేర్లింగంపల్లి అధికారులు కలిసి గురువారం అక్రమంగా నిర్మించిన నాలుగవ అంతస్తు స్లాబును గ్యాస్ కట్టర్లతో కట్ చేశారు. ఈ సందర్భంగా సర్కిల్ 19 అసిస్టెంట్ సిటీ ప్లానర్ రాణి మాట్లాడుతూ ఎవరైనా సరే అనుమతి తీసుకొని ఇంటి నిర్మాణాలు చేపట్టాలని, తెలిపారు. అనుమతికి అర్జీలు పెట్టుకుంటే పరిశీలించి తప్పకుండా అనుమతిస్తామని, చాలామంది అనుమతి తీసుకోకుండా ఇండ్లు నిర్మించి కూల్చిన తర్వాత నష్టపోతున్నారని చెప్పారు. అలా నష్టపోకుండా ముందుగా అనుమతి తీసుకొని జీహెచ్‌ఎంసీ నియమ, నిబంధనలకు అనుకూలంగా ఇండ్లు నిర్మించుకోవాలని కోరారు.

పీవీఎన్ వెటర్నరీ యూనివర్సిటీ యూనిట్ ఆధ్వర్యంలో ముజీబ్‌కు సన్మానం



నవతెలంగాణ-సిటీబ్యూరో

పీవీ నరసింహారావు వెటర్నరీ యూనివర్సిటీ అధ్యక్షులు మొహమ్మద్ షర్ఫుద్దీన్ ఆధ్వర్యంలో గురువారం టీఎన్జీవో యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్)ని కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శిగా పోటీ చేస్తున్న సందర్భంగా సన్మానించారు. సన్మానించిన వారిలో పీవీ నరసింహారావు వెటర్నరీ యూని వర్సిటీ ప్రధాన కార్యదర్శి ఆర్.సుదర్శన్, అసోసియేట్ అధ్యక్షులు జి. ఆంజనేయులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ టి.నర సింహ, ఉపాధ్యక్షులు మధుసూదన్, కార్యవర్గ సభ్యులు టి.రాజ్ కుమార్, మహేష్ ఉన్నారు. ఈ సందర్భంగా అధ్య క్షులు షర్ఫుద్దీన్ మాట్లాడుతూ కేంద్ర సంఘం నాయకులు మారం జగదీశ్వర్‌పై తమకు పూర్తి నమ్మకం ఉందని, డాక్టర్ ముజీబ్ చేస్తున్న సేవలను గుర్తించి ప్రధాన కార్యదర్శిగా నియమించాలని కోరారు.

కళకళలాడుతున్న ఓయూ స్విమ్మింగ్ పూల్



ఓయూలో గల స్విమ్మింగ్ పూల్‌ను ఇటీవలే ప్రారంభించిన విషయం తెలిసిందే. స్విమ్మింగ్ పూల్ లో మొత్తం 479 మంది ఇక్కడ ఈత కొడుతున్నట్టు డెరైక్టర్ ప్రో.రాజేష్ కుమార్ చెప్పారు. విద్యార్థులు , ఉద్యోగులు , ప్రొఫెసర్లు నిబంధనలకు లోబడి పూల్‌కు రావాలని కోరారు. అన్ని రక్షణ చర్యలు చేపట్టామన్నారు.
నవతెలంగాణ-ఓయూ

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
శుక్రవారం | మే 24, 2024 | www.navatelangana.com

పహాడి షరీఫ్‌లో ఇద్దరు మహిళలు అదృశ్యం..

నవతెలంగాణ-బడంగ్‌పేట్

ఇద్దరు గృహిణిలు అదృశ్యమైన సంఘటన పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. గురువారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పశ్చిమ గోదావరి జిల్లా పోడూరు మండలం గుమ్మలూరు గ్రామానికి చెందిన లక్ష్మీ శీరీషకు పుట్ట నరేందర్‌తో గత మూడు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. జీవనోపాధి కోసం వచ్చి తుక్కుగూడలో నివాసం ఉంటున్నారు. ఈ నెల 19న ఇంటి నుండి బయటకు వెళ్లి లక్ష్మీ శీరీష తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులను, స్నేహితులను ఆచూకీ కోసం సంప్రదించగా సమాచారం అందలేదు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అదే విధంగా..

మరో ఘటనకు సంబంధించి గురువారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహేశ్వరం మండలం హర్షగూడ గ్రామానికి చెందిన అంబోతు శిరీష గృహిణి. ఈ నెల 22వ తేదీన తన చిన్న కుమారుడిని వెంట తీసుకొని ఇంటి నుండి బయటకు వెళ్లింది. భార్య తిరిగి ఇంటికి రాకపోవడంతో భర్త అతని కుటుంబ సభ్యులను బంధువులను స్నేహితులను ఆచూకీ కోసం సంప్రదించగా సమాచారం అందకపోవడంతో బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.


లక్ష్మీ శీరిష


ఏ.శిరీష

జూన్ 7లోగా ఏకరూప దుస్తుల స్టిచ్చింగ్ పూర్తి కావాలి

- 25 నుంచి యూనిఫామ్స్ కుట్టు పనులు మొదలు పెట్టాలి
- డీపీవో, డిప్యూటీ ఈవో, ఐవోఎస్‌లు సమన్వయంతో ప్రణాళికబద్ధంగా పని చేయాలి : జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి





నవతెలంగాణ-సిటీబ్యూరో

విద్యార్థులకు సంబంధిత పాఠశాలల్లో తీసుకున్న కొలతల ఆధారంగా యూనిఫామ్స్ స్టిచ్చింగ్ జూన్ 7లోగా పూర్తిచేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్లు, డిప్యూటీ ఈవోలు, ఐవోఎస్‌లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ సంక్షేమ జిల్లా అధికారులతో కలిసి వసతి గృహాలు, ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఏకరూప దుస్తుల స్టిచ్చింగ్‌పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పాఠశాల విద్యార్థుల ఏకరూప దుస్తులను కుట్టుటకు స్వయం సహాయక బృందాలకు పని అప్పగించిందన్నారు. జిల్లాలోని 768 పాఠశాల ల్లోని 1,34,476 (63153 బాలురు,71323 బాలికలు) విద్యార్థు లకు కొలతల ఆధారంగా యూనిఫామ్‌ల కుట్టు పని శనివారం (25వ తేదీ) నుంచి మొదలుపెట్టి జూన్ 7లోగా పూర్తిచేయాలని ఆదేశించారు. ప్రతిరోజు టార్గెట్ పెట్టుకోవాలని, కుట్టు పనులను పర్యవేక్షించాలన్నారు. దుస్తుల తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించేలా చూడాలన్నారు. డీప్యూటీ ప్రాజెక్టు అధికారులు, డీప్యూటీ ఐవోఎస్‌లు సమన్వయంతో పనిచేసి సకాలంలో ఏకరూప దుస్తులు తయారయ్యేలా చూడాలన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం రోజే విద్యార్థులకు ఏకరూప దుస్తులను అందించేలా కార్యచరణ ప్రణాళిక రూపొందించుకొని పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మేరకు విద్యార్థులకు పాఠశాలల ప్రారంభం రోజే యూనిఫామ్స్, టెస్ట్ పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ అందించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి ఆర్. రోహిణి, జీహెచ్ఎంసీ యూసీడీ అడిషనల్ కమిషనర్ సి.చంద్రకాంత్ రెడ్డి, జాయింట్ కమిషనర్ ఎస్.వెంకట్ రెడ్డి, డిప్యూటీ ఈవోలు, ఐవోఎస్‌లు, డిప్యూటీ ప్రాజెక్టు ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

అమర్ సింగ్‌పై కిడ్నాప్ కేసు

- అతన్ని ప్రోత్సహించిన కార్పొరేటర్లతో.. పాటు మరికొందరిపై కేసు నమోదు
- అమర్ సింగ్‌ను ఆ మాజీ ఎమ్మెల్యే తప్పుదోవ పట్టిస్తున్నాడని కాంగ్రెస్‌లో చర్చ

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆయన ఓ కార్పొరేటర్.. ఓ మాజీ ఎమ్మెల్యే ప్రోద్భలంతో మేయర్ కుర్చీపై ఆశలు పెంచుకున్నాడు. కౌన్సిల్‌లో మెజారిటీ కార్పొరేటర్ల మద్దతు లేకున్నా అదిరించి, బెదిరించి దొడ్డిదారిన మేయర్ కుర్చీ దక్కించుకోవాలనుకున్నాడు. ఎన్నికల ముందు కాంగ్రెస్ కండువా కప్పుకున్న తన మామ చెప్పిన తప్పుడు సలహాలను తూచా తప్పకుండ పాటించాడు. అందులో భాగంగా ప్రస్తుత మేయర్ తో పాటు అతనికి మద్దతుగా ఉన్న మెజారిటీ కార్పొరేటర్లను కిడ్నప్ చేసే ప్రయత్నం చేశాడు. ఇందులో భాగంగా 20 కార్లలో గుంపులు గుంపులుగా వచ్చిన ప్రైవేటు గూండాలతో ఔటర్ రింగు రోడ్డుపై ఈనెల 19న మేయర్‌ను వెంబడించి భయభ్రాంతులకు గురి చేశాడు. అడ్డుకున్న మేయర్‌తో పాటు ఉన్న కార్పోరేటర్లపై దాడులకు తెగబడ్డాడు. ప్రస్తుత మేయను హత్య చేసైనా మేయర్ కావాల నుకున్నాడు. కానీ అతని ఎత్తుగడ వికటించింది. అతడి మామ విసిరిన బాణం అతన్నే గుచ్చుకుంది. చట్టం తన పని తాను చేసింది. అనైతిక మార్గంలో మేయర్ కావాలనుకున్న ఆ కార్పోరేటర్ కటకటాల వెనక్కి వెళ్లడం ఖాయమైంది. దీంతో ఆయన ఆశలు అడియాషాలు అయ్యాయి.. అంతే కాదు అతడితో పాటు అతన్ని ప్రోత్సహించిన కార్పొరేటర్లపై, నాయకులపై కిడ్నాప్, దాడులు, హత్యాయత్నం కింద కేసులు నమోదు అయ్యాయి.ఆ కార్పోరేటర్ పేరు అమర్ సింగ్. అతను కిడ్నప్ చేయాలనుకున్నది పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డితో పాటు మేయర్ కు మద్దతుగా నిలిచిన కార్పోరేటర్లను. రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో సంచలనం రేకెత్తించిన ఈ ఘటన ఘట్కేసర్ పోలీసు స్టేషన్ పరిధిలో ఈ నెల 19వ తేదీన చోటు చేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే.. రాష్ట్రంలోని అనేక మున్సిపాలిటీలలో అవిశ్వాసం రగడ నడుస్తుంది. అలాగే పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ లోను మేయర్ కుర్చీ కోసం అవిశ్వాసం క్యాంపులు షురూ అయ్యాయి. ఈ క్రమంలోనే తన బలం నిరూపించుకునేందుకు మేయర్ తనపై తానే అవిశ్వాసం పెట్టుకున్నాడు. మేయర్ జక్క వెంకట్ రెడ్డికి వ్యతిరేఖంగా అమర్ సింగ్ మేయర్ పదవీ కోసం పోటీ పడ్డాడు. ఈ క్రమంలోనే జూన్ 5వ తేదీన బలనిరూపణ చేసుకోవాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశాడు.

మితిమీరిన పదవీ కాంక్షతో ..

మితిమీరిన పదవీ కాంక్షతో ఉన్న అమర్ సింగ్ మెజార్టీ కార్పోరేటర్లను తనవైపు తిప్పుకునే ప్రయత్నం చేశాడు. కానీ అమర్ సింగ్ ను విశ్వసించని మెజార్టీ కార్పోరేటర్లు మేయర్ జక్క పక్షాన నిలబడ్డారు. ఇది జీర్ణించుకోలేని అమర్ సింగ్ మామ, అతని అనుచరులు, కొంత మంది కార్పొరేటర్లు ఈ నెల 19వ తేదీన సాయంత్రం 7 గంటల సమయంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డితో పాటు అతనికి మద్దతుగా ఉన్న కార్పొరేటర్లను కిడ్నప్ చేసేందుకు ప్రయత్నం చేశారు. అంతటితో ఆగకుండ ప్రైవేటు గుండాలతో దాడికి తెగబడ్డారు.

కిడ్నప్, దాడి కేసులు నమోదు..

ఔటర్ రింగు రోడ్డుపై అమర్ సింగ్ అండ్ కో చేసిన హంగామాపై జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్లు బీఆర్ఎస్ పార్టీ తరుపున ఘట్కేసర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేసిన పోలీసులు మేయర్ కిడ్నాప్ వ్యవహారంలో అమర్ సింగ్ పాత్రను నిర్ధారించుకున్న తర్వాత ఎఫ్ఐఆర్ లో అమర్ సింగ్ ను ఏ1 నిందితుడిగా చేర్చారు. 13వ డివిజన్ కార్పొరేటర్ భర్త తూంకుంట శ్రీధర్ రెడ్డిని ఏ2గా, 22వ డివిజన్ కార్పోరేటర్ భీంరెడ్డి నవీన్ రెడ్డిని ఏ3గా, 3వ డివిజన్ కార్పోరేటర్ భర్త మాడ్గుల చంద్రారెడ్డిని ఏ4గా, కో అప్షన్ సభ్యులు చిలుముల జగదీశ్వర్ రెడ్డిని ఏ5గా, 26వ డివిజన్ కార్పోరేటర్ భర్త పప్పుల అంజిరెడ్డిని ఏ6గా, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ ను ఏ7గా, కాంగ్రెస్ కార్యకర్త అయిన నర్సింహ్మారెడ్డిని ఏ8గా చేర్చడంతో పాటు మరికొందరిపై ఘట్కేసర్ పోలీసులు కేసు నమోదు చేశారు. వీరిపై 365, 147 ఆర్/డబ్ల్యు 511 ఐపీసీ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఘట్ కేసర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం

- నాడు కలెక్టర్‌కు, నేడు పంచాయతీ అధికారికి ఫిర్యాదు.. అయినా ఆగని నిర్మాణం
- పట్టించుకోని మండల, గ్రామ పంచాయతీ అధికారులు
- నోటీసులతో సరిపెడుతున్న సెక్రటరీ..
- ఆందోళన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు





నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

నిబంధనలకు విరుద్ధంగా గౌరెల్లి గ్రామ రెవెన్యూ సర్వేనెం. 206, 191 లో చేపట్టిన నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలంటూ బీఎస్పీ నాయకులు గ్యార మల్లేష్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్‌కు గురువారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ నాయకులు గ్యార మల్లేష్ మాట్లాడు తూ రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ మెట్ మండలం, గౌరెల్లి గ్రామ రెవెన్యూ సర్వే నెం. 206, 191లలో బలవంత రెడ్డి అనే వ్యక్తి 600 గజాల స్థలంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా నిర్మాణం చేపడుతున్నారన్నారని ఆరోపించారు. గత ఆరు నెలల క్రితం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు ఈవిషయంపై ఫిర్యాదు చేశామని, కానీ ఇప్పటికీ ఈ అక్రమ నిర్మాణంపై గ్రామపంచాయతీ సెక్రెటరీ గాని అందుకు సంబంధించిన మండల అధికారులు కానీ చర్యలు తీసుకోకపోవడంతో మరోసారి రంగారెడ్డి జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్‌కు ఫిర్యాదు చేశామని తెలిపారు. భవన నిర్మాణ దశలోని పంచాయతీ సెక్రెటరీ దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవరిస్తూ కుంటిచాకులు చెబుతూ కాలం గడుపుతూ నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. మండల, గ్రామ పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే అనేక అక్రమ నిర్మాణాలు లే అవుట్లు పుట్టుకొస్తున్నాయని, అలాగే పార్కు స్థలాలు కబ్జాలకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గౌరెల్లి గ్రామంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాల పై గతంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన, కలెక్టర్ ఆదేశాలను బేకాతర్ చేస్తూ గ్రామపంచాయతీ సెక్రటరీ అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్నారని ఆరోపించారు. పైగా ఎలాంటి అనుమానాలకు తాగివ్వకుండా నోటీసులు జారీ జారీచేసి తమ విధులను సరిదిద్దుకుంటున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న పంచాయతీ రాజ్ శాఖ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకొని విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీలో జరిగిన అవకతవకలపై మండల పంచాయతీ అధికారికి దృష్టికి తీసుకెళ్లగా గ్రామ పంచాయతీ రికార్డులను తీసుకెళ్లినప్పటికీ అందుకు సంబంధించిన చర్యలు తీసుకోకపోవడంలో అంతర్యం ఏమిటని అని ప్రశ్నించారు. గ్రామపంచాయతీ పరిధిలో జరి గిన అక్రమ లేఅవుట్ లపై, నిబంధనలకు విరుద్ధంగా జారీ చేసిన ఇంటి నెంబర్లు, అనుమతులు తదితర అంశాలపై విచారణ చేపట్టి అందుకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . లేనియెడల భారీ ఎత్తున వివిధ పార్టీలతో కలిసి బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కొంతమంది స్వార్థ ప్రజాప్రతినిధులు స్థానిక ఎమ్మెల్యే పేరు చెప్పుకుంటూ ఆయన విలువలకు భంగం కలిగే విధంగా వ్యవరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు ఇది చాలా బాధాకరమైన విషయమని ఆందోళన వ్యక్తం చేశారు. ఫిర్యాదు అందజేసిన వారిలో బీఎస్పీ నాయకులు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలను అరికట్టాలి

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

ప్రభుత్వ భూమిలో చేపట్టిన అక్రమ నిర్మాణాలను అరికట్టి భూమిలేని నిరుపేదలకు పంచి ఇవ్వాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తహసీల్దార్ రవీందర్ దత్తుకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు ఏర్పుల నరసింహ, గుండె శివకుమార్ మాట్లాడుతూ అబ్దుల్లాపూర్ మెట్ మండలంలో భూములకు విలువలు పెరగడంతో పట్టా భూములలో ప్రభుత్వ భూములను కలుపుకొని ఆక్రమించుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు . పెద్ద అంబర్‌పేట గ్రామ రెవెన్యూ సర్వేనెం.244లో అక్రమ నిర్మాణాలను నివారించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో భూమి లేని నిరుపేదలకు ఇక్కడ అసైన్ భూమిని కేటాయించారని తెలిపారు. కాలక్రమేన నాటి ప్రభుత్వం పీఓపీ కింద ఇట్టి భూమిని స్వాధీనం చేసుకుందని, తిరిగి ఇట్టి భూమిని అసైన్ దారులకు కేటాయించాలని రెవెన్యూ అధికారులను కోరామని తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE II ADDL, JUNIOR CIVIL JUDGE-CUM-VI ADDL METROPOLITAN MAGISTRATE MEDCHAL MALKAJGIRI COURTS, Uppal AT: L.B.NAGAR O.S.No.190 of 2023

Between:
Canara Bank, JS N Colony Branch Medchal Malkajgiri ...Plaintiff
And
M/s.T.N.M. Enterprises and another ...Defendant

To,
1.M/s.T.N.M.Enterprises, Represented by its Sole Proprietor Sri Thota Shankar S/o.T.Deven Kumar, aged about 29yrs, Occ: Business, R/o H.No.10, Balakrishna Colony, KCR Colony, Ramanthapur, Uppal, R.R.Dist-500012. PH NO: 6305412833.
2.Smt.Thota Nagamani W/o. T.Deven Kumar, aged about 51yrs Occ: Business, R/o.H.No.3-17-10/1/A, Ward No.4, Gandhi Nagar, Uppal, R.R.Dist-500013. PH NO: 9032440522.

Take notice that the above named Plaintiffs have instituted the above suit against you for recovery of Rs.1,52,196/- together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court in person **on the 07th June, 2024, at 10.30 a.m.** In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

//By Order of the Court//
N.Venugopala Rao
Advocate
1-2-234/2/1, plot.no: 2/P Road No:4, SRL Colony Kothapet, hyd

---

DISSOLUTION OF PARTNERSHIP FIRM

Public Notice is hereby given that the Partnership under the name and style of M/s. OLIVE CONSTRUCTIONS (FR NO:411 of 2008) is dissolved by mutual consent with effect form 1st of August 2012

Sd/-
OLIVE CONSTRUCTIONS
Flat No:302, VLN Towers, Balaji Swarnapuri Colony, Mothinagar, Hyderabad

---

IN THE COURT OF THE II ADD DIST JUDGE: AT: SANGA REDDY O. S. No. 80 OF 2021

Between
Mrs L.N. Premila W/o Late L.Narayan Goud ...Plaintiff
And
Mr A.Ramakrishna Goud and others ..Defendants

To,
D7 Mr Atmakur Akash Goud S/o Mr A.Vallab Das, aged 33 years, Occ;Business/o. H NO - 8-2-316/7/A , Road no 14, Banjara Hills , Hyderabad -500034 , Telangana
D8 Mr Hohammed Salian Qureshi, S/o Mohd Kaseem Qureshi, aged 36 years,Occ: Busniess, R/o H.No.1-3-118/2, Khan Street, Zaheerabad, Sanga Reddy Dist -502220
D13 Mr. Syed Mohammed Ali S/o. Mr. Syed Asif Ali, aged 55, Years, Occ:Business R/o. 8-1-523/102, Brindavanam Colony, Tolichowki, Hyderabad

You are hereby informed that the above Plaintiff i.e Mrs L.N. Premila W/o Late L.Narayan Goud has filed the above suit for partition. The said case is posted 12.06.2024 for your appearance. Therefore, you are hereby called upon to appear before the court on 12.06.2024 at 10.30 am either in person or through an advocate, otherwise the matter will be decided ex-party

(By order of court)
G.Thirupathi Reddy
ADVOCATE
Flat No 105, Saiwaroop Apartments, Hyderguda, Hyderabad. 9440550848.

IN THE COURT OF THE HON'BLE I ADDL. JR. CIVIL JUDGE:CUM IX AMM R.R.DIST: KUKATPALLY COURT. E.P.No. 271 OF 2022 IN AA/CF/No. 613 OF 2019

Between:-
M/s.Margadarsi Chit Fund P Limited ...Decree Holder
AND
Mr.P.V.Narsimha Raju & Others., ...Judgment Debtors.

To,
Mr.V.Ramachandra Raju, S/o. V.Surapa Raju, F.No.201, Uma Residency, P.No.49, Image Hospital Line, Madhapur, Kukatpally ...JD.No.03

Please take sale notice that the above E.P. is filed against you for recovery of Rs.29,74,256/- (Rupees Twenty Nine Lakhs Seventy Four Thousand Two Hundred Fifty Six Only) and the same posted to: 22.07.2024 for your appearance in the court at 10.30 a.m. If you fail to attend the court on that day the matter will be heard and decided exparte.

// BY ORDER OF THE COURT //
J.SHALINI,
ADVOCATE FOR DHR,
Flat No.309, VIII Block, Prajay City Apts., Miyapur, R.R.Dist.

IN THE COURT OF THE HON'BLE II ADDL., JUNIOR CIVIL JUDGE-CUM-VI ADDL., METROPOLITAN MAGISTRATE, MEDCHAL MALKAJGIRI COURTS, Uppal AT: L.B.NAGAR O.S.No.192 of 2023

Between:
Canara Bank, JS N Colony Branch, Medchal Malkajgiri ...Plaintiff
And
Smt.Kandi Lalitha ...Defendant

To,
Smt.Kandi Lalitha W/o K.Vijender Reddy, aged about 56 yrs, Occ: Business, R/o.H.No.2-86-1, Devi Homes Road, Opp Uppal Bus Depo, Buddanagar, Hyderabad-500092. PH NO: 7995319537.

Take notice that the above named Plaintiffs have instituted the above suit against you for recovery of Rs.6,70,128/- together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court in person **on the 05th June, 2024, at 10.30 a.m.** In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

//By Order of the Court//
N.Venugopala Rao
Advocate
1-2-234/2/1, plot.no: 2/P Road No:4, SRL Colony Kothapet, hyd

---

IN THE COURT OF CHIEF JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD I.A.No.120 of 2024 IN PLC.No.90 of 2017

Between:
H. Nirmala & 2 others ...Petitioners
And
G. Prabhakar Rao & 5 others ...Respondents

To,
1. G. Deepika, D/o, late G. Narendra Babu, 1-1-230/16/F, Viveknagar, Chikkadpally, Hyd-20
2. Smt. Revathi, D/o. late G. Madhusudan Rao, 1-1-230/16/G, Viveknagar, Chikkadpally, Hyd-20
3. Sri. G. Sandeep, S/o. late G. Madhusudan Rao, 1-1-230/16/G, Viveknagar, Chikkadpally, Hyd-20
4. Smt. Pallavi, D/o. late G. Madhusudan Rao, 1-1-230/16/G, Viveknagar, Chikkadpally, Hyd-20
....Respondents No.2,4,5 & 6

Please take notice that the above petitioners have filed the petition to bring the legal representatives of Late G. Narendra babu and Late G. Madhusudhan Rao who are the parties in PLC No.90 of 2017 on record. The above case is posted for your appearance on 06-06-2024 at 10:30 am in person or through an advocate. If you fail to attend before the Hon'ble court on the above said date and time the matter will be decided according to law.

BY ORDER OF THE COURT"
T. Bhagya Raju,
Advocate
Flat no.402, Nirmal Ratna Apts. R.R. District-50, M.No.9440411241

IN THE COURT OF THE HON-BEL ADDL.JUNIOR CIVIL JUDGE –CUM-VII ADDL.MET-ROPOLITAN MAGISTRATE AT: HAYATNAGAR, R.R.DISTRICT. OS.NO.277 OF 2021

Between:
Sri.SMT.Samala shantha kumari w/o. Late samala Vinod kumar and 3 others .... Plaintiff
AND
All Concerned ....Defendant .No.1

Take notice that the above named plaintiff has filed the above Suit vide O.S. No.277 OF 2021 against you (defendant No.1) for seeking declaration of legal heir of Late Sri. Samala Vinod Kumar who died on 14-04-2008. If any person or persons intending to seek any claims or objections, then they may raise their objections in the above suit. The suit stands posted on 07-06-2024 at 10.30 A.M for your appearance in person or through counsel failing which the Hon'ble court may pass orders in accordance with law.

(BY ORDER OF THE COURT)
A. Srikanth,
Advocate,
Off:2-2-73/64/65,Turab Nagar, Amberpet, Hyderabad-500013. Mobile No:8096763412. Counsel for Plaintiff

---

IN THE COURT OF THE HON'BLE XXII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT: HYDERABAD O.S.No.2312 of 2018

Between:
Canara Bank, Ameerpet Branch, Hyderabad ...Plaintiff
AND
Sri.A.Sanjeeva Kumar ...Defendant

To,
Smt.A.Sanjeeva Kumar S/o A.Yellaiah, aged about 30 yrs, R/o Plot No.77, Pragati Nagar, Near Rajeev Gruha Kalpa, Bachpalle, Kukatpally, R.R. Dist-500090.

Take notice that the above named Plaintiffs have instituted the above suit against you for recovery of Rs.2,94,360/- together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court in person **on the 28th June, 2024, at 10.30 am.** In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

//By Order of the Court//
N.Venugopala Rao
Advocate
1-2-234/2/1, plot.no: 2/P Road No:4, SRL Colony Kothapet, hyd

---

IN THE COURT OF THE VI ADDITIONAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT AT : KUKATPALLY. O.S. NO. 102 OF 2024

BETWEEN:
Smt.Kota Hemalatha ...... Plaintiff
AND
G.Keerthana and others ......Defendants

To whom so ever concern ..Defendant No.4

Please take notice that the Plaintiff in the above suit filed for declaration, declaring the Plaintiff and Defendant Nos. 1 and 2 are the legal heirs and successors of Late Santosh Kumar Namala who died on 17.07.2023. The above said case is coming up for your appearance and filing your written statement. If anybody is having any kind of objection for the above said relief to the Plaintiff, can appear and file their objections or written statement before the above said Hon'ble Court on 05.08.2024 at 10.30 A.M. failing which, the matter will be decided as per law.

//BY ORDER OF THE COURT//
M/s. A. Anji Reddy, K. Srinivas Reddy, B. S.Narayana, V. Mallikarjun Goud, Advocates,
Office Address: 6-8/2/302, Sai Priya Harithasa Avenue, Harithapuri Colony, Nadergul, Gurramguda, Hyd-501 510.

IN THE COURT OF THE HON'BLE VII ADDL.JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT: HAYATHANAGAR O.S.NO.1025 OF 2022

Between:
Poojari Rama Rao ...Plaintiff
And
Sri.S.Sudhakar Reddy & others ...Defendants

To:
D-2.Sri.Ramakrishna Vithoba Gude S/o: Late Vithoba Gude Aged about 87 Yrs Occ:Business, R/o:H.No.3-4-218/1, Kachiguda, Hyderabad.
D-3.Sri K.Manoj Reddy S/o: K.Sai Reddy Aged about 56 Yrs Occ: Business, R/o:Dwaraka puram colony, Near High Court colony, Vanasthalipuram, Hyderabad, Ranga Reddy District.

SUMMONS

Take notice that the above named Plaintiff has filed the above suit for Suit for Declaration of Title and for Perpetual Injunction in respect of Suit Schedule of Property against you and others. The above said case stands posted to **18-06-2024 at 10.30 a.m.** before the above said Hon'ble Court for your appearance. If anybody having any objections if any they my file their claims and if th if they fail to appear on the date and time mentioned above either in person or though pleader, the matter will be heard and decided in their absence in accordance with law.

Schedule of Property

All that part and parcel of open Plot No. 170 (Southern Part), admeasuring 211 Square Yards of 176.41 Sq. Mtrs in Survey No. 196 situated at Doctors Colony, Bagh Hayathnagar Village, Hayathnagar Mandal, Ranga Reddy District and bounded by:
North :Plot No. 170 North Part
East: Plot no. 173
South: Plot no.171
West :25 ft. wide road

//BY ORDERS OF THE HONOURABLE COURT//
Sd/-
M/s.S.SHEKHAR REDDY,
Advocates
D.No.3-9-419/1, Saraswathinagar Colony, Mansoorabad, Hyd-74. Cell:7989026886 & 9848092440. Counsel for the Plaintiff.

IN THE COURT OF THE HON-BLE II ADDL DISTRICT JUDGE, RANGAREDDY DISTRICT, AT: L.B. NAGAR O.S.No. 1125 OF 2019

Between:
Smt. AMARAM SHASHIKALA ...Plaintiff
AND
MYADAM LALITHA BAI & 5 Others ..... Defendants

To,
Myadam Venkat Rao S/o. Late Myadam Janardhan Rao, Aged 62 years, Occ: Business, R/o.122, Daisy Block, Serene Colony, Tele com Nagar, Gachibowli, Hyd-32.
Myadam Srinivasa Rao Sa/o. Late Myadam Janardhan Rao, Aged 59 years, Occ: Business, R/o. 25/G2, Main Road, Mega Gayathri Enclave, RTC Colony, Gunrock Road, Tirumalgiri, Hyderabad-15.
Molala Shobha Rani W/o. M. Ashok Kumar, D/o. Late Myadam Janardhan Rao, Aged 65 years, Occ: Household, R/o. Plot No. 34, Road No 2, Balamrai Co-operative Housing Society Mahindra Hills, Secunderabad-500026.
..... Defendant Nos. 2,3 & 6

Sir/Madam,

Please take notice that on behalf of our client Smt. Amaram Shashikala, we have filed a suit being O.S.No.1125 of 2019 on the file of the Hon'ble II Addl District Judge, Rangareddy District at LB Nagar seeking the relief of Partition and other reliefs. The Hon'ble Court ordered notice by way of paper publication in Newspaper and adjourned the case to 05.06.2024. Anybody having objections with regard to the above said Suit may put forth their claim before the above said Hon'ble court by 10.30 AM on 05.06.2024. If objections are not received by then, the suit will be allowed according to law.

(BY ORDER OF THE COURT)
Ch. Balamani,
Advocate
H.No.7-1-613/16, Beside South India Shopping mall, Ameerpet, Hyd-500060. (M): 9866615824

IN THE COURT OF THE HON-BLE II ADDL DISTRICT JUDGE, RANGAREDDY DISTRICT, AT: L.B. NAGAR I.A.No. 2009 OF 2019 IN O.S.No. 1125 OF 2019

Between:
Smt. AMARAM SHASHIKALA ...Petitioner/ Plaintiff
AND
MYADAM LALITHA BAI & 5 Others ..... Respondents/Defendants

To,
Myadam Venkat Rao S/o. Late Myadam Janardhan Rao, Aged 62 years, Occ: Business, R/o. 122, Daisy Block, Serene Colony, Tele com Nagar, Gachibowli, Hyd-32.
Myadam Srinivasa Rao Sa/o. Late Myadam Janardhan Rao, Aged 59 years, Occ: Business, R/o. 25/G2, Main Road, Mega Gayathri Enclave, RTC Colony, Gunrock Road, Tirumalgiri, Hyderabad-15.
Molala Shobha Rani W/o. M. Ashok Kumar, D/o. Late Myadam Janardhan Rao, Aged 65 years, Occ: Household, R/o. Plot No. 34, Road No.2, Balamrai Co-operative Housing Society Mahindra Hills, Secunderabad-500026.
Respondents/Defendant Nos. 2,3 & 6

Sir/Madam,

Please take notice that on behalf of our client Smt. Amaram Shashikala, we have filed an interlocutory application along with the suit being O.S.No.1125 of 2019 on the file of the Hon'ble II Addl District Judge, Rangareddy District at LB Nagar seeking the relief of Partition and other reliefs. The Hon'ble Court ordered notice by way of paper publication in Newspaper and adjourned the case to 05.06.2024. Anybody having objections with regard to the above said Suit may put forth their claim before the above said Hon'ble court by 10.30 AM on 05.06.2024. If objections are not received by then, the suit will be allowed according to law.

(BY ORDER OF THE COURT)
Ch. Balamani,
Advocate
H.No.7-1-613/16, Beside South India Shopping mall, Ameerpet, Hyd-500060. (M): 9866615824

IN THE HON'BLE COURT OF THE PJCJ CUM IV AMM, MALKAJGIRI DISTRICT COURT AT: LB NAGAR O.S.NO.391 OF 2023

Between:
Canara Bank, Uppal Branch, Uppal, ...Plaintiff
And
M/s.MS Super Market ......Defendant

To
M.S.Super Market Represented by its Proprietor Smt.Pathangi Mangamma W/o Shanmukha Rao, Aged about: 48 Yrs, H-No-5-3/3/6/5, Annapurna Colony, Boduppal, M. M. District.

Please take notice, that the Plaintiff herein filed the above said suit for recovery of outstanding loan amount, the said suit is posted to **10.06.2024**, for your appearance any person who has/have to appear in the said Court **by 10-30 A.M.** either in person or through the counsel failing which the matter will be decided in your absence.

//By the Order of the Hon'ble Court PJCJ Cum IV A.M.M. Court, M.M. District, at N.T.R. Nagar.//
B.VISHAL KUMAR SINGH
ADVOCATE
H.No:1-1-482, Plot No: 12. Srinivasa Colony, Monan Nagar, R.R. District-500 035, T.S. Cell 8121774042

కష్టపడితేనే గుర్తింపు : డిపో మేనేజర్ విజయ్



నవతెలంగాణ- హయత్‌నగర్

నేటి సమాజంలో తమ వృత్తిలో కష్టపడితే గుర్తింపు లభిస్తుందని హయత్‌నగర్ 1 డిపో మేనేజర్ జలగం విజయ్ అన్నారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ ప్రవేశపెట్టిన నూతన ఛాలెంజ్ లక్షే లక్ష్యం సాధనలో భాగంగా ఏప్రిల్ నెలలో ఉత్తమ ప్రతిభ కనపరచి అధిక ఆదాయం తెచ్చిన 6 గురు కండక్టర్లు, ఇందన పొదుపు చేసిన ముగ్గురు డ్రైవర్‌లకు శాలువా, ప్రశంసా పత్రం, నగదు పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ మేనేజర్లు విజయకుమారి, శ్యామ్ సుందర్‌లు పాల్గొన్నారు.

ప్రమాద బీమా చెక్కు అందజేత



నవతెలంగాణ - చైతన్యపురి

గాయత్రి బ్యాంకు దిల్‌సుఖ్‌నగర్ శాఖ యొక్క ఖాతాదారులైన కొరుకొండ రామకృష్ణ ప్రమాదవశాత్తు మరణించాడు. మృతుడికి ది గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు యందు గల గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతాపై గల ప్రమాద బీమా సౌకర్యం ద్వారా అతని భార్య కొరుకొండ స్వాతికి లక్ష రూపాయల చెక్కును చైతన్యపురి డివిజన్ కార్పొరేటర్ రంగా నరసింహా గుప్తా గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ జి. లక్ష్మి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూతన నేరన్యాయ చట్టాల మీద శిక్షణ కార్యక్రమం



నూతన నేరన్యాయ చట్టాలు దేశ అంతర్గత భద్రతలో గొప్ప మైలు రాయి

పోలీసు సిబ్బందికి సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలి : సీపీ తరుణ్ జోషి

నవతెలంగాణ - బడంగ్‌పేట్

జూలై 1వ తేది నుంచి భారత ప్రభుత్వ నూతన నేరన్యాయ చట్టాలు-2023 అమలులోకి రానున్న నేపథ్యంలో.. పలు కేసుల దర్యాప్తు, విచారణలో పాటించాల్సిన నూతన విధానాల మీద సంపూర్ణ పరి జ్ఞానం, అవగాహన కల్పిం చేందుకు మహేశ్వరం జోన్ పరిధి లోని లా అండ్ ఆర్డర్ విభాగం ఉన్నతాధికారులు, అన్ని స్థాయిల సిబ్బం దికి ఆర్.సీ.ఐ కేంద్రంలో గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాములు నూతన చట్టాల మీద సిబ్బందికి అవగాహన కల్పించారు. తర్వాత కమిషనర్ తరుణ్ జోషి ఐపీఎస్ మాటా డుతూ భారత ప్రభుత్వ నూతన నేరన్యాయ చట్టాలు-2023 ద్వారా మనదేశం అంతర్గత భద్రతలో నూతన అధ్యాయాన్ని ప్రారంభించ నుందని పేర్కొన్నారు. మనదేశం స్వతంత్రదేశంగా మారిన తర్వాత కూడా వలసపాలన నాటి న్యాయ చట్టాల ప్రకారమే నేరన్యాయ వ్యవస్థ, శాంతి భద్రతల పరిరక్షణ వ్యవస్థ నిర్వహించడం జరుగు తోందని గుర్తు చేశారు. ఇన్నేళ్లలో భారత న్యాయ వ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొందని, అవసరాన్ని బట్టి ప్రజా భద్రత కోసం ఎన్నో చట్టాల రూపకల్పన చేయడం జరిగిందన్నారు. ఇప్పుడు అమలులోకి రానున్న నూతన చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం మనదేశ శాంతిభద్రతల పరిరక్షణలో ఒక మైలురాయని తెలిపారు.

నూతనంగా అమలులోకి రానున్న చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు విధానాలు, విచారణ పద్ధతులలో మార్పు వస్తుందని, ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలు అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. రాచకొండ పరిధిలోని అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది నూతన నేరన్యాయ చట్టాలలోని అంశాల మీద సంపూర్ణ అవగాహన పరిజ్ఞానం కలిగి ఉండాలని సూచించారు. భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియంలకు సంబంధించిన పలు చట్టాల న్యాయశాస్త్ర గ్రంథాలను రాచకొండ కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లకు, డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఇతర పోలీసు విభాగాలకు అందించడం జరిగిందని, ప్రతి ఒక్కరూ పూర్తి శ్రద్ధతో నూతన అంశాలను నేర్చుకోవాలని ఆదేశించారు. ఇంతకాలం పాటిస్తున్న పాత విధానాలలో నూతన చట్టాలకు విరుద్ధమైన వాటిని ఎట్టిపరిస్థితుల్లోనూ పాటించకూడదని, నూతన సెక్షన్ల ప్రకారం మాత్రమే వివిధ రకాల కేసులను నమోదు చేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకూ అమలులో ఉన్న విధానాలను పూర్తిగా నూతన చట్టాలు పూర్తిగా మార్చడం లేదని, ప్రస్తుత సమాజాన్ని, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కేసుల నమోదు తీరు, శిక్షలు, విచారణ పద్ధతులను వేగవంతం చేయడానికి అవసరమైన మేరకు కొన్ని అంశాలను ఈ నూతన నేరన్యాయ చట్టాలలో మార్చడం జరిగిందని తెలిపారు. ప్రతి స్టేషన్‌లోనూ సిబ్బందితో నూతన చట్టాలకు సంబంధించిన అంశాల మీద అంతర్గత శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ నూతన నేరన్యాయచట్టాల మీద జోన్ల వారీగా సమీక్షా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీ మహేశ్వరం సునీత రెడ్డి, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, పోలీస్ సిబ్బంది ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నాలా మరమ్మతుల పనులు పరిశీలన



నవతెలంగాణ-హయత్ నగర్

మన్సూరాబాద్ చౌరస్తా నుండి కామినేని హాస్పటల్ మెయిన్ రోడ్డు మార్గం వినాయక్ నగర్ కాలనీ సమీపంలోని ఆయిల్ మిల్ వద్ద తాగునీటి పైప్ లైన్ లీకేజీ, బ్లాక్ అయిన ప్రధాన నాలా మరమ్మతుల పనులను జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా దాదాపు 300 కాలనీల మురుగునీరు పోయేటటువంటి నాలా చెట్ల మొద్దులు తదితర సామాగ్రితో బ్లాక్ అయిందన్నారు. దీంతో మన్సూరాబాద్ మెయిన్ రోడ్‌పై మురుగునీరు ప్రవహిస్తుండడంతో మరమ్మతులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మరమ్మతుల పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

రోహిత్ దశదిన కర్మలో పల్లె రవికుమార్



నవతెలంగాణ- నాగోల్

గౌడ సంఘం నాయకులు మారగోని శంకర్ గౌడ్ కుమారుడు రోహిత్ గౌడ్ ఇటీవల హార్ట్ ఎటాక్‌తో మృతిచెందారు. నాగోలులోని పీవీఆర్ కన్వెన్షన్‌లో జరిగిన రోహిత్ దశదిన కర్మ కార్యక్రమానికి రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వీరమల్ల రామ్ నర్సింహ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు నీళ్ల లింగ స్వామి గౌడ్, లింగాల హరికృష్ణ గౌడ్ తదితరులు ఉన్నారు.



నవతెలంగాణ -నాగోల్

గౌరవెల్లి గ్రామంలో లక్ష్మీనరసింహా స్వామి వారి వార్షికోత్సవాన్ని గురువారం అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస గుప్తా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

అంబుల్స్ డ్రైవర్స్‌కు ఓ కారు యజమానికి మధ్య ఘర్షణ

నవతెలంగాణ-హయత్ నగర్

ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుందని అంబులెన్స్ డ్రైవర్స్‌కు, ఓ కారు యజమానికి మధ్య గొడవ జరిగిందని ఎల్బీనగర్ ఇన్‌స్పెక్టర్ రామాంజనేయులు అన్నారు. ఇన్‌స్పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 22న కామినేని హాస్పిటల్ ఎదురుగా ఉన్న ఫ్లై ఓవర్ కింద కొంత స్థలాన్ని ప్రయివేటు అంబులెన్స్ డ్రైవర్స్ గత కొంతకాలంగా అంబులెన్స్‌కు అడ్డాగా పెట్టుకున్నారు. దానికి ఎదురుగా న్యూ మల్టీ కార్(సెకండ్ కార్స్ అమ్మకం, కొనుగోలు) ఉంది. ఆ యజమాని రోడ్డుపై తన వాహనం నిలపడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందని, ఆ కార్‌ను తీయాలని అంబులెన్స్ డ్రైవర్స్ కోరారు. దీంతో కారు యజమానికి, అంబులెన్స్ డ్రైవర్స్‌కి మధ్య గొడవ జరిగింది. మాట మాట పెరిగి ఇరుపక్షాల వారు రాళ్లు, కర్రలతో రువ్వుకున్నారు. ఇరుపక్షాల ఫిర్యాదు స్వీకరించి కేస్ నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ వెల్లడించారు.

కోమటిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



నవతెలంగాణ- నాగోల్

రాష్ట్ర రోడ్డు భవనాల, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదినం సందర్భంగా హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్స్‌లో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస గుప్త ఆయన్ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రిని శాలువాతో సన్మానించారు.

నవతెలంగాణ - బడంగ్‌పేట్



రాష్ట్ర రోడ్డు భవనాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం బంజారాహిల్స్‌లోని మినిస్టర్స్ కోటర్స్‌లో బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు ఆయన్ను కలిశారు. తర్వాత పూలమాలలు, శాలువాలతో సన్మానించి, బొకేను అందజేశారు.

గేట్ వాల్స్ మరమ్మతులు చేయకపోవడమే కారణమంటున్న స్థానికులు

తాగునీరు రోడ్డు పాలు..



నవతెలంగాణ - నాగోల్

నాగోల్ డివిజన్ పరిధిలోని బండ్లగూడ చౌరస్తా నుండి జైపూర్ కాలనీ వైపు వెళ్లే రహదారిలో తాగునీటి సరఫరా గేట్ వాల్స్ లీకేజీలవుతూ తాగునీరు రోడ్డుపై ప్రవహిస్తోంది. ఆ నీరంత అక్కడే ఉన్న స్మశాన వాటిక ముందు చేరుతుంది. దానికి తోడు కృషినగర్ నుండి వస్తున్న డ్రయినేజీ నీరు కూడా అక్కడికి వచ్చి చేరడంతో రహదారికి ఇరువైపులా నీరు నిలిచిపోయింది. దీంతో తాగునీరు కలుషితమవుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇలాగే కొనసాగితే ప్రజలు అనారోగ్య బారిన పడుతారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తాగునీరు వృథాగా రోడ్లపై ప్రవహిస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని వాహనదారులు, స్థానికులు మండిపడుతున్నారు. కురుస్తున్న వర్షాలను దృష్టిలో పెట్టుకొని తాగునీరు కలుషితం కాకుండా డివిజన్లో గేట్ వాల్స్ లీకేజీలను గుర్తించి తక్షణమే మరమ్మతులు చేపట్టి స్వచ్ఛమైన నీటి సరఫరాను అందించేలా చర్యలు తీసుకోవాలని నాగోలు డివిజన్ ప్రజలు సంబంధిత అధికారులను, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.

వేసవికాలంలో మండుతున్న ఎండలకు భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో తాగునీటి కొరత ఏర్పడుతున్న తరుణంలో గేటు వాల్స్ సరైన మరమ్మతులకు నోచుకోక నాగోల్‌లో రెండు రోజుల నుండి తాగునీరు రోడ్డు పాలవుతుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

తక్షణమే చర్యలు తీసుకుంటాం

బండ్లగూడ చౌరస్తా నుండి జైపూర్ కాలనీకి వెళ్లే రహదారిలో తాగునీటి సరఫరాలో గేట్ వాల్స్ లీకేజీలు జరుగుతున్నాయి. రెండు రోజుల నుండి మరమ్మతులు చేపడుతున్నాం. అయినా తిరిగి లీకేజీలు అవుతున్నాయి. త్వరలో నూతన గేట్ వాల్స్ ఏర్పాటు చేసి తాగునీటి సరఫరాలో లీకేజీలను అరికడతాం.

- వాటర్ వర్క్స్ ఏరియా మేనేజర్ అర్చన

'నేటి నుంచి ఉచిత ర్యాబిస్ టీకాలు'



నవతెలంగాణ- హయత్ నగర్

తెలంగాణ ప్రభుత్వం కుక్కల నుండి సంక్రమించే వ్యాధి ర్యాబిస్‌ను నివారించేందుకు గాను నేటి నుంచి వచ్చే నెల 15వ తేదీ వరకు ఉచితంగా కుక్కలకు ర్యాబిస్ టీకాలను ఇస్తున్నట్లు డాక్టర్ ఆనందర్ రెడ్డి గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. హయత్ నగర్‌లో ఉన్న పశువుల దవాఖానలో ఉచితంగా కుక్కలకు ర్యాబిస్ టీకాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని హయత్ నగర్, పెద్ద అంబర్ పేట, వనస్థలిపురం జంతు ప్రేమికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వృద్ధురాలు ఆత్మహత్య



నవతెలంగాణ - చైతన్యపురి

అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఓ వృద్ధురాలు అపార్ట్‌మెంట్‌పై నుండి దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం న్యూ మారుతి నగర్‌లో కుటుంబ సభ్యులతో శశికళ(69) అనే వృద్ధురాలు కలిసి ఉంటుంది. కొన్నేండ్లుగా ఆస్తమాతో ఇబ్బంది పడుతుంది. తాను ఉదయం వాకింగ్ కోసమని బయటికి వెళ్తున్నాని చెప్పి అపార్ట్‌మెంట్‌పై ఎక్కి అక్కడి నుండి దూకి ఆత్మహత్య చేసుకుంది. శశికళ కుమారుడు మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

బీఆర్ఎస్ మహేశ్వరం

ఆర్గనైజింగ్ ఇన్‌చార్జిగా పట్లోళ్ల కార్తీక్ రెడ్డి



నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఆర్గనైజింగ్ ఇంచార్జిగా పట్లోళ్ల కార్తీక్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గురువారం ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ఆదేశాలతో మహేశ్వరం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం తన నియామకానికి సహకరించిన అందరికి ధన్యవాదాలు తెలియజేశారు.

డీసీఎం ఢీకొని వృద్ధుడు మృతి



నవతెలంగాణ - హయత్ నగర్

గుర్తు తెలియని ఓ వృద్ధుడిని డీసీఎం ఢీ కొట్టిన ఘటన ఎల్బీ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం ఉదయం చోటు చేసుకుంది. ఎస్ఐ శంకర్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్బీ నగర్‌లో ఉన్న శ్రీ కర హాస్పిటల్ నుండి సుమారు 60-65 సంవత్సరాల వయస్సు కలిగిన వృద్ధుడు.. ఐయాన్ డిజిటల్ వైపు రోడ్డు దాటుతుండగా ఎల్బీనగర్ నుండి టీకేఆర్ కమాన్ వైపుకు వెళ్తున్న ఏపీ 24వై 7689గల డీసీఎం అతి వేగంతో వచ్చి ఢీ కొట్టింది. దీంతో ఆ వృద్ధుడి తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. విషయం తెలుసుకొని ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేస్ నమోదు చేసుకున్నారు. మృతుడి ఆనవాళ్లు తెలియక పోవడంతో తెల్ల చొక్క, తెల్ల పంచా ధరించాడని తెలిపారు. అతని ఆచూకి తెలిసిన వ్యక్తులు ఎల్బీనగర్ పోలీసులను సంప్రదించాలనివిజ్ఞప్తి చేశారు. డీసీఎం డ్రైవర్ పోలీసుల అదుపులో ఉన్నట్లు వెల్లడించారు.

డ్రయినేజీ మ్యాన్ హోల్‌ను శుభ్రం చేయించిన కళ్లెం



నవతెలంగాణ - హయత్ నగర్

హయత్ నగర్ డివిజన్‌లోని ఉషోదయ కాలనీలో భూగర్భ డ్రైనేజీ మ్యాన్ హోల్స్ చెత్తాచెదారంతో నిండి పొంగిపొర్లుతున్నాయి. ఈ మురుగు నీరు వలన అనారోగ్య బారిన పడే ప్రమాదం ఉందనే విషయాన్ని కాలనీవాసులు స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కార్పొరేటర్ వెంటనే సంబంధిత సూపర్ వైజర్ పిలిపించి డ్రైనేజీ మ్యాన్ హోల్‌ను గురువారం శుభ్రం చేయించారు. కార్పొరేటర్ వెంట వాటర్ వర్క్స్ మేనేజర్ రాజు, కాలనీ అధ్యక్షులు నర్సింహా రెడ్డి, బీజేపీ డివిజన్ అధ్యక్షులు ఉగాది ఎల్లప్ప, జీహెచ్ఎంసీ శానిటేషన్ సూపర్‌వైజర్లు నగేష్, రాకేష్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నవతెలంగాణ - తుర్కయంజాల్

ఇంజపూర్ సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒకటింటి వరకు చెట్ల కటింగ్ ఉండడంతో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉన్నట్లు ఏఈ రాములు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 11 కెవి ఇందిరమ్మ కాలనీ ఫీడర్‌లో ఇందిరమ్మ కాలనీ, సాయి ప్రియ కాలనీ, అంజనాపురి కాలనీ, ఆపిల్ అవెన్యూ ఫీడర్ లోని ఆపిల్ అవెన్యూ కాలనీ, ప్రకాష్ నగర్, మిదాని కాలనీ, సుందరయ్య కాలనీ, తిరుమల నగర్, శ్రీ రంగపురం, సాయి నాథ్ కాలనీ..సీఆర్పీఎఫ్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సీఆర్పీఎఫ్ కాలనీ, నీలాద్రీనగర్, సాయి దయ కాలనీ, స్నేహపురి కాలనీ, దుర్గ నగర్ కాలనీ, తుల్జా భవాని కాలనీ, వెంకటేశ్వర కాలనీలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. వినియోగదారులు విద్యుత్ అధికారులకు సహకరించాలని ఏ ఈ రాములు కోరారు.

వేసవి తరగతులు నిర్వహిస్తున్న

కళాశాలపై చర్యలు తీసుకోవాలి : ఏఐవైఎఫ్



నవతెలంగాణ - చైతన్యపురి

ఇంటర్ బోర్డ్ నిబంధనలను ఉల్లంగిస్తూ.. వేసవి తరగతులు నిర్వహిస్తున్న శ్రీ చైతన్య కళాశాలను సీజ్ చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర డిమాండ్ చేశారు. ఆర్కేపురం డివిజన్ అల్కాపురి, నక్షత్ర ఆసుపత్రి పక్కన ఉన్న శ్రీ చైతన్య కళాశాలను సీజ్ చేసి ,కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ బోర్డ్ నిబంధనలను భేకాతరు చేస్తున్న కార్పొరేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవడంలో ఇంటర్ బోర్డ్ విఫలమైందని విమర్శించారు. ధనార్జనే ధ్యేయంగా ఇంటర్ బోర్డ్ నిబంధనలు ఉల్లంఘించి అనధికారకంగా శ్రీ చైతన్య జూనియర్ కళాశాలను నడిపిస్తూ విద్యార్థులను మోసం చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ రెండోవ విద్యా సంవత్సర తరగతులను జూన్ రెండో వారం నుండి ప్రారంభించాల్సి ఉండగా.. ఏప్రిల్ 20వ తేదీ నుండే తరగతులు ప్రారంభించడం సిగ్గుచేటన్నారు. శ్రీ చైతన్య కళాశాల కేవలం మార్కులు, ర్యాంకుల పేరిట విద్యార్థులను ఆట వస్తువులుగా మార్చి, మానసిక వేదనకు గురిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సదరు కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ సంఘం 15 రోజుల కిందటే జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాకాధికారి శ్రీదేవికి ఫిర్యాదు చేస్తే.. ఈ నెల 22వ తేదీన షోకాజ్ నోటీసులు జారీ చేసింది అన్నారు. ఈ నిరసనలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి. సత్య ప్రసాద్, రాష్ట్ర సమితి సభ్యులు మాజీద్, నరేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సబితమ్మ పర్యటనతో కదిలిన యంత్రాంగం : నగేష్



నవతెలంగాణ - చైతన్యపురి

ఆర్కేపురం డివిజన్‌లోని పలు సమస్యలపై ఈ నెల 22న మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చేసిన పర్యటనతో గురువారం అధికారులు కదిలి పనులు ప్రారంభించారని డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లో జనప్రియ గార్డెన్స్ కాలనీ పార్క్ వద్ద ప్రధాన రోడ్డులో డ్రైనేజీ మెయిన్ లైన్ ఛాంబర్ కూలిపోయి రాకపోకలకు ఇబ్బందిగా మారడంతో కాలనీ సంక్షేమ సంఘం వారు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లారన్నారు. వెంటనే ఎమ్మెల్యే ఆ సమస్యలను పరిశీలించి..మరమ్మతులు చేపట్టాలని అధికారులకు సూచించారు. వాహనదారులకు, కాలనీ వాసులకు అసౌకర్యం కలగకుండా త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాజీద్, గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్, కాలనీ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రాల చెరువు సుందరీకరణ పనులు పూర్తి చేయాలి





- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ - మీర్ పేట్

మంత్రాల చెరువు సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అధికారులను, కాంట్రాక్టర్లకు సూచించారు. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మంత్రాల చెరువు సుందరీకరణ పనులను గురువారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాకింగ్ ట్రాక్, వీధి వ్యాపారస్తుల కోసం నిర్మిస్తున్న షెడ్లను త్వరితగతిన పూర్తిచేసి వ్యాపారస్తులకు, ప్రజలకు అందుబాటులోకి తీసుకొనిరావాలన్నారు. నగర ప్రాంతాల్లో చెరువుల వద్ద ఆహ్లాదకరమైన వాతావరణంలో చిన్న, పెద్దలందరూ సేదతీరేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే చందన చెరువు మినీ ట్యాంక్ బండ్ లాగా అభివృద్ధి చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, డీఈ వెంకన్న, ఏఈ శ్రీనివాస్, బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, కార్పొరేటర్లు, కో అప్షన్ సభ్యులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం : క్రికెట్ కోచ్ రమాకాంత్



నవతెలంగాణ - మీర్‌పేట్

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని క్రికెట్ కోచ్ రమాకాంత్ అన్నారు. మీర్‌పేట్‌లోని టీపీఆర్ అకాడమీ ఆధ్వర్యంలో అండర్ - 12 సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్‌ను గురువారం కోచ్ రమాకాంత్ అకాడమీ మేనేజర్ అక్కి ఈశ్వర్ గౌడ్‌తో కలిసి ప్రాంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుండే క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని సూచించారు. ప్రస్తుతం క్రికెట్ పై యువత ఎక్కువగా మెగ్గు చూపుతున్నారని చెప్పారు. శారీరక దృఢత్వానికి క్రీడలు చాలా ముఖ్యమన్నారు. సచిన్ టెండూల్కర్, ధోని, విరాట్ కోహ్లీ లాంటి క్రికెటర్లను ఆదర్శంగా తీసుకొని దానికి తగ్గట్టుగా రాణించాలని పేర్కొన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజం అన్నారు. స్నేహపూర్వకంగా క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోచ్ కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళలు.. అందునా గిరిజన నేపథ్యాల నుండి వచ్చిన వారు అనేక సవాళ్లను ఎదుర్కోవలసి వస్తుంది. అటువంటి నేపథ్యం నుండి వచ్చిన **సవితా ప్రధాన్** తన ఆశయ బలాన్ని దృఢంగా నమ్మారు. అసమానతలకు వ్యతిరేకంగా పోరాడి సివిల్స్ సర్వీసెస్‌లో విజయం సాధించారు. సంకల్పం, విద్య ద్వారా కష్టాలను అధిగమించగలం అని చెప్పేందుకు ఈమె జీవితం ఒక శక్తివంతమైన ఉదాహరణ. కనీస సౌకర్యాలు లేని చిన్న పల్లెటూరిలో పెరిగిన ఆమె చదువుతో తన జీవితాన్ని మార్చుకుని ఇప్పుడు ఇతరులకు సహాయం చేసే స్థితికి ఎదిగారు. తన విజయాన్ని అట్టడుగు వర్గ మహిళలకు అంకితం చేసిన ఆమె స్ఫూర్తిదాయక పరిచయం నేటి మానవిలో...

కసితో చదివాను...

పేదరికం మధ్య సవిత ప్రయాణం మధ్యప్రదేశ్‌లోని మండై అనే చిన్న గిరిజన గ్రామంలో ప్రారంభమైంది. ఆధునిక సౌకర్యాలకు ఆమడదూరంలో ఉన్న గ్రామం అంది. అయినా ఆమె తల్లిదండ్రులు విద్యకు విలువిచ్చారు. చాలా మంది తమ ఆడపిల్లలను పాఠశాలకు పంపించేవారు కాదు. అలాంటి చోట సవిత పాఠశాల విద్య కఠినమైన పరిస్థితుల్లో ప్రారంభమైంది. పొలం పనుల్లో సహాయం చేయడానికి తెల్లవారకముందే మేల్కొనేది. దాంతో బాగా అలసిపోయేది. అయినా చదువు విషయంలో మాత్రం స్థిరంగా ఉండేది. 'పాఠశాలకు వెళ్లడానికి ఉదయం పనులు ముగించుకొని చాలా దూరం నడవాల్సి వచ్చేది. దాంతో బాగా అలసిపోయేదాన్ని. కానీ అది నా వేరే జీవితానికి ద్వారంగా మారింది' అంటూ ఆమె గుర్తుచేసుకున్నారు.

జీవశాస్త్రాన్ని ఎంచుకొని

సవిత డాక్టర్ కావాలనే లక్ష్యంతో ఉన్నత పాఠశాలలో జీవశాస్త్రాన్ని ఎంచుకున్నారు. జీవశాస్త్రం వల్ల వైద్య విద్యకు గేట్‌వే అయిన PMT పరీక్షలో ఉత్తీర్ణత సాధించవచ్చని ఆమె గ్రహించారు. 'నేను నా జీవితాన్ని మార్చుకోవాలన్నా, ఇతరులకు సహాయం చేయాలనుకున్నా డాక్టర్ కావడమే మార్గం అని నమ్మాను. జీవశాస్త్రం నన్ను ఆకర్షించింది. అదే సరైన మార్గంగా అనిపించింది' అని సవిత వివరించారు.



ఆమె కలలు పట్టాలు తప్పాయి

డాక్టర్ కావాలని కలలు కంటున్న సమయంలో ఆమె జీవితంలో ఊహించని కుదుపు. చిన్న వయసులోనే తల్లిదండ్రులు బలవంతపు పెండ్లి చేశారు. కూతురు గౌరవనీయమైన, ధనవంతుల ఇంటికి కోడలిగా వెళుతుందని వారు సంబరపడ్డారు. 'నేను నిరసన తెలిపేందుకు ప్రయత్నించాను. అప్పుడే పెండ్లి చేసుకోవడం ఇష్టం లేదని, చదువుకుంటానని మా నాన్నకు చెప్పాను. కానీ అంగీకరించలేదు' అంటూ ఆమె ఆనాటి తన నిస్సహాయ స్థితిని వివరించారు. వివాహం సవితకు తీవ్ర బాధను మిగిల్చింది. అత్తమామలు ఆమెను దూషిస్తూ, ఓ పని మనిషిగా చూసేవారు. 'ఆ బాధలు భరించలేక చివరకు చచ్చిపోవాలనుకున్నాను. కానీ గర్భవతిని అని తెలిసి విరమించుకున్నాను. అప్పుడు కూడా నాకు కడుపునిండా తిండి పెట్టేవారు కాదు. రోటీలను నా బట్టలలో దాచుకుని తినేదాన్ని. ఇది అక్కడ నా మనుగడ' ఇలాంటి బాధాకర సంఘటనలను ఆమె వేదనతో గుర్తుచేసుకున్నారు.

నిర్ణయం కష్టమైనదే...

సవిత ఆ సమయంలో ఎవరి మద్దతు లేక ఒంటరిగా ఉంది. 'నా దగ్గర డబ్బు లేదు, పాఠశాలకు వెళ్లడానికి మార్గం లేదు. నేను ఇతరులపై పూర్తిగా ఆధారపడి ఉన్నాను' ఆమె వివరించారు. ఆర్థిక స్వాతంత్ర్యం లేకపోవడం ఆమె చదువు కొనసాగించేందుకు అడ్డంకిగా మారింది. ఇలాంటి విపత్కర పరిస్థితుల నుండి విముక్తి పొందాలని, తన పరిస్థితిని మార్చుకోవాలనే సంకల్పం మరింత బలపడింది. ఇక హింసించే భర్తను విడిచిపెట్టాలని నిర్ణయించుకుంది. ఈ నిర్ణయం అత్యంత కష్టమైనదే. అయితే తనకు, తన పిల్లలకు మంచి జీవితం, స్వేచ్ఛ కోసం ఇది తప్పదు.

మా అమ్మ నాకు ఆధారం

'ఈ సమాజంలో భర్తను వదిలిపెట్టడం అంటే వెలుతురు ఎక్కడుందో తెలియక చీకటిలోకి అడుగు పెట్టడం లాంటిది' అని సవిత అంటున్నారు. ఆమె ఒక రాత్రి తన వస్తువులను బ్యాగ్‌లో సర్దుకుంది. ఆమె గుండె భయంతో కొట్టుకుంది. కానీ తన పిల్లలకు మెరుగైన జీవితం కోసం ఆశతో ఆజ్యం పోసింది. తిరిగి పుట్టింటికి వచ్చినప్పుడు తల్లి ఆమె నిర్ణయాన్ని సమర్థించినప్పటికీ సంఘం ప్రశ్నించింది. 'నా తల్లి నాకు ఆధారమయింది. నాకు నేను కుంగిపోయినట్టుగా అనిపించినప్పుడు ఆమె నాలోని శక్తిని కనుగొనడంలో సహాయపడింది' ఆమె గుర్తుచేసుకున్నారు.

జీవితాన్ని పునర్నిర్మించుకోవాలని

తన జీవితాన్ని పునర్నిర్మించాలని, పిల్లలకు సురక్షితమైన భవిష్యత్తును అందించాలని నిర్ణయించుకున్న సవిత అనేక ఉద్యోగాలు చేశారు. పగలు కుట్టేది, రాత్రి ఆఫీసులు శుభ్రం చేసేవారు. ప్రతి ఉద్యోగం సవాళ్లను అందించింది. 'ప్రతి రోజు ఓ పరీక్ష, కానీ ప్రతి రాత్రి ప్రశాంతంగా నిద్రపోతున్న నా పిల్లలను చూసినప్పుడు నేను కొనసాగించాలని అనుకున్నాను' అంటున్న ఆమె పని, చదువులు, మాతృత్వాన్ని సమతుల్యం చేయడంలో అనేక కష్టాలు అనుభవించారు. నిరంతర పనితో అలసిపోయినప్పటికీ సవిత తన విద్యను తిరిగి ప్రారంభించారు. దూరవిద్యలో చేరి పిల్లలు నిద్రపోయిన తర్వాత అర్ధరాత్రి వరకు చదువుకునేవారు.

క్రూరత్వాన్ని ధైర్యంగా ఎదుర్కొని

బ్యాచిలర్ డిగ్రీని పూర్తి చేసిన తర్వాత స్థిరమైన భవిష్యత్తు కోసం తన విద్యను ఇంకా కొనసాగించాలనుకున్నారు. ఓ స్పష్టమైన లక్ష్యంతో ఎమ్మెలో చేరారు. చదువు, పని, పిల్లలను సమతుల్యం చేసుకునేందుకు ఆమె రోజు సూర్యోదయానికి ముందే మొదలై సూర్యాస్తమయం తర్వాత ముగుస్తుంది. క్రూరత్వాన్ని ధైర్యంగా ఎదుర్కోవడం సవిత విద్యా విజయానికి దారితీసింది. భర్త ఆమె ప్రయత్నాలను అణగదొక్కేందుకు ఆమె పరీక్షలు రాసేందుకు వెళుతున్న రోజు ఇంటిలోకి ప్రవేశించి ఆమెపై మూత్రం పోశాడు. తన గౌరవాన్ని కాపాడేది విద్య మాత్రమే అని ఆమె బలంగా నమ్మారు. కనుక తన లక్ష్యాల గురించి చాలా స్పష్టంగా ఉన్నారు. 'ప్రతి సవాలు ఎంత క్రూరమైనదైనా విజయం సాధించాలనే నా సంకల్పానికి ఆజ్యం పోసింది' అంటున్న ఆమె తర్వాత కాలంలో తన విద్యను మరింత ఉత్సాహంతో కొనసాగించారు. అనుకున్నట్టుగానే ఎమ్మెలో మంచి ఉత్తీర్ణ సాధించారు. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో కళాశాలలో అగ్రస్థానంలో నిలిచారు. ఇది ఆమె భవిష్యత్ విజయాలకు పునాది వేసింది.



సివిల్ సర్వీసెస్

ఎమ్మె పూర్తి చేస్తున్నప్పుడు సవిత ఒక వార్తాపత్రిక చదివారు. ఇది సివిల్ సర్వీసెస్‌లో ఉద్యోగాల గురించి. ప్రారంభ జీతం సుమారు 16,000 రూపాయలు. తన పిల్లలకు మంచి జీవితం, చదువు చెప్పించాలనుకున్న ఆమెకు ఈ ఉద్యోగం ఓ గొప్ప అవకాశంగా అనిపించింది. 'నేను సివిల్ సర్వీసెస్ ఉద్యోగంతో ఎంత సంపాదించవచ్చో చూసినప్పుడు, నా పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందని నిర్ధారించుకున్నాను. అత్తింట్లో పడిన కష్టాలు గుర్తుకొచ్చి కసితో చదివాను' అని ఆమె వివరించారు. తన కుటుంబాన్ని పోషించడం, పిల్లలకు మంచి అవకాశాలు ఇవ్వడం ఆమె లక్ష్యం. ఏండ్ల పోరాటం తర్వాత సవిత తన మొదటి ప్రయత్నంలో రాష్ట్ర సివిల్ సర్వీసెస్ పరీక్షలో విజయం సాధించారు. 'నాకు ఉద్యోగం వచ్చిన రోజు నా కష్టాలు తీరిపోయాయని భావించాను. ఇప్పుడు నేను ఇతరులకు సహాయం చేసే స్థితిలో ఉన్నాను' అంటూ సాధికారత వైపు తన ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నారు.



ఇతరులకు సాయం చేస్తూ...

ఇప్పుడు ఆమె విద్య, మహిళల హక్కుల కోసం మాట్లాడుతున్నారు. సమాజంలోని మహిళలు, పిల్లల జీవితాలను మెరుగుపరచడంపై దృష్టి పెట్టారు. తన స్వానుభవాల నుండి నేర్చుకున్న గుణపాఠాల ద్వారా విద్యావకాశాలు అందరికీ, ముఖ్యంగా అట్టడుగు వర్గాలకు చెందిన బాలికలకు అందుబాటులో ఉండేలా ప్రయత్నిస్తున్నారు. సాధికారతకు, సామాజిక సమానత్వానికి విద్య కీలక సాధనం అని ఆమె వాదిస్తున్నారు. మహిళల స్వాతంత్ర్యానికి మద్దతు ఇచ్చే కార్యక్రమాలను అమలు చేయడానికి, సమాజంలో వారి పాత్రను మెరుగుపరచడానికి ఆమె తన స్థానాన్ని ఉపయోగించుకుంటున్నారు. 'ఎన్ని కష్టాలు వచ్చినా మీ కలలు వదులుకోవద్దు. మీ చుట్టూ ఉన్న ప్రపంచాన్ని మార్చడానికి విద్య మీ ఆయుధం. ప్రతి పోరాటానికి ఇదే విలువైనది' అంటూ సవిత తన మాటలు ముగించారు.

- సలీమ



గోళ్లు కొరుకుతున్నారా?

చాలా మందికి గోళ్లు కొరికే అలవాటు ఉంటుంది. చిన్న పిల్లలకే కాకుండా కొందరు పెద్దలు కూడా గోళ్లు కొరుకుతుంటారు. గోళ్లు కొరకడం మంచి అలవాటు కాదని తెలిసినా ఈ అలవాటును అస్సలు మానుకోలేకపోతుంటారు. ఆటోమెటిక్‌గా వాటంతటవే గోళ్లు నోట్లోకి వెళ్లిపోతుంటాయి. ఇంతకీ అసలు ఈ అలవాటు ఎలా వస్తుంది.? దీనిని మానుకోవాలంటే ఏం చేయాలి ఇప్పుడు తెలుసుకుందాం..



సాధారణంగా గోళ్లు కొరికే అలవాటు చిన్ననాటి నుంచే వస్తుంది. క్రమేణా పెద్దయ్యాక కూడా అలవాటుగా మారిపోతుంది. చాలా మంది అసలు గోళ్లు కొరుతున్నామని తెలియకుండానే ఆ పనిచేస్తుంటారు. ఈ అలవాటును వైద్య పరిభాషలో ఒనికోఫాగియా అని పిలుస్తారు. అయితే గోళ్లు ఎందుకు కొరుతారనే దానికి ఎలాంటి నిర్దిష్ట కారణం లేకపోయినప్పటికీ.. కొందరు మాత్రం టెన్షన్, ఆతృతతో గోళ్లు కొరుకుతుంటారని నిపుణులు చెబుతున్నారు.

గోళ్లు కొరకడం చిన్న సమస్యలాగే అనిపించినా ఇది చాలా ప్రమాదకరమని నిపుణులు చెబుతున్నారు. గోళ్లలో ఉండే మురికి నోట్లోకి వెళ్లి కడుపులో ఇన్ఫెక్షన్లను అయ్యే అవకాశాలు పెరుగుతాయి. అంతేకాకుండా నిత్యం గోళ్లను కొరకడం వల్ల వేళ్ల చివర ఉండే చర్మం దెబ్బతింటుంది. వేళ్లు అందవిహీనంగా మారుతాయి.

అయితే కొన్ని రకాల టిప్స్ పాటించడం వల్ల ఈ సమస్య నుంచి బయట పడొచ్చని నిపుణులు చెబుతున్నారు. వీటిలో మొదటిది మీ గోళ్లను అందంగా తీర్చిదిద్దుకోవడమే. గోళ్లను అందంగా తీర్చిదిద్దుకుంటే వాటిని కొరకాలనే భావన కలగదు. నెయిల్ పాలిష్ వేసుకోవడం వల్ల కూడా గోళ్లు కొరికే ఆలోచన తగ్గిపోతుంది. దీనికి కారణం నెయిల్ పాలిష్ చేదుగా ఉండడమే. ఒక ఒత్తిడికి గురైన సమయంలో సొంపు వేసుకోవడం లేదా చూయింగమ్ తినడం వంటివి అలవాటు చేసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ■

ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్

(మొదటిపేజీ తరువాయి)

మావోయిస్టులు, పోలీసులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందినట్టు పోలీస్ ఉన్నతాధికారులు ధ్రువీకరించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, దంతేవాడ, నారాయణపూర్ జిల్లాల సరిహద్దులోని అబుజ్‌మద్‌లోని రేకవాయా ప్రాంతంలో మావోయిస్టు అగ్రనేతలు ఉన్నారని పోలీసులకు సమాచారం అందింది. ఈ సమాచారం మేరకు పోలీసులు సంయుక్తంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఇందులో దంతేవాడ, బస్తర్, నారాయణపూర్ జిల్లాల నుండి 1000 మందికి పైగా డీఆర్‌జీఎస్, టీఎఫ్ జవాన్లు గాలింపు చర్యలు చేపట్టారు. ఆ సమయంలో పోలీసులు, మావోయిస్టులకు మధ్య భీకరమైన ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు సాయుధ మావోయిస్టుల మృతదేహాలు లభ్యమయ్యాయి. దంతెవాడ డీఆర్‌జీ జవాన్లు ఐదుగురు మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకోగా, నారాయణపూర్ జిల్లా జవాన్లు ఇద్దరు మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఘటనాస్థలిలో ఆటోమేటిక్ ఆయుధాలతో పాటు పెద్ద మొత్తంలో మావోయిస్టుల దైనందిక సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కాగా, ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టు అగ్రనేతలూ మరణించినట్టు సమాచారం.

దశాబ్దకాలంలో అనేక పాఠశాలల మూసివేత

తెరిపించేందుకు కార్యాచరణ రూపొందించాలి : టీపీటీఎఫ్ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గత దశాబ్దకాలంలో రాష్ట్రంలో అనేక పాఠశాలలు మూతపడ్డాయని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు వై.అశోక్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.నాగిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం అశోక్ కుమార్ అధ్యక్షతన వర్చువల్ పద్ధతిలో ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ, ఉమ్మడి నల్గొండ - వరంగల్ - ఖమ్మం జిల్లాల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నాగిరెడ్డి సంఘ కార్యక లాపాల నివేదికను ప్రవేశపెట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూతబడిన పాఠశాలలు తెరిపిస్తామని సీఎం చేసిన ప్రకటనను స్వాగతిస్తున్న ట్టు తెలిపారు. సమాజానికి అనుగుణంగా అది ఆమోదించేలా కార్యాచరణను రూపొందించాలనీ, విద్యావిధానంలో మార్పు తీసుకురావడానికి తల్లిదండ్రుల కు ప్రభుత్వం హామీ ఇవ్వాలని కోరారు. ప్రతి తరగతికి ఒక టీచర్‌ను కేటాయించాలనీ, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని కోరారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల స్థానంలో విద్యావా లంటరీలను నియమించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నన్నెబోయిన తిరుపతి, డి.శ్రీనివాస్,పి.నారాయణమ్మ, పి.మహేందర్ రెడ్డి, ఎం.కృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు యస్. కనకయ్య ,రావుల రమేష్,ఎం.రాములు, కే.భోగేశ్వర్ ,ఎస్. కవిత, ఉమ్మడి వరంగల్ ,నల్గొండ,ఖమ్మం జిల్లాల పరిధిలోని జిల్లాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

83 శాతం ధాన్యానికి చెల్లింపులు : డీఎస్ చౌహాన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యానికి గానూ 83 శాతం చెల్లింపులు చేసినట్టు పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీ.ఎస్.చౌహన్ తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని పౌరసరఫరాలశాఖ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కొనుగోళ్ల కోసం రాష్ట్ర, జిల్లా స్థాయిలో యాక్షన్ ప్లాన్ రూపొందించుకున్నామని చెప్పారు. గతంలో ఏప్రిల్ తొలి వారం తర్వాతే ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరిచే వారని గుర్తుచేశారు. అందుకు భిన్నంగా ఈ ఏడాది మార్చి 25లోపు ధాన్యం కొనుగోలు కేంద్రాలను తెరిచినట్టు చెప్పారు. రాష్ట్రంలో ప్రభుత్వం 7,241 కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు కొనసాగుతున్నాయని తెలిపారు. ధాన్యం తీసుకువస్తున్న రైతులతో తాను నేరుగా మాట్లాడినట్టు వెల్లడించారు. అమ్మిన మూడు రోజుల్లోనే డబ్బులు పడ్డాయని రైతులు చెప్పినట్టు తెలిపారు.. దాదాపు 80 కొనుగోలు కేంద్రాలను తాను స్వయంగా పరిశీలించినట్టు చెప్పారు. రైతులకూ ఫోన్ చేసి ఏమైనా సమస్యలున్నాయా? అని ఆరా తీస్తే అంతా బాగానే ఉందని చాలా మంది సంతృప్తిని వ్యక్తం చేశారని గుర్తు చేశారు.

మట్టినీ మింగుతుండ్రు

(మొదటిపేజీ తరువాయి)

భూముల్ని టార్గెట్ చేసి ఎర్రమట్టిని తరలిస్తున్నారు. హైదరాబాద్-ముంబయి జాతీయ రహదారి వెంట పటాన్‌చెరు నుంచి బీదర్ వరకు రెండు వైపులా వందలాది ఎకరాల్లో వెంచర్లు వెలుస్తున్నాయి. అనేక నిర్మాణాలు జరుగుతుండటంతో కోట్ల వ్యాపారం జరుగుతున్నట్టు తెలిసింది. సిద్దిపేట జిల్లాలోనూ ఇదే పరిస్థితి కొనసాగుతోంది. మల్లన్నసాగర్, కొండపోచమ్మ కాల్వల మట్టిని సైతం మట్టి మాఫియా తవ్వకెళ్లినా అధికారులకు పట్టడం లేదన్న ఆరోపణలున్నాయి. ఇప్పటికే నంగునూరు ప్రాంతంలో మెదక్ జిల్లాలోని కొల్చారం, నర్సాపూర్, శివంపేట, కౌడిపల్లి మండలాల్లోని గుట్టలు, అసైన్డ్ భూములు, అటవీ ప్రాంత భూముల్లో మట్టి తవ్వకాలు గుట్టుగా సాగుతున్నాయి.

అవసరాన్ని బట్టి మారే ట్రాక్టర్ మట్టి ధర

గ్రామాల్లో ఒక ట్రాక్టర్ మట్టి ధర రూ.1200 నుంచి రూ.1500 వరకు వసూలు చేస్తారు. అదే పెద్దపెద్ద వెంచర్లకు, హైవేల మీదుగా టిప్పర్ల ద్వారా పంపుతారు. వాటికి రూ.5 వేల వరకు వసూలు చేస్తారు. అవసరాన్ని బట్టి 100 నుంచి 200 టిప్పుల మట్టి కావాలని వ్యాపారులతో వెంచర్ల యజమానులు మాట్లాడుకుంటారు. దాన్ని బట్టి తవ్వకాలు ఉంటాయి. అంతేకాదు, ధర ఎప్పుడూ ఒకేలా ఉండదు. అవసరాన్ని, సందర్భాన్ని, దూరాన్ని బట్టి మారుతూ ఉంటుంది. ఎలాంటి అనుమతులు లేకుండా చేసే చీకటి వ్యాపారం కాబట్టి.. పోలీసులకు, ఇతర అధికారులకు, చోటామోటా నేతలకు మామూళ్ల రూపంలో ఎంతో కొంత ఇవ్వాల్సి ఉంటుంది. కాబట్టి ధర వీటిపై కూడా ఆధారపడి ఉంటుంది.

చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

మట్టి, ఇసుక, చెట్ల రవాణా పనులు వాల్టా చట్ట పరిధిలో అనుమతులు పొంది చేయాల్సినవి. కానీ..! అధికార యంత్రాంగం చోద్యం చూస్తూ చట్టానికి తూట్లు పొడుస్తున్నది. వాల్టా చట్టం ప్రకారం ప్రభుత్వ, ప్రయివేట్ భూముల్లోంచి మట్టిని తవ్వి తరలించాలంటే ముందస్తుగా అనుమతులు పొందాలి. మట్టి తవ్వకాలు చేయాల్సి వస్తే హెక్టారుకు రూ.50 వేలు చెల్లించాలి. విక్రయాలపై 2.25 శాతం పన్ను చెల్లించాలి. ఇండ్ల నిర్మాణాలకు, తక్కువ మొత్తంలో అవసరమున్న వాటికి తహసీల్దార్ నుంచి ఎన్‌ఓసీ తీసుకోవాలి.

తర్వాత మీ సేవ ద్వారా గనులు, భూగర్భ జల శాఖకు దరఖాస్తు చేయాలి. ఒక నెల వరకు మట్టిని తవ్వేందుకైతే జిల్లా కలెక్టర్ అనుమతి పొందాలి. అంతకు ముందే భూగర్భ, మైనింగ్, కాలుష్య నియంత్రణ బోర్డు, ఆర్డీఓ, డీఎఫ్‌ఓ, తహసీల్దార్ అనుమతులు పొందాలి. కలెక్టర్ నుంచి అనుమతి రావాలంటే వీళ్లంతా మట్టిని తవ్వే స్థలాన్ని పరిశీలించి నివేదిక ఇవ్వాలి. ఇంత వ్యవహారం ఉన్నప్పటికీ ఎక్కడా అమలు కావడం లేదు. పెద్ద కంపెనీలు, గోదాములు, వెంచర్లు వేసే వాళ్లు కొద్దిపాటి మట్టి కోసం స్థానిక తహసీల్దార్ల అనుమతి ఉందని చెప్పి గుట్టల్ని తవ్వేస్తున్నారు.

అనుమతుల్లేకుండా మట్టి తవ్వకాలు చేస్తే చర్యలు: విజయ్‌కుమార్, ఏడీ మైనింగ్

అనుమతుల్లేకుండా మట్టిని తవ్వితే చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నాం. జిల్లాలో మట్టి తవ్వకాల సమాచారం తెల్సిన వెంటనే చర్యలు తీసుకుంటున్నాం. గుట్టలు, కాల్వ కట్టలు, ప్రభుత్వ భూముల్లో మట్టిని తవ్వితే ఉపేక్షించేది ఉండదు. ప్రయివేట్ భూముల్లోనే అనుమతులు లేకుండా మట్టి తవ్వొద్దు.

హత్యా రాజకీయాలు

- కాంగ్రెస్‌ది ప్రతీకార పాలన
- శ్రీధర్‌రెడ్డి హత్య అత్యంత కిరాతకం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- లక్ష్మీపల్లిలో బీఆర్ఎస్ నేత హత్య
- నిరసనగా రాస్తారోకో
- అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ మంత్రులు





నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతీకార పాలన.. హత్యా రాజకీయాలు చేస్తోంది.. తెలంగాణ అభివృద్ధికి అవి మంచివి కావు.. నాలుగు నెలల కాలంలోనే ఇద్దరు బీఆర్ఎస్ నేతల హత్యలకు కారణమైన మంత్రి జూపల్లి కృష్ణారావును మంత్రివర్గం నుంచి తొలగించాలి" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ సీఎం రేవంత్‌రెడ్డిని డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం చిన్నంబావి మండలం లక్ష్మీపల్లిలో బుధవారం రాత్రి బీఆర్ఎస్ నేత బొడ్డు శ్రీధర్‌రెడ్డి(45)పై గుర్తు తెలియని వ్యక్తులు గొడ్డలితో దాడి చేసి హత్య చేశారు. విషయం తెలిసిన వెంటనే గురువారం కేటీఆర్ గ్రామానికెళ్లారు. కుటుంబాన్ని ఓదార్చారు. అనంతరం అంత్యక్రియల్లో కేటీఆర్‌తోపాటు మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. శ్రీధర్‌రెడ్డిని కిరాతకంగా చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి మంత్రి జూపల్లినే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. పేరుకేమో ప్రజాపాలన.. చేస్తున్నది ప్రతీకార పాలన అని విమర్శించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని ఫ్యాక్షన్ సంస్కృతిని మంత్రి జూపల్లి కృష్ణారావు కొల్లాపూర్‌లో తీసుకొచ్చారన్నారు. జనవరిలో మల్లేష్ యాదవ్, ఇప్పుడు శ్రీధర్‌రెడ్డి హత్యకు కారణమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి ప్రమేయం, ప్రోద్బలం లేకుండా ఆయన అనుచరులు ఇంత దారుణాలకు తెగబడరని అన్నారు. స్థానిక పోలీసులపై తమకు నమ్మకం లేదని, వరుస హత్యలపై ప్రత్యేక దర్యాప్తు సంస్థ ఏర్పాటు లేదా జ్యుడీషియల్ విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. ఇదే దాడుల సంస్కృతి కొనసాగితే తమ కార్యకర్తలను కూడా తాము నియంత్రించలేమన్నారు. హత్యా రాజకీయాలు కొనసాగితే మంత్రులు, ఎమ్మెల్యేల ఇండ్ల ముట్టడికి వెనుకాడబోమని చెప్పారు.

మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. శ్రీధర్ రెడ్డి హత్య ముమ్మాటికీ రాజకీయ హత్య అని అన్నారు. అతని రాజకీయ ఎదుగుదలను గిట్టని కొందరు వ్యక్తులు మంత్రి ప్రోద్బలంతోనే హత్య చేశారని ఆరోపించారు. శ్రీధర్‌రెడ్డి హత్యపై సీబీఐ విచారణ చేపట్టి మంత్రి జూపల్లి కృష్ణారావును బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు జరిగిన ప్రతిసారీ ఇలాంటి సంఘటనలు జరుగుతూనే ఉన్నాయని వాటిని కట్టడి చేయాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. అంతకు ముందు శ్రీధర్‌రెడ్డి హత్యకు నిరసనగా మండల కేంద్రంలో రాస్తారోకో చేశారు. ర్యాలీగా లక్ష్మీపల్లికి వెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు.

ఇండియా ఫోరందే అధికారం

(మొదటిపేజీ తరువాయి)

మీడియాతో మాట్లాడారు. దేశ రాజధాని ఢిల్లీలోని ఏడు సీట్లకు ఏడూ ఇండియా ఫోరమే గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. రాజ్యాంగం, రిజర్వేషన్లపై మోడీ, బీజేపీ దాడి చేస్తోందని ఫైర్ అయ్యారు. మోడీ ప్రధానిగా 22 మంది పారిశ్రామికవేత్తల ప్రయోజనాల కోసమే పని చేశారని విమర్శించారు. దేశ సంపదను అదానీకి దోచిపెట్టారని ఆరోపించారు. దళితులు, ఆదివాసీలు, వెనకబడిన వర్గాలకు ఈ ఎన్నికలు అత్యంత కీలకమని రాహుల్ వ్యాఖ్యానించారు.

రేపే ఆరో దశ పోలింగ్

(మొదటిపేజీ తరువాయి)

ఎనిమిది, హర్యానాలో పది, ఢిల్లీలో ఏడు, పశ్చిమ బెంగాల్‌లో ఎనిమిది, జార్ఖండ్‌లో నాలుగు, ఒడిశాలో ఆరు స్థానాలకు పోలింగ్ జరగనుంది. అయితే మూడో దశ (మే 6)లో జరగాల్సిన జమ్మూకాశ్మీర్‌లోని అనంతనాగ్ లోక్‌సభ నియోజకవర్గం పోలింగ్, మే 25 ఆరో దశ పోలింగ్ కు మార్చారు. జమ్మూకాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ, హర్యానా మాజీ ముఖ్యమంత్రి మనోహర్ లాల్ కట్టర్, కాంగ్రెస్ నేతలు కన్హయ్య కుమార్, దీపేందర్ సింగ్ హుడా, బీజేపీ నేత మనోజ్ తివారీ బరిలో ఉన్నారు.

ఐఐటీల్లో చదివినా కొలువుల్లేవ్

(మొదటిపేజీ తరువాయి)

యువ గ్రాడ్యుయేట్లు ఎదుర్కొంటున్న ఎన్నడూ లేని విధంగా ఉద్యోగ సంక్షోభం నెలకొంది" అని ధీరజ్ సింగ్ తెలిపారు.

ఐఐటీ ఢిల్లీలో గత ఐదేండ్లలో 22 శాతం మంది విద్యార్థులకు ఉద్యోగాలు దక్కకపోగా, 2024కు వచ్చేసరికి 40 శాతం మందికి అదే పరిస్థితి ఎదురైంది. గత రెండేండ్లలో 600 మందికి ఉద్యోగాలు దక్కలేదు. 2022 నుంచి 2024 వరకు పాత తొమ్మిది ఐఐటీల్లో నమోదు చేసుకున్న విద్యార్థుల సంఖ్య 1.2 రెట్లు పెరగ్గా, ఉద్యోగాలు సాధించనివారి సంఖ్య 2.1 రెట్లు పెరిగింది. అలాగే, నూతన ఐఐటీల్లో నమోదిత విద్యార్థుల సంఖ్య 1.3 రెట్లు పెరిగింది. కానీ ఉద్యోగాలు దక్కని విద్యార్థుల సంఖ్య కూడా 3.8 రెట్లు పెరిగింది. ఈ సంక్షోభం విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతోంది. ఈ ఏడాది ఆరుగురు ఐఐటీ విద్యార్థులు ఆత్మహత్య చేసుకోగా, అనేక మంది తీవ్రమైన ఒత్తిడి, ఆందోళన వంటి సమస్యలు ఎదుర్కొంటున్నట్టు పలు నివేదికలు పేర్కొంటున్నాయి.

కెమికల్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు

థానే (మహారాష్ట్ర) : మహారాష్ట్రలో భారీ పేలుడు సంభవించింది. థానే సమీపంలోని డొంబ్లివిలోని ఎంఐడీసీ ప్రాంతంలో ఓ కెమికల్ ఫ్యాక్టరీలోని బాయిలర్‌లో గురువారం అమాంతంగా.. మంటలు చెలరేగాయి. అనంతరం భారీ పేలుడు సంభవించడంతో 8 మంది కార్మికులు మృతి చెందారు. 60 మందికి పైగా గాయాలయ్యాయి. ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ వ్యాపించింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఎనిమిది ఫైర్ ఇంజన్ల ద్వారా మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో గాయపడిన, మంటల్లో చిక్కుకున్న వారి గురించి ఎలాంటి సమాచారం తెలియలేదు. ఇంకా పూర్తి సమాచారం తెలియాల్సి ఉందని అధికారులు తెలిపారు. క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించారు. వీరిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నదని వైద్యులు తెలిపారు. ప్రమాద ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

మత్తెక్కింది..నిజమే

(మొదటిపేజీ తరువాయి)


పాజిటివ్‌గా తేలినట్టు బెంగళూరు పోలీసులు వెల్లడించారు. పలువురు నటుల రక్త నమూనాల్లో మాదక ద్రవ్యాల ఆనవాళ్లు లభ్యమైనట్టు తెలిపారు. నగర శివారులో ఆదివారం రాత్రి నిర్వహించిన రేవ్ పార్టీని పోలీసులు భగ్నం చేసిన విషయం తెలిసిందే. తెలుగు సినీ రంగానికి చెందిన కొందరు నటులు, బుల్లితెర నటులు, మోడల్స్, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరైనట్టు పోలీసులు ఇప్పటికే వెల్లడించారు. వారంతా మత్తు పదార్థాలు తీసుకున్నారో.. లేదో పరీక్షించడానికి రక్తనమూనాలు సేకరించి ప్రయోగశాల కు పంపించామని తెలిపారు. ఈక్రమంలో తాజాగా డ్రగ్స్ పరీక్షల వివరాలు వెల్లడించారు.

ఐపీఎల్‌లో నేడు
హైదరాబాద్ X రాజస్థాన్
వేదిక : చెన్నై, రా॥ 7.30
స్టార్‌స్పోర్ట్స్‌లో ప్రసారం..



నైట్‌రైడర్స్ పిలుస్తోంది!

- ఫైనల్లో చోటు కోసం రైజర్స్, రాయల్స్ తహతహ
- నేడు ఐపీఎల్ క్వాలిఫయర్ 2 పోరు
- చెపాక్‌లో సన్‌రైజర్స్, రాయల్స్ అమీతుమీ



ఐపీఎల్ 17వ సీజన్ ఉత్తమ బ్యాటింగ్ జట్లలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఒకటి. 16 సీజన్ల ఐపీఎల్‌లో అత్యధిక స్కోరును సన్‌రైజర్స్ హైదరాబాద్ ఈ సీజన్‌లో ఏకంగా మూడు సార్లు తిరగరాసింది. రికార్డులు బద్దలు కొడుతూ, ఆ రికార్డులను మళ్లీ తిరగరాస్తూ సాగింది సన్‌రైజర్స్ బ్యాటింగ్ విధ్వంసం. పవర్‌ప్లేలోనూ ఏకంగా రెండు సార్లు 100 ప్లస్ పరుగులు చేసింది.

సన్‌రైజర్స్ తరహా విధ్వంసక బ్యాటింగ్ లేకపోయినా.. ఐపీఎల్ 17వ సీజన్‌లోనే అత్యుత్తమ బౌలింగ్ బృందం రాజస్థాన్ రాయల్స్ సొంతం. నాణ్యమైన ఇద్దరు స్పిన్నర్లు, ప్రపంచ శ్రేణి లెఫ్ట్ ఆర్మ్ పేసర్‌తో రాయల్స్ అద్భుతాలు చేసింది. పదునైన పేస్, మాయతో ప్రత్యర్థులను తికమకపెట్టింది. ఈ సీజన్లో రాయల్స్ బౌలర్ల దెబ్బకు దాదాపుగా అన్ని జట్లూ తలొంచాయి!.

ఉత్తమ బ్యాటర్లతో ఉత్తమ బౌలర్లు నేడు చెన్నై చెపాక్ స్టేడియంలో అమీతుమీకి సిద్ధమయ్యారు. క్వాలిఫయర్ 2లో విజయం సాధించిన టైటిల్ పోరులో కోల్‌కత నైట్‌రైడర్స్‌ను ఢీకొట్టేందుకు ఇరు జట్లు తహతహ లాడుతున్నాయి. సన్‌రైజర్స్ బ్యాటర్లు వర్సెస్ రాయల్స్ బౌలర్లుగా సాగుతున్న ఈ సమరంలో ఎవరు పైచేయి సాధిస్తారో చూడాలి.



నవతెలంగాణ-చెన్నై

సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ నేడు ఐపీఎల్ క్వాలిఫయర్ 2లో చావోరేవో తేల్చుకోనున్నాయి. ఐపీఎల్ ఫైనల్స్‌కు చేరుకునే మార్గంలో.. సన్‌రైజర్స్ హైదరాబాద్ తొలుత క్వాలిఫయర్ 1లో కోల్‌కత నైట్‌రైడర్స్ చేతిలో పరాజయం పాలైంది. ఎలిమినేటర్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూర్‌ను ఓడించిన రాజస్థాన్ రాయల్స్ క్వాలిఫయర్ 2కు చేరుకుంది. వరుసగా నాలుగు మ్యాచుల్లో ఓటముల పరంపరకు తెరదించిన రాజస్థాన్ రాయల్స్ నేడు క్వాలిఫయర్ 2లోనూ అదే జోరు చూపించేందుకు సిద్ధమవుతోంది. మొదటాలో నిరాశపరిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నేడు చెపాక్‌లో సూపర్ విక్టరీపై కన్నేసింది. క్వాలిఫయర్ 2 విజేత ఆదివారం ఐపీఎల్ 17 ఫైనల్లో కోల్‌కత నైట్‌రైడర్స్‌తో ఢీకొట్టనుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ క్వాలిఫయర్ 2 పోరు నేడు.

ఆ ఇద్దరు మెరవాలి : సన్‌రైజర్స్ హైదరాబాద్ విధ్వంసక బ్యాటింగ్ మంత్రకు కారణం ఓపెనర్లు. ట్రావిశ్ హెడ్, అభిషేక్ శర్మలు పవర్‌ప్లేలో పిండుకునే పరుగులతో సన్‌రైజర్స్ హైదరాబాద్ అలవోకగా భారీ స్కోర్లు సాధించింది. కీలక క్వాలిఫయర్ 2లో హెడ్, శర్మ రాణించటం కీలకం. అభిషేక్ శర్మ ఈ సీజన్లో ఏ ఇన్నింగ్స్‌లోనూ 30 బంతులు ఆడలేదు. అయినా, 500 పరుగుల చేరువలో ఉన్నాడు. పవర్‌ప్లేలో రాయల్స్ పేసర్లను ఓపెనర్లు చిత్తు చేస్తే సన్‌రైజర్స్‌కు ఎదురుండదు. వరుసగా రెండు మ్యాచుల్లో డకౌట్‌గా నిష్క్రమించిన ట్రావిశ్ హెడ్ నేడు ఎలా ఆడతాడో చూడాలి. మిడిల్ ఓవర్లలో క్లాసెన్, నితీశ్, త్రిపాఠి త్రయం స్పిన్ ద్వయం అశ్విన్, చాహల్‌ను ఎదుర్కోవాల్సి ఉంటుంది. చెపాక్ పిచ్‌పై సహజంగానే ఈ ఇద్దరు ప్రమాదకారులు. క్లాసెన్, నితీశ్, అబ్దుల్ సమద్ స్పిన్ వార్‌కు సిద్ధంగా ఉన్నారు. నాల్గో విదేశీ ఆటగాడి కోటాలో గ్లెన్ ఫిలిప్స్ జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. స్వల్ప స్కోర్ల చెపాక్‌లో అదనపు బ్యాటర్ అవసరం అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఎడన్ మార్‌క్రామ్ సైతం అవకాశం కోసం ఎదురుచూస్తున్నాడు. విజయకాంత్ స్థానంలో స్పిన్ వనరులుగా మార్కండెను వాడుకునే వీలుంది. పాట్ కమిన్స్, నటరాజన్, భువనేశ్వర్‌లు మంచి ఫామ్‌లో ఉండటం హైదరాబాద్‌కు అదనపు బలం.

సమిష్టి ప్రదర్శనపై.. : రాజస్థాన్ రాయల్స్ సమిష్టి ప్రదర్శనపై ఆధారపడి ఉంది. జోశ్ బట్లర్ దూరమవటం రాయల్స్‌కు గట్టి ఎదురుదెబ్బ. యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్, కెప్టెన్ సంజు శాంసన్ ఇద్దరూ ఫామ్‌లోకి రావటంతో రాయల్స్ శిబిరంలో జోశ్ పెరిగింది. రియాన్ పరాగ్ నిలకడగా రాణిస్తూ మిడిల్ ఆర్డర్ బ్యాటింగ్ భారం మోస్తున్నాడు. ధ్రువ్ జురెల్, హెట్‌మయర్ సైతం అంచనాలు అందుకుంటే రాయల్స్‌కు తిరుగుండదు. ట్రెంట్ బౌల్ట్ పదునైన పేస్, అశ్విన్-చాహల్ జోడీ మాయ రాయల్స్ ప్రధాన బలం. ఈ ముగ్గురు వికెట్ల వేటలో రాణించటంపైనే రాజస్థాన్ విజయావకాశాలు ఎక్కువగా ఆధారపడి ఉన్నాయి. సందీప్ శర్మను తక్కువ అంచనా వేయడానికి వీల్లేదు. ఈ సీజన్‌లో సందీప్ శర్మ విస్మరించలేని ప్రదర్శన చేశాడు.

పిచ్, వాతావరణం : చెన్నై చెపాక్ పిచ్ స్వభావరీత్యా నెమ్మదిగా స్పందిస్తుంది. నాణ్యమైన స్పిన్నర్లు ఇక్కడ మ్యాచ్ ఫలితాలను ప్రభావితం చేయగలరు. రెండో ఇన్నింగ్స్ సమయంలో మంచు ప్రభావం సైతం ఉంటుంది. టాస్ నెగ్గిన తొలుత బౌలింగ్ ఎంచుకునే అవకాశం ఉంది. ఈ సీజన్‌లో ఇక్కడ జరిగిన ఏడు మ్యాచుల్లో ఐదింట రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేసిన జట్టు విజయం సాధించింది. ఇక్కడ సూపర్‌కింగ్స్ చేతిలో సన్‌రైజర్స్, రాయల్స్ పరాజయాలు చవిచూశాయి.

తుది జట్లు (అంచనా)

సన్‌రైజర్స్ హైదరాబాద్ : ట్రావిశ్ హెడ్, అభిషేక్ శర్మ, రాహుల్ త్రిపాఠి, గ్లెన్ ఫిలిప్స్, నితీశ్ కుమార్ రెడ్డి, హెన్రిచ్ క్లాసెన్ (వికెట్ కీపర్), అబ్దుల్ సమద్, షాబాజ్ అహ్మద్, పాట్ కమిన్స్ (కెప్టెన్), భువనేశ్వర్ కుమార్, టి నటరాజన్.

రాజస్థాన్ రాయల్స్ : యశస్వి జైస్వాల్, టామ్, సంజు శాంసన్ (కెప్టెన్, వికెట్ కీపర్), రియాన్ పరాగ్, ధ్రువ్ జురెల్, షిమ్రోన్ హెట్‌మయర్, రోవ్‌మాన్ పావెల్, అశ్విన్, ట్రెంట్ బౌల్ట్, అవేశ్ ఖాన్, సందీప్ శర్మ, యుజ్వేంద్ర చాహల్.

చెమటోడ్చిన సింధు!

- అష్మిత అదిరే విజయం
- మలేషియా మాస్టర్స్ 2024



కౌలాలంపూర్ : వరల్డ్ నం.15, భారత అగ్రశ్రేణి షట్లర్ పి.వి సింధు మలేషియా మాస్టర్స్‌లో చెమటోడ్చింది. గురువారం జరిగిన మహిళల సింగిల్స్ ప్రీ క్వార్టర్‌ఫైనల్స్ మ్యాచ్‌లో పి.వి సింధు 2-1తో గట్టెక్కింది. వరల్డ్ నం.54 దక్షిణ కొరియా షట్లర్ సిమ్ యు జిన్‌పై 59 నిమిషాల మ్యాచ్‌లో గట్టెక్కింది. 21-13, 12-21, 14-21తో పి.వి సింధు మూడు గేముల పాటు పోరాడింది. మరోవైపు అష్మిత చాలిహ ప్రీ క్వార్టర్స్‌లో అదిరే విజయం సాధించింది. అమెరికా షట్లర్ బీవెన్ జాంగ్‌ను చిత్తు చేసి క్వార్టర్‌ఫైనల్లోకి ప్రవేశించింది. మూడో సీడ్ చాలిహ 19-21, 21-16, 12-21తో చాలిహ ముందు తేలిపోయింది. పురుషుల సింగిల్స్‌లో కిరణ్ జార్జ్ నిరాశపరిచాడు. 13-21, 18-21తో వరుస గేముల్లో ఐదో సీడ్ జియ (మలేషియా) చేతిలో ఓటమి చెందాడు. పురుషుల డబుల్స్‌లో కృష్ణ ప్రసాద్, సాయిప్రతీక్ జోడీ 11-21, 9-21తో చేతులెత్తేసింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో సుమిత్ రెడ్డి, సిక్కి రెడ్డి జంట సైతం 9-21, 15-21తో ఓటమిపాలైంది. మహిళల డబుల్స్‌లో సిమ్రన్ సింగ్, రితికా ఠాకూర్‌లు 17-21, 11-21తో వరుస గేముల్లో రెండో సీడ్ జంట చేతిలో మట్టికరిచారు. ఏడో సీడ్ ట్రెసా జాలి, పుల్లెల గాయత్రి జంట 18-21, 22-20, 14-21తో మూడు గేముల పోరులో పోరాడి ఓడింది.

కోచ్ రేసులో లేము!

- పాంటింగ్,లాంగర్ వెల్లడి



న్యూఢిల్లీ : ఐపీఎల్ 17వ సీజన్ మే 26న ముగియనుంది. మే 27న భారత జట్టు చీఫ్ కోచ్ పదవికి దరఖాస్తులు చేసుకునేందుకు తుది గడువు. కోల్‌కత నైట్‌రైడర్స్ మెంటార్ గౌతం గంభీర్‌ను బీసీసీఐ సంప్రదించినట్టు వార్తలు వచ్చినట్టే.. రికీ పాంటింగ్, జస్టిన్ లాంగర్, స్టీఫెన్ ఫ్లెమింగ్‌లను సైతం బోర్డు వర్గాలు కలిసినట్టు సమాచారం. భారత క్రికెట్ చీఫ్ కోచ్ పదవి రేసులో ప్రస్తుతానికి లేమని రికీ పాంటింగ్, జస్టిన్ లాంగర్ తెలిపారు. 'ఇలాంటి వార్తలు ముందుగా సోషల్ మీడియాలోనే ముందుగా చూస్తాం. ఐపీఎల్ సందర్భంగా చిట్‌చాట్‌లో ఆసక్తి ఉందా అని అడిగిన మాట వాస్తవమే. ఓ జాతీయ జట్టుకు చీఫ్ కోచ్‌గా పని చేయడానికి ఇష్టపడతాను. కానీ ఇప్పుడు నా లైఫ్‌స్టయిల్‌కు చీఫ్ కోచ్ పదవి సరిపడదు. ఐపీఎల్, ఆసీస్‌లో టెలివిజన్ బాధ్యతలు ఉన్నాయి. ఏడాదికి 9-10 నెలలు కుటుంబానికి దూరంగా ఉండే పరిస్థితులు లేవు' అని పాంటింగ్ అన్నాడు. జస్టిన్ లాంగర్ సైతం భారత మెన్స్ జట్టుకు శిక్షణ సారథ్యం వహించేందుకు సిద్ధంగా లేనట్టు తెలిపాడు. ఈ విషయంపై కెఎల్ రాహుల్‌తో ఓసారి మాట్లాడాడు. 'ఐపీఎల్ జట్టులో ఒత్తిడి, పాలిటిక్స్ ఎలా ఉంటాయో మీకు తెలుసు. భారత జట్టు చీఫ్ కోచ్‌గా అందుకు వెయ్యి రెట్లు ఎక్కువ ఒత్తిడి, పాలిటిక్స్ ఉంటాయి' అని రాహుల్ నాతో చెప్పాడు. ఇక స్టీఫెన్ ఫ్లెమింగ్ సైతం చీఫ్ కోచ్ పదవికి దరఖాస్తు చేయలేదని చెన్నై సూపర్‌కింగ్స్ సీఈవో కాశీ విశ్వనాథ్ తెలిపారు. సాధారణ సంభాషణలో అడుగగా.. ఆసక్తి లేదని ఫ్లెమింగ్ తెలిపినట్టు కాశీ విశ్వనాథన్ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించాడు.

బుజ్జితో భైరవ చేసిన ప్రయాణం అద్భుతం


ప్రభాస్

ప్రభాస్ నటిస్తున్న గ్లోబల్ ప్రాజెక్ట్ 'కల్కి 2898 ఎ.డి.' నిర్మాతలు కస్టమ్-మేడ్ వాహనాన్ని విడుదల చేయడానికి హైదరాబాద్‌లో ఒక వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే బుజ్జిని ప్రపంచానికి పరిచయం చేయడానికి దాదాపు 1 నిమిషం నిడివి గల టీజర్‌ను కూడా విడుదల చేశారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో జరిగిన ఈ వేడుకకు భారీ స్థాయిలో ఆహుతులు హాజరయ్యారు. రెగ్యులర్ ఫిల్మ్ ఈవెంట్‌ల మాదిరిగా కాకుండా ఈ ఈవెంట్‌లో బైకర్లు కొన్ని అద్భుతమైన విన్యాసాలు చేశారు. అమెరికాస్ గాట్ టాలెంట్ సీజన్ 2ను గెలుచుకున్న ముంబైకి చెందిన వి.అన్‌బీటబుల్ జట్టు వేదికపై ప్రభాస్ మెడ్లీపై ప్రదర్శన ఇవ్వడం హైలైట్‌గా నిలిచింది.

కస్టమ్ మేడ్ వెహికల్ బుజ్జి బిల్డింగ్ వెనుక ఉన్న టీమ్‌ని నాగ్ అశ్విన్ పరిచయం చేశాడు. 'బుజ్జి పేరు చిన్నగా అనిపించినా అది మాకు చాలా ప్రత్యేకమైనది. కల్కి 2898 ఎడి తీయడం చాలా కష్టమైన చిత్రం. నేను ఇంజనీరింగ్ చేయలేదు. నేను సహాయం కోసం ఆనంద్ మహీంద్రాకు ట్వీట్ చేసాను. ఆయన తన బృందాన్ని యాక్టివేట్ చేశాడు. వారు మమ్మల్ని కోయంబత్తూర్‌లోని జయం మోటార్స్‌కు తీసుకువెళ్లారు. ఇది చాలా ప్రయోగాత్మక రేసింగ్ కార్-బిల్డింగ్ కంపెనీ. ఇలాంటి ఫీచర్లతో కూడిన కారును తయారు చేసేందుకు భారీ పరిశోధన అవసరం. కారు భారీగా ఉంది. మేము దానిని కల్కి, భైరవ కోసం సిద్ధం చేశాం' అని దర్శకుడు నాగ్ అశ్విన్ తెలిపారు.

ఈ సందర్భంగా ప్రభాస్ మాట్లాడుతూ, "నా దర్శకుడు నాగ్ అశ్విన్ నన్ను 3 సంవత్సరాలు టార్చర్ పెట్టాడు. ఈ కార్యక్రమానికి క్యాజువల్‌గా రావాలనుకున్నాను. కానీ నాగ్ అశ్విన్ నన్ను ఈ విన్యాసాలు చేసేలా చేశాడు. క్యూరియాసిటీని పెంచడానికి 'ఎవరో స్పెషల్' అనే ట్వీట్‌ను పోస్ట్ చేయాలనేది నా దర్శకుడి ఆలోచన. బుజ్జి చాలా ప్రత్యేకం. బుజ్జి టీజర్ మీకు నచ్చిందని ఆశిస్తున్నాను. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ వంటి దిగ్గజాలతో కలిసి పనిచేసే అవకాశం రావడం నా అదృష్టం. ఈ ఇద్దరు నటుల ద్వారా యావత్ భారతదేశం స్ఫూర్తి పొందింది. దీపిక అత్యంత అందమైన సూపర్ స్టార్. ఆమె అంతర్జాతీయ సినిమాలు, అంతర్జాతీయ ప్రకటనలు చేస్తోంది. ఆమె సినిమాలో నటించడం మా అదృష్టం. దిశా హాట్ స్టార్. మా ప్రొడ్యూసర్ అశ్వినీ దత్ మాపై చాలా నమ్మకం ఉంచారు. బడ్జెట్ గురించి ఎప్పుడూ పట్టించుకోలేదు. 50 ఏళ్లుగా ఇండస్ట్రీలో కొనసాగుతున్న ఏకైక నిర్మాత. అదృష్టవశాత్తూ, ఆయన ఇద్దరు కుమార్తెలు కూడా సినిమా అంటే తమ తండ్రికి సమానమైన ప్యాషన్, ధైర్యం కలిగి ఉన్నారు. వారు పనిచేసే విధానం చూసి మనమందరం స్ఫూర్తి పొందాలి. స్వప్న, ప్రియాంకలకు ధన్యవాదాలు. బుజ్జి మరో సూపర్ స్టార్. బుజ్జితో చేసిన ప్రయాణం అద్భుతం' అని అన్నారు.

నవచిత్రం

సూసేకి అగ్గిరవ్వ మాదిరి ఉంటాడే


రష్మిక మందన్న

ఇటీవలే 'పుష్ప పుష్ప పుష్ప రాజ్' అంటూ తొలి లిరికల్ సాంగ్‌తో ప్రపంచవ్యాప్త శ్రోతలను అలరించి.. యూట్యూబ్ వ్యూస్‌లో ఆల్ టైమ్ రికార్డులు నెలకొల్పిన 'పుష్ప-2 ది రూల్'లోని పుష్పరాజ్ టైటిల్ సాంగ్ ఇంకా అంతటా మారుమోగుతూనే ఉంది. తాజాగా మరో లిరికల్ అప్‌డేట్ వచ్చింది. పుష్పరాజ్ జోడి అయిన శ్రీవల్లి పుష్పరాజ్‌తో కలిసి పాడుకున్న మెలోడి సాంగ్‌ను కపుల్ సాంగ్‌గా ఈ నెల 29న ఉదయం 11:07 నిమిషాలకు విడుదల చేయనున్నారు. దీనికి సంబంధించిన ప్రోమోను గురువారం విడుదల చేశారు. ప్రోమోలో కేశవ వాయిస్‌తో సెకండ్ సాంగ్ గురించి రష్మికను అడుగుతాడు. మేకప్ వేసుకునేందుకు సిద్ధంగా ఉన్న శ్రీవల్లి 'సూసేకి అగ్గిరవ్వ మాదిరి ఉంటాడే నా సామీలా వుంటాడే నా సామి అంటూ ఆమె పాడుతూ ఐకానిక్ స్టెప్పుతో అలరించింది. ఈ ప్రోమో చూసి సాంగ్ అదిరిపోయే మెలోడిలా ఉండబోతుందని అందరూ అంచనా వేస్తున్నారు. అల్లుఅర్జున్, సుకుమార్ కాంబోలో రాబోతున్న ఈ చిత్రంపై సర్వత్రా భారీ అంచనాలు ఉన్నాయి. ఈ ఏడాది ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఈ చిత్రాన్ని వరల్డ్ వైడ్‌గా విడుదల చేయబోతున్నారు. ఫహాద్ ఫాజిల్, ధనుంజయ్, సునీల్, అనసూయ భరద్వాజ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కథ-కథనం-దర్శకత్వం: సుకుమార్.బి, నిర్మాతలు: నవీన్ ఏర్నేని, వై రవిశంకర్, సినిమాటోగ్రఫర్: మిరోస్లా క్యూబా బ్రోజెక్, సంగీతం: దేవి శ్రీ ప్రసాద్.



ఛాలెంజింగ్ స్క్రిప్ట్‌తో చేసిన సినిమా : దిల్ రాజు

ఆశిష్, వైష్ణవి చైతన్య హీరో, హీరోయిన్లుగా శిరీష్ సమర్పణలో దిల్ రాజు ప్రొడక్షన్స్ బ్యానర్ మీద హర్షిత్ రెడ్డి, హన్షిత, నాగ మల్లిడి నిర్మించిన చిత్రం 'లవ్ మీ'. ఈ చిత్రానికి అరుణ్ భీమవరపు దర్శకత్వం వహించారు. 'ఇఫ్ యు డేర్' అనేది ఉప శీర్షిక. ఈ హారర్ థ్రిల్లర్‌ను ప్రపంచ వ్యాప్తంగా ఈనెల 25న గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు.

ఈ సందర్భంగా చిత్ర బృందం నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ, 'ఆశిష్ హండ్రెడ్ పర్సెంట్ ప్రామిసింగ్ పర్సనాలిటీ. ఇలాంటి యంగ్ హీరో ఈ బ్యానర్‌లో వర్క్ చేస్తే మంచి ఫలితం రావటం తథ్యం. ఇది తనకు బిగినింగ్ మాత్రమే. డైరెక్టర్ అరుణ్‌ని కలిశాను. కొత్త వాళ్లతో సినిమా చేసే ధైర్యం దిల్ రాజు అండ్ టీమ్‌కి మాత్రమే సాధ్యం. బేబీతో ఓ ఊపు ఊపేసిన వైష్ణవి చైతన్య ఇందులో చక్కగా నటించిందని ట్రైలర్ చూస్తుంటే అర్థమైంది' అని అన్నారు. 'లవ్ మీ ఇఫ్ యు డేర్‌కి సీక్వెల్‌గా కిల్ మీ ఇఫ్ యు లవ్ అనే సీక్వెల్ కూడా ఉంది. త్వరగా ఆశిష్‌తో దాన్ని స్టార్ట్ చేయాలని కోరుకుంటున్నాను. దిల్ రాజు, శిరీష్‌కి స్పెషల్ థ్యాంక్స్. ఈ మూవీలో ప్రియ అనే పాత్ర రాసుకునే సమయంలో వైష్ణవి చైతన్యనే అనుకున్నాను. ఈనెల 25న ఆడియెన్స్ ఓ మ్యాజిక్‌ను చూడబోతున్నారు' అని దర్శకుడు అరుణ్ భీమవరపు చెప్పారు.

మ్యూజిక్ డైరెక్టర్ ఎం.ఎం.కీరవాణి మాట్లాడుతూ, 'సాధారణంగా నాన్ లీనియర్ నెరేషన్ అంటే అర్థం తెలియని దర్శకులుండరు. అటువంటిది అరుణ్ భీమవరపు.. లవ్ మీ సినిమాతో నాన్ లీనియర్ నేరేషన్‌కు కొత్త నిర్వచనాన్నిచ్చారు. చాలా డీప్‌గా వెళ్లారు. సినిమా మంచి విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

హీరోయిన్ వైష్ణవి చైతన్య మాట్లాడుతూ, "లవ్ మీ ఇఫ్ యు డేర్ సినిమా కోసం అందరూ చాలా కష్టపడ్డారు. ఆ కష్టం చూసి చాలా మోటివేట్ అయ్యాను. దర్శకుడు అరుణ్‌గ చాలా మైండ్‌ఫుల్ పర్సన్. చాలా విషయాలను నేర్చుకున్నాను' అని తెలిపారు. 'నాది, శిరీష్, లక్ష్మణ్ జర్నీ గురించి అందరికీ తెలిసిందే. ఎక్కడో ఆటో మొబైల్ ఫీల్డ్ నుంచి వచ్చి సినిమాపై ఆసక్తితో డిస్ట్రిబ్యూటర్‌గా ప్రారంభించి 20 ఏళ్లు పూర్తి చేశాం. 'లవ్ మీ' డిఫరెంట్ సినిమా. ఛాలెంజింగ్ స్క్రిప్ట్. అరుణ్ సినిమాను డ్రైవ్ చేసిన విధానం సూపర్బ్. కొత్తగా సినిమాను ట్రై చేశారు. ఆర్టిస్టులు, టెక్నీషియన్స్ కలిసి ఫైనల్‌గా అద్భుతమైన అవుట్‌ఫుట్ ఇచ్చారు' అని నిర్మాత దిల్ రాజు చెప్పారు.

లవ్ మీ.. డిఫరెంట్ మూవీ


ఆశిష్

'ఇది వరకు చేసిన సినిమాలా కాకుండా 'లవ్ మీ' చిత్రంలో డార్క్ తరహాలో నా క్యారెక్టర్ ఉంటుంది. యూనిక్ క్యారెక్టర్. ఎవరైనా ఓ పని చేయొద్దని అంటే అదే పని చేసే పాత్రలో కనిపిస్తాను. ఇందులో యూ ట్యూబర్‌గా కనిపిస్తాను. యూ ట్యూబ్‌లో స్టోరీస్ అప్‌లోడ్ చేసే హీరో దగ్గరికీ ఓ దెయ్యానికి సంబంధించిన స్టోరీ వస్తుంది. అప్పుడు అతని జీవితంలో ఏం జరిగిందనేదే కథ. అసలు హీరో ఏం ఆలోచిస్తున్నాడు.. ఏం చేస్తాడనేది అతని పక్కనున్న వాళ్లే ఊహించలేరు... నువ్వు నీలా ఉండు అని చెప్పే క్యారెక్టర్‌లో కనిపిస్తాను. మా సినిమాలో దివ్యావతినే దెయ్యం పాత్రలో నటించింది. వైష్ణవి మరో హీరోయిన్‌గా కనిపిస్తారు. సినిమాలో ఐదారుగురు హీరోయిన్స్ ఉంటారు. సినిమా మొత్తంగా అందరూ కనిపించరు. గెస్ట్‌గా కనిపిస్తారు. డైరెక్టర్ అరుణ్ ఓ నవలా రచయిత. 'లవ్ మీ' స్టోరీని ఆయన నాకు చెప్పినప్పుడు నా క్యారెక్టర్‌ను వివరించిన తీరు నాకు బాగా నచ్చింది. ప్రతి క్యారెక్టర్‌లో ఓ సమస్య ఉంటుంది. నాదేమో సమస్యకు పరిష్కా రాన్ని వెతుక్కునే పాత్ర. ఇందులో హర్రర్ అనేది ఓ భాగం మాత్రమే. మంచి లవ్ స్టోరీ కూడా ఉంటుంది. ఇందులో వైష్ణవి దెయ్యం కాదు.. సినిమాలో చాలా సర్‌ప్రైజ్‌లున్నాయి. ప్రేక్షకులకు ఈ సినిమా కచ్చితంగా నచ్చుతుందనే నమ్మకం ఉంది' అని హీరో ఆశిష్ చెప్పారు.

దర్శకుడిగా మారుతున్న కొరియోగ్రాఫర్ సతీష్‌రాజ్



తెలుగు తెరపై ఇప్పటిదాకా పలువురు కొరియోగ్రాఫర్‌లు దర్శకులుగా మారారు. ప్రభుదేవా, లారెన్స్, విజయ్ బిన్నీ, గణేష్ మాస్టర్ లాంటి కొరియోగ్రాఫర్స్ దర్శకులుగా మారి భారీ సినిమాలను రూపొందించారు. వీరి బాటలోనే మరో కొరియోగ్రాఫర్ సతీష్ రాజ్ కూడా చేరబోతున్నారు. ఈ నేపథ్యంలోనే ఎస్ ఆర్ మూవీ జంక్షన్ పేరుతో ఓ బ్యానర్‌ను స్థాపించారు. ఈ బ్యానర్ లోగోను నటుడు మురళీ మోహన్ ఆవిష్కరించారు.

సతీష్ రాజ్ సాయి బాబా భక్తుడు అవడంతో స్వీయ దర్శకత్వంలో సినిమా ప్రారంభించే ముందు తన ఇష్టదైవమైన సాయి బాబాకు అంకితం ఇవ్వాలనే ఆశయంతో 'శ్రద్ధ సబూరి' పేరుతో ఓ పాటను రూపొందించారు. ఈ పాటను కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్, విజయ్ బిన్నీ మాస్టర్, ఫిలిం ఛాంబర్ కార్యదర్శి దామోదర్ ప్రసాద్ కలిసి ఆవిష్కరించారు. ఒక దర్శకుడు సినిమా మొత్తాన్ని మూడు గంటల్లో చూపిస్తే కేవలం మూడు నిమిషాల్లో కథ మొత్తం అర్థమయ్యేలా ఒక్క పాటలో చూపించగలిగిన దర్శకుడే కొరియోగ్రాఫర్ అని ఈ సందర్భంగా మురళి మోహన్ అన్నారు. సతీష్ రాజ్ లాంటి కొరియోగ్రాఫర్లు దర్శకులుగా మారడం వల్ల చిత్రపరిశ్రమలో మరిన్ని మంచి సినిమాలు వస్తాయని ఆయన అన్నారు. ఫిలిం ఛాంబర్ కార్యదర్శి దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ,'ప్రతి కొరియోగ్రాఫర్ ఒక దర్శకుడే. తెలుగు సినిమా పరిశ్రమలో ప్రతిభావంతులైన కొరియోగ్రాఫర్లు చాలా మంది ఉన్నారు. అనేక మంచి అవకాశాల కోసం ఎదురు చూస్తున్నారు. అలాంటి అవకాశం ఇప్పుడు సతీష్ రాజ్ మాస్టర్‌కు వచ్చింది' అని తెలిపారు.

సతీష్ రాజ్ మాస్టర్ దర్శకుడిగా మారడం తనకెంతో సంతోషంగా ఉందని కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ అన్నారు. కొరియోగ్రాఫర్, దర్శకుడు విజయ్ బిన్నీ మాట్లాడుతూ,'అన్ని విధాలుగా అనుభవం ఉన్న సతీష్ రాజ్ దర్శకుడిగా మారడం నాకెంతో సంతోషంగా ఉంది' అని చెప్పారు. పోలంకి మాస్టర్ మాట్లాడుతూ,'సతీష్ రాజ్ మాస్టర్ దర్శకుడిగా కూడా సక్సెస్ అవుతారనే నమ్మకం ఉంది' అని తెలిపారు. ఈ వేడుకలో సంగీత దర్శకుడు చరణ్ అర్జున్, దర్శకుడు చంద్రమహేశ్, కాదంబరి కిరణ్, వినోద్ బాల, హీరోయిన్ శిరీష, నిర్మాత అర్చన తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

జాతీయస్థాయి కరాటేలో విద్యార్థుల ప్రతిభ
గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించిన క్రీడాకారులు



నవతెలంగాణ-వరంగల్ డెస్క్

జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని చెన్నూరు గ్రామానికి చెందిన క్రీడాకారులు జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా గురువారం కరాటే మాస్టర్లు మాట్లాడుతూ.. కరాటే క్రీడాకారులు పెద్ది హర్షిణి, పెద్ది ఉజ్వల్ షోటోకాన్ కరాటే, వెపన్ కటష్ విభాగంలో జాతీయస్థాయిలో విజేతలుగా నిలిచి గోల్డ్, సిల్వర్ మెడల్స్ సొంతం చేసుకున్నట్టు తెలిపారు. చెన్నూరు గ్రామానికి చెందిన పెద్ది లక్ష్మణ్ కుమార్తె హర్షిణి, కుమారుడు ఉజ్వల్ హైదరాబాద్‌లోని ఓ ప్రయివేటు పాఠశాలలో చదువుతున్నారు. ఈ నెల 19న గోవాలో యూనివర్సల్ 369 షోటోకాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా కరాటే చాంపియన్‌షిప్ టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచారు. హర్షిణి వెపన్ కటష్ విభాగంలో గోల్డ్, కటష్ విభాగంలో సిల్వర్ మెడల్, ఉజ్వల్ వెపన్ కటష్ విభాగంలో రెండు గోల్డ్ మెడల్స్ సాధించారు. చిన్నారులను హీరో సుమన్‌తో పాటు పలువురు కరాటే మాస్టర్లు అభినందించారు.

ప్రభుత్వ ఉద్యోగులా? ఉపాధి కూలీలా?

- పూర్వ వీఆర్వోలతో హరితహారం పనులు చేయించడాన్ని ఖండిస్తున్నాం
- మాతృశాఖలో వారిని సర్దుబాటు చేయాలి : గరికె ఉపేందర్‌రావు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

జూనియర్ అసిస్టెంట్లు, వార్డు ఆఫీసర్లుగా నియమితులైన పూర్వ వీఆర్వోలతో మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం క్యాతనపల్లిలో గల హరితహారం నర్సరీలో పనులు చేయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ పూర్వ వీఆర్వోల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేందర్‌రావు తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఉపాధి హామీ చట్టం కింద హరిత హారం కోసం చేపట్టాల్సిన మొక్కల పెంపకం పనులు వారికి అప్పగించడం సరిగాదని పేర్కొన్నారు. జల్లెడ పట్టిన మట్టిని ప్లాస్టిక్ కవర్లలో నింపడానికి వీఆర్వోలు ఏమైనా ఉపాధి కూలీలా? అని ప్రశ్నించారు. రెవెన్యూ శాఖలో ఆరేండ్ల నుంచి 24 ఏండ్ల అనుభవం ఉన్న వారితో ఇలాంటి పనులు చేయించడం మానవ వనరులను దుర్వినియోగం చేయడమేనని పేర్కొన్నారు. గత ప్రభుత్వ తప్పుడు, కక్షాపూరిత, అనాలోచిత విధానాల వల్ల నేడు వీఆర్వోలు నేడు తలదించుకుని బతకాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం దృష్టి సారించి దిద్దుబాటు చర్యలు చేపట్టి మాతృశాఖలోనే వీఆర్వోలకు సముచిత స్థానం కల్పించాలని కోరారు.

కలకత్తా హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

- డాక్టర్ కె.లక్ష్మణ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పశ్చిమబెంగాల్‌లో ముస్లిం ఉప కులాలకు ఇచ్చిన ఓబీసీ హోదాను రద్దు చేస్తూ కలకత్తా హైకోర్టు వెలువరించిన తీర్పును స్వాగతిస్తున్నామని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ చెప్పారు. మైనార్టీలను సంతృప్తి పరిచేందుకు బీసీల ప్రయోజనాలను తాకట్టు పెడుతున్న రాష్ట్రాలకు ఈ తీర్పు చెంపపెట్టులాంటిదన్నారు. గురువారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.

బొగ్గు ఉత్పత్తిలో సాంకేతిక సహకారం


- సింగరేణి సీఎండీతో ఆస్ట్రేలియా పెట్టుబడుల శాఖ కమిషనర్ డెనిస్ ఈటెన్ భేటీ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

సింగరేణి సంస్థ రానున్న ఐదేండ్లలో నిర్దేశించుకున్న 100 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్య సాధనకు అవసరమైన ఆధునిక మైనింగ్ టెక్నాలజీ, శాస్త్ర సాంకేతిక విషయాల్లో సహకారం అందిస్తామని ఆస్ట్రేలియా వాణిజ్య, పెట్టుబడుల శాఖ కమిషనర్ డెనిస్ ఈటెన్ అన్నారు. గురువారం సంస్థ సీఎండీ ఎన్.బలరామ్‌తో గురువారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో వీరిద్దరూ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్‌తో సింగరేణి బొగ్గు ఉత్పత్తికి సంబంధించి పలు అంశాలపై చర్చించారు. ఈసందర్భంగా బలరామ్ మాట్లాడుతూ ప్రస్తుతం సింగరేణిలో ఉపయోగిస్తున్న సాంకేతికత, ఈ ఏడాది సాధించిన రికార్డు ఉత్పత్తి, రవాణా, టర్నోవర్, సంస్థ వద్ధిరేటును ఆస్ట్రేలియా కమిషనర్‌కు వివరించారు. అలాగే సింగరేణి బొగ్గు ఉత్పత్తితో పాటు వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా థర్మల్, సోలార్ రంగాల్లోకి విజయవంతంగా అడుగుపెట్టిందని వివరించారు. వ్యాపార విస్తరణలో భాగంగా ఇతర రంగాల్లోని అవకాశాలను సైతం పూర్తిగా పరిశీలిస్తున్నట్టు గుర్తుచేశారు. గతంలో ఆస్ట్రేలియా దేశానికి చెందిన సింటార్స్ తదితర సంస్థలతో మైనింగ్, రక్షణ, సాంకేతిక విషయాల్లో సహకారం తీసుకున్న విషయాన్ని గుర్తుచేశారు. సింగరేణిలో అమలవుతున్న సాంకేతికతను, సంస్థ చేపడుతున్న నూతన వ్యాపార విస్తరణ చర్యలను స్వయంగా చూసేందుకు నవంబరులో ఆస్ట్రేలియ బృందం సింగరేణి ప్రాంతంలో పర్యటించనుందని కమిషనర్ డెనిస్ ఈటెన్ తెలిపారు.

గుర్తు తెలియని జంతువు దాడిలో..
65 గొర్రెలు మృత్యువాత

- 20గొర్రెలకు తీవ్ర గాయాలు



నవతెలంగాణ-చిన్నకోడూరు

గొర్రెల మందపై గుర్తు తెలియని జంతువు దాడి చేయగా సుమారు 65 గొర్రెలు మృత్యువాతపడ్డాయి. మరో 20 గొర్రెలకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం మాచాపూర్ గ్రామంలో జరిగింది. గొర్రెల పెంపకం దారుడు పున్నం మల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం.. రోజువారీగా తన గొర్రెలను యథావిధిగా బుధవారం చీకటి పడే సమయానికి గొర్రెల షెడ్డులో వదిలి ఇంటికి వెళ్లిపోయాడు. అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో వర్షం పడుతుండటంతో వడ్లు తడుస్తాయని బాయి వద్దకు పోయి వడ్లపై కప్పులు కప్పి, తిరిగి వస్తూ గొర్రెల మందను చూడగా ఎలాంటి సంఘటన జరగలేదు. వేకువజామున 4 గంటల సమయంలో గొర్రెల షెడ్డు వద్దకు పోయేసరికి గుర్తుతెలియని జంతువు మందలో నుంచి పారిపోయిందని తెలిపారు. ఈ విషయంపై ఫారెస్ట్ అధికారులు, పోలీసులకు సమాచారం ఇవ్వగా, సంఘటనా స్థలానికి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఇక్రముద్దీన్, సెక్షన్ ఆఫీసర్ బుచ్చయ్య, బీట్ ఆఫీసర్ శ్రీకాంత్ చేరుకొని జంతువు కాలి గుర్తులు పరిశీలించారు. హైన లేదా తోడేలు దాడి చేసి ఉండొచ్చని తెలిపారు. పరిసర ప్రాంతాల్లో బోను, సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి మంజుల మాట్లాడుతూ.. 65 గొర్లు మరణించాయని, మరో 20 గొర్లు ప్రాణాపాయ స్థితిలో ఉన్నాయన్నారు. గాయపడిన గొర్లకు చికిత్స నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎంపీపీ కూర మాణిక్య రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని బాధితునికి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కాగా, గుర్తు తెలియని జంతువు దాడి చేయడంతో గ్రామస్తులంతా భయాందోళనలో ఉన్నారు.

దేశ ప్రజల కోసం కాంగ్రెస్... కార్పొరేట్ల కోసం బీజేపీ

జై జవాన్..జై కిసాన్ మా నినాదం

- పంజాబ్ ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

దేశ ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ పని చేస్తుంటే బీజేపీ మాత్రం బహుళ జాతి కంపెనీల కోసం పని చేస్తున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. బుధవారం రాత్రి నుంచి గురువారం సాయంత్రం వరకు ఆయన పంజాబ్ రాష్ట్రంలోని ఫరీద్ కోట్ లోక్‌సభ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి అమర్జీత్ కౌర్ సాహోకు మద్దతుగా పలు సభల్లో పాల్గొని ప్రసంగించారు. బుధవారం సాయంత్రం కొట్కాపుర అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. మచకి కలన్ గ్రామంలో ప్రశ్న-సమాధానం కార్యక్రమంలో విక్రమార్క పాల్గొన్నారు. గురువారం సాయంత్రం బాగా పురాణలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ దేశ వనరులు, సంపద ప్రజలకే చెందాలనే ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ పోరాటం చేస్తున్నారని తెలిపారు. ఇందుకు దేశంలోని ఆస్తులను, వ్యవస్థలను అమ్మి కొద్ది మందికే కట్టబెట్టేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. దేశంలో శాంతి, సౌభాతృత్వం వెల్లి విరియాలని ఇండియా బ్లాక్ ఓ వైపు పోరాటం చేస్తుంటే, జాతి, మతం పేరిట విద్వేషాలు రెచ్చగొట్టి లబ్ది పొందేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనీ, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఉండాలనీ, సంపద పేదలకు పంచాలని ఉద్దేశంతో రాహుల్ గాంధీ నాయకత్వంలో పెద్ద ఎత్తున పాదయాత్ర చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం అమల్లో ఉన్న ఓబీసీ, బీసీ, ఎస్సీల రిజర్వేషన్లను ఎత్తివేసేందుకు బీజేపీ కుట్రలు చేస్తోందని విమర్శించారు. ఇండియా బ్లాక్ అధికారంలోకి రాగానే దేశవ్యాప్తంగా ఇంటి పెద్ద బ్యాంకు ఖాతాలో లక్ష రూపాయల నగదు జమ చేస్తామన్నారు. తాము మహిళలను మహారాణులుగా చేస్తామన్నారు. కాంగ్రెస్ సర్కారు ఎప్పుడు పేదల గురించే ఆలోచిస్తుందనీ, బీజేపీ మాత్రం పేదలకు రూపాయి కూడా ఇవ్వలేదని అన్నారు. అదానీ, అంబానీ వంటి కొద్ది మంది పెద్దలకు మాత్రం రూ.16 లక్షల కోట్ల రుణాలను మాఫీ చేసిందన్నారు. మోడీ పదేండ్ల పాలనలో 100 లక్షల కోట్ల అప్పులు చేసి దేశాన్ని అప్పులకుప్పగా మార్చారని విమర్శించారు. జనాభా దామాషా ప్రకారం దేశ సంపద పంపిణీ జరగాలని కోరారు. తమిళనాడులో 69 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయనీ, అదే విధంగా అన్ని చోట్ల రిజర్వేషన్లు పెంచుతామని ఇండియా బ్లాక్ స్పష్టం చేసిందన్నారు. తాము పేదల కోసం పథకాలు ప్రకటించామనీ, బీజేపీ మాత్రం తమ పార్టీని విమర్శించడమే పని గా పెట్టుకుందన్నారు. యూపీఏ హయాంలో ఉపాధి హామీ చట్టం, ఆహార భద్రత, రూరల్ హెల్త్ మిషన్, భూ సంస్కరణలు, బ్యాంకుల జాతీయకరణ తదితర సందర్భాల్లో సైతం వారు విమర్శించారని గుర్తు చేశారు. ప్రాణాలు లెక్కచేయకుండా సరిహద్దుల్లో కాపలాకాస్తున్న వీర జవాన్ల స్థాయిని మోడీ ప్రభుత్వం కార్మికుల స్థాయికి దిగజార్చిందని విమర్శించారు. ఇండియా బ్లాక్ అధికారంలోకి రాగానే అగ్నివీర్ పథకాన్ని రద్దు చేస్తుందని భరోసా ఇచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదల ఆరోగ్య బీమాకు సంబంధించిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.ఐదు లక్షల నుంచి పది లక్షలకు పెంచామనీ, అదే తరహాలో ఇండియా బ్లాక్ అధికారంలోకి రాగానే దేశవ్యాప్తంగా ఉచిత ఆరోగ్య బీమా పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు. మద్దతు ధర, రుణమాఫీ కోసం ఢిల్లీలో రైతులు నెలల తరబడి ఆందోళన చేస్తే మోడీ పది నిమిషాలు కూడా వారి కోసం కేటాయించలేదని తెలిపారు.

ఆ పోరాటంలో వందలాది మంది రైతులు ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని గుర్తు చేశారు. జై జవాన్ జై కిసాన్ అదే తమ అసలుసిసలు నినాదమన్నారు. నెహ్రూ కాలం నుంచి మొన్నటి మన్మోహన్ సింగ్ వరకు సంక్షేమమే ధ్యేయంగా పని చేశామని గుర్తు చేశారు. దేశంలో హరిత విప్లవం తీసుకువచ్చి వ్యవసాయ ఉత్పత్తులను మూడింతలు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాల దేనన్నారు. రైతు, శ్రామికుల రుణమాఫీకి ఇండియా బ్లాక్ కట్టుబడి ఉందన్నారు. తెలంగాణలో రైతు రుణమాఫీ చేయబోతున్న విషయాన్ని వివరించారు. ఉపాధి హామీ చట్టం ద్వారా ప్రతిరోజు రూ. 400 కూలీ భద్రతను ఇండియా బ్లాక్ కల్పిస్తుందని హామీనిచ్చారు. జనాభా దామాషా ప్రకారం ఈ దేశ సంపద, వనరులు పంపిణీ చేయడమే లక్ష్యంగా రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర, మణిపూర్ నుంచి ముంబై వరకు బస్సుయాత్ర నిర్వహించిన విషయాన్ని ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు విక్రమార్క వివరించారు.

నేడు పాలిసెట్

- ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు నిర్వహణ
- 259 కేంద్రాలు, 92, 808 మంది అభ్యర్థులు : ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా పాలిసెట్-2024ను శుక్రవారం నిర్వహించనున్నారు. ప్రభుత్వ, ప్రయివేటు పాలిటెక్నిక్‌లోని మూడేండ్ల ఇంజినీరింగ్, నాన్-ఇంజినీరింగ్ డిప్లొమో కోర్సులతో పాటు వ్యవసాయ, ఉద్యానవన, వెటర్నరీ డిప్లొమో కోర్సుల ప్రవేశాల కోసం ఈ పరీక్షను నిర్వహించనున్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు జరిగే పాలిసెట్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు అధికారులు వెల్లడించారు. మొత్తం 259 పరీక్షా కేంద్రాల్లో జరిగే ఈ పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా 92,808 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి ఒక గంట ముందుగానే (ఉదయం 10 గంటల నుంచి) అనుమతిస్తారు. విద్యార్థులు తమ వెంట హెచ్‌బీ బ్లాక్ పెన్సిల్, ఎరేజర్, బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్నును తప్పకుండా తీసుకురావాలని సూచించారు. పరీక్ష ప్రారంభమైన తర్వాత (ఉదయం 11 గంటలు) ఒక్క నిమిషం ఆలస్యమైనా కూడా లోపలికి అనుమతించబోమని అధికారులు తెలిపారు. హాల్ టికెట్ మీద ఫొటో ప్రింట్ కాకపోతే ఒక పాస్‌పోర్ట్ సైజు ఫొటో, ఐడీ ప్రూఫ్ (ఆధార్) ను వెంట తెచ్చుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్,ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించబోమని తెలిపారు.

ఫెయిలైన వారికి రిజిస్ట్రేషన్లు

- కేంద్ర ఆరోగ్యశాఖ, పీసీఐకి సంజయ్ రెడ్డి ఫిర్యాదు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్‌లో ఫెయిలైన విద్యార్థులకు కూడా రిజిస్ట్రేషన్లు చేసినట్టు తెలంగాణ రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ మాజీ అధ్యక్షులు ఎ.సంజయ్ రెడ్డి విమర్శించారు. ఇది చట్టరీత్యా నేరమని తెలిపారు. ఈ మేరకు కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి అపూర్వ చంద్రకు, ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ) అధ్యక్షులు డాక్టర్ మొంటు ఎం.పటేల్, రిజిస్ట్రార్ అనిల్ మిట్టల్‌కు ఫిర్యాదు చేశారు. 2021, 2022 సంవత్సరాల్లో తెలంగాణ స్టేట్ ఫార్మసీ కౌన్సిల్‌కు జి.రాందాస్ ఈ అవకతవకలకు పాల్పడినట్టు తెలిపారు. రాందాస్ ప్రస్తుతం డ్రగ్ కంట్రోల్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్‌గా కొనసాగుతున్నారని చెప్పారు. పీసీఐ విద్యా చట్టం ప్రకారం ఇలా రిజిస్ట్రేషన్ చేయడానికి వీల్లేదని గుర్తుచేశారు. ఫార్మసీ విద్యావ్యవస్థ నీరుగారకుండా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

నిమ్స్‌లో విజయవంతంగా గుండె మార్పిడి.



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పంజాగుట్ట నిమ్స్ వైద్యులు బ్రెయిన్‌డెడ్ అయిన వ్యక్తి నుంచి విజయవంతంగా గుండె మార్పిడి చేశారు. ములుగు జిల్లా ఏటురునాగారం ప్రాంతానికి చెందిన షేక్ షనాజ్(29) గుండె ఎడమ జఠరిక వద్ద ఏర్పడిన సమస్య (డైలేటెడ్ కార్డియోమయోపతి)తో గత రెండేళ్లుగా బాధపడుతున్నారు. ఈ సమస్య కారణంగా శరీరానికి కావాల్సిన రక్తాన్ని పంపింగ్ చేయడంలో గుండె పనితీరు మందగించింది. దీంతో ఆస్పత్రి కార్డియోథొరాసిక్ వైద్యులు అమరేశ్వరరావు, గోపాల్‌ను సంప్రదించారు. పరీక్షించిన వైద్యులు గుండె మార్పిడి చేయాల్సి ఉంటుందని సూచించారు. అప్పటి నుంచి ఆమెకు మందుల ద్వారా ఉపశమనం పొందుతున్నారు. గుండె మార్పిడి కోసం వైద్యుల సూచన మేరకు జీవన్‌దాన్‌లో పేరును నమోదు చేయించుకున్నారు. అప్పటి నుంచి ఆమె అవయవదాత కోసం ఎదురుచూస్తున్నారు. రెండ్రోజుల క్రితం సికింద్రాబాద్ యశోదా ఆస్పత్రిలో ఓ వ్యక్తి బ్రెయిన్‌డెడ్ అయినట్టు జీవన్‌దాన్ వైద్య బృందం గుర్తించింది. షనాజ్ రక్తనమూనాలు సరిపోవడంతో ఆమెకి గుండె మార్పిడి చేసేందుకు వైద్యులు ఏర్పాట్లు చేశారు. బుధవారం కార్డియోథొరాసిక్ విభాగాధిపతి అమరేశ్వరరావు సారథ్యంలో వైద్య బృందం మార్పిడి శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. పైసా ఖర్చు లేకుండా ఆరోగ్యశ్రీ ద్వారా పూర్తి చేశారు. ఇదే తరహా చికిత్స కార్పొరేట్ ఆస్పత్రుల్లో అయితే రూ.20 నుంచి రూ.30లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు చెప్పారు.

వైద్య బందానికి డైరెక్టర్ అభినందనలు

అత్యంత సంక్లిష్టమైన గుండె మార్పిడి చికిత్సను విజయవంతంగా పూర్తి చేసిన కార్డియోథొరాసిక్ వైద్యులు అమరేశ్వర రావు, గోపాల్, నర్మదా తదితరుల బృందాన్ని ఆస్పత్రి డైరెక్టర్ నగరి బీరప్ప అభినందించారు. కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా నిమ్స్ వైద్యులు వేగంగా నాణ్యమైన వైద్య సేవలందిస్తున్నట్లు గుర్తు చేశారు. ఇక్కడ పేదలకు ఉచితంగా, అతితక్కువ ఖర్చుతోనే కార్పొరేట్ వైద్యం అందుతోందని చెప్పారు.

బీజేపీ, కాంగ్రెస్‌కు.. పట్టభద్రులు బుద్ధి చెప్పాలి

- సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు



నవతెలంగాణ-హసన్‌పర్తి

మోసాలతో గద్దెనెక్కిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు బుద్ధి చెప్పాలని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. హన్మకొండ హంటర్ రోడ్డులోని సీఎస్సార్ గార్డెన్స్‌లో జరిగిన వరంగల్-నల్లగొండ-ఖమ్మం నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలు పేరుతో ఆరు నెలల్లోనే అబాసు పాలైందన్నారు. విద్యార్థులకు రూ.5లక్షల భరోసా, మహిళలకు నెలకు రూ.2500 ఆసరా, రూ. 2లక్షల రైతుల రుణమాఫీ, రైతు బంధు ఇందిరమ్మ ఇండ్లు, నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి.. వాటిని అమలు చేయకుండా ప్రజలను అన్ని రకాలుగా మోసం చేసిందని ఆరోపించారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా నారాయణఖేడ్‌లో విధి నిర్వహణలో ఉన్న ఉపాధ్యాయులపై లాఠీచార్జీ చేయడం బాధాకరమన్నారు. రాష్ట్రం ఏర్పడి పదేండ్లు అయ్యిందని, కేంద్రంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలు హైదరాబాద్‌ను జాయింట్ రాజధానిగా చేయబోతున్నారని ఆరోపించారు. మేకిన్ ఇండియా అని చెప్పి అధికారంలోకి వచ్చిన బీజేపీకి పదేండ్లు అవకాశమిచ్చామని తెలిపారు. కానీ కేంద్ర ప్రభుత్వం.. పెట్రోల్, డీజిల్, నిత్యావసర ధరలు పెంచి ప్రజలపై అదనపు భారాన్ని మోపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ వాళ్లు మన గోదావరి నీటిని కర్నాటక, తమిళనాడుకు తీసుకెళ్తామంటే కాంగ్రెస్ వాళ్లు తలలు ఊపుతున్నారని విమర్శించారు. ఈ సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బండ ప్రకాష్‌రావు, ఎమ్మెల్యేలు పాడి కౌషిక్‌రెడ్డి, సంజీవ్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయభాస్కర్, చల్ల ధర్మారెడ్డి, పెద్ది సుదర్శన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఇండ్ల నాగేశ్వర్‌రావు, పట్టభద్రులు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, పార్టీ బాధ్యులు, పీఏసీఎస్ చైర్మెన్లు, మహిళా సంఘాల ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గొల్లకురుమలకు నగదు బదిలీ చేయాలి

- జీఎంపీఎస్ ప్రధాన కార్యదర్శి ఉడుత రవిందర్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

గొర్రెల పంపిణీ పథకంలో భాగంగా రెండేండ్ల క్రితం లబ్దిదారుల వాటా కింద డీడీలు చెల్లించిన గొల్లకురుమలకు యూనిట్ మొత్తానికి నగదు బదిలీ చేయాలని గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం(జీఎంపీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం ఆయనొక ప్రకటన విడుదల చేశారు. వాటా క్రింద కట్టిన డీడీల డబ్బులు తిరిగి వాపస్ ఇవ్వడం నిలిపివేయాలని కోరారు. గత ప్రభుత్వం గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీ చేస్తామని లబ్ధిదారులను ఎంపిక చేసిందనీ తెలిపారు. లబ్దిదారుల వాటా క్రింద ఒక్కొక్కరు రూ. 43,750ల చొప్పున డీడీలు తీసి, రెండేండ్లుగా సుమారు 80వేల మంది ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. సకాలంలో గొర్రెలివ్వకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకుందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో గొల్ల కురుమలకు రెండో విడత గొర్రెల పంపిణీ చేస్తామని కాంగ్రెస్ తమ మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం హామీని నెరవేర్చకుండా పాత ప్రభుత్వం అడుగుజాడల్లో నడువాలని చూస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. అప్పులు చేసి వడ్డీలు కట్టుకుంటూ గొల్లకురురుమలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇన్ని రోజులు ప్రభుత్వం వద్ద డబ్బులు పెట్టుకుని ఇప్పుడు రిటర్న్ తీసుకోండంటూ చెప్పడం విడ్డూరంగా ఉందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ పథకంపై స్పష్టతనివ్వాలని డిమాండ్ చేశారు. డీడీలు వాపస్ చేసే ప్రక్రియ నిలిపి వేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా మిగిలి ఉన్న లబ్ధిదారులందరికీ వెంటనే గొర్రెల పంపిణీ చేయాలనీ ఆయన విజ్ఞప్తి చేశారు. లేనిచో రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను గెలిపించండి

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



నవతెలంగాణ-నల్లగొండటౌన్

ఈ నెల 27న జరగనున్న ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవనంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న రాజకీయ పార్టీల్లో కాంగ్రెస్ మాత్రమే భారత రాజ్యాంగాన్ని రక్షించడంలో, లౌకిక విధానాన్ని కొనసాగించడంలో చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందని చెప్పారు. దేశంలో భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడే పార్టీగా ఉన్న కాంగ్రెస్ అభ్యర్థిని ఎమ్మెల్సీగా గెలిపించుకోవాలని అన్నారు. బీజేపీ ప్రజల మధ్య మతం పేరిట చిచ్చుపెడుతోందన్నారు. కాకులను, గద్దలను కొట్టి రాబందులకు వేసినట్టు.. ప్రజలను పట్టించుకోకుండా బడా కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే పని చేస్తుందని విమర్శించారు.. నూతన విద్యావిధానం పేరిట విద్యారంగాన్ని ప్రయివేటీకరించేందుకు యత్నిస్తోందన్నారు. అలాంటి పార్టీ అభ్యర్థికి ఓటేయడమంటే.. ప్రజలు తమ కంట్లో తాము పొడుచుకున్నట్టేనని చెప్పారు. బీఆర్ఎస్ కూడా బీజేపీ దారిలో పోతున్నట్టు కనిపిస్తోందని, పదేండ్ల కాలంలో ప్రభుత్వ విద్యాసంస్థలను నిర్వీర్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి పేరిట నిర్మాణాల్లో అధిక దుబారా ఖర్చులు చేసిందని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో వ్యక్తుల గుణగణాలను పెద్దఎత్తున చర్చకు తీసుకొస్తున్నారని, పార్టీల విధానాలు బాగాలేనప్పుడు వ్యక్తులుగా చేసేదేముండదని అన్నారు. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించటమే ఉత్తమమని తెలిపారు.

యుద్ధప్రాతిపదికన మేడిగడ్డ పనులు చేయాలి

- ఎన్డీఎస్ఏ సిఫారసులు పాటించాలి
- ఎల్అండ్‌టీ, సాగునీటిశాఖ సమీక్షలో :మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశం
- ఆలస్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరిక :వచ్చేవారంలో సీఎం, తాను పర్యటిస్తామని వ్యాఖ్య



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని రాష్ట్ర సాగునీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎల్అండ్‌టీ, సాగునీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ఎన్డీఎస్ఏ సిఫారసులను కచ్చితంగా పాటించాలని సూచించారు. గురువారం హైదరాబాద్‌లోని జలసౌధలో జరిగిన సమీక్షకు సాగునీటి పారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్‌జీవన్‌పాటిల్, ఈఎన్సీ జనరల్ బి.అనిల్‌కుమార్, ఎల్అండ్‌టీ కంపెనీ సీనియర్ అధికారులు హాజరయ్యారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల ప్రస్తుత పరిస్థితి, ఎన్డీఎస్ఏ సిఫారసులు, సీడబ్ల్యూసీ బృందం తాజా పర్యటన, జస్టిస్ పినాకిని చంద్రఘోష్ న్యాయ విచారణ కమిషన్ తదితర అంశాలపై సమీక్ష చేసినట్టు తెలిసింది. కేవలం అధికారులు, ఎల్అండ్‌టీ ప్రతినిధులను మాత్రమే సమావేశంలోకి అనుమతించారు. ఈ సందర్భంగా మేడిగడ్డ మరమ్మతులకు సంబంధించి ఎన్డీఎస్ఏ చేసిన సిఫారసులను కచ్చితంగా అమలుచేయాలని ఎల్అండ్‌టీ కంపెనీ ప్రతినిధులకు ఆదేశాలు ఇచ్చారు. వచ్చేవారంలో తాను, ముఖ్యమంత్రి బ్యారేజీలు, పంపుహౌజ్‌లను సందర్శిస్తామని చెప్పారు. మరమ్మతుల సందర్భంగా అయ్యే ఖర్చంతా ఎల్అండ్‌టీ భరించాలనీ, పనుల్లో ఆలస్యం జరగొద్దని స్పష్టం చేశారు. వర్షాకాలం వచ్చేలోగా పనులు పూర్తి చేసేందుకు ప్రయత్నించాలని సూచించారు. జస్టిస్ పినానికి చంద్రఘోష్ విచారణ కమిషన్‌కు ఇటు అధికారులు, అటు ఎల్అండ్‌టీ కంపెనీ ప్రతినిదులు సహకరించాలని కోరారు. సమాచారం, ఫైళ్లు సమయానుకూలంగా ఘోష్ కమిషన్‌కు అందజేయాలనీ, సమాచారాన్ని దాస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ప్రభుత్వ నిర్ణయాలను ఎప్పటికప్పుడు అమలు చేయాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీలు ఎందుకు విఫలమయ్యాయనే సంగతి తేల్చడానికే జస్టిస్ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. తప్పుచేసిన వారిని ఎవరినీ వదలబోమని స్పష్టం చేశారు. మరమ్మతుల పనుల్లో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు.

ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలి

- కేంద్రం ఖర్చు చేస్తుంటే.. రాష్ట్రానికేమి నొప్పి?
- అన్ని రకాల ధాన్యానికీ బోనస్ ఇవ్వాలి : కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



నవతెలంగాణ-బీబీనగర్

"రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోళ్లు వెంటనే పూర్తి చేయాలి.. అన్ని రకాల ధాన్యానికీ బోనస్ ఇవ్వాలి.. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ఖర్చును కేంద్రం భరిస్తుంటే.. కొనుగోళ్ల చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి ఏం నొప్పి..?" అని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జీ.కిషన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని బీబీనగర్ మండల పరిధిలోని రాఘవాపురం, రుద్రవెల్లి గ్రామాల్లో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఆయన పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల వద్ద వర్షానికి తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని మహిళా రైతులు మంత్రికి చూపించి తమ బాధను వెలిబుచ్చారు. అనంతరం మంత్రి విలేకరులతో మాట్లాడుతూ.. 45 రోజులుగా కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నా. ప్రభుత్వం కనికరం, దయ చూపకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలుకు పూర్తిస్థాయిలో ఖర్చు చేస్తుందని తెలిపారు. ఐకేపీ సెంటర్ల వద్ద పనిచేసే సిబ్బందితోపాటు సివిల్ సప్లై అధికారులకు కేంద్ర ప్రభుత్వం కమీషన్ అందజేస్తుందని అన్నారు.

అలాంటప్పుడు ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి ఇబ్బందేంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు మాసాల్లోనే రైతు వ్యతిరేకతను మూటగట్టుకుందన్నారు. ఆరు గ్యారంటీల హామీలను గాలికి వదిలేసిందని విమర్శించారు. ఎన్నికల సమయంలో వరి ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామని మోసం చేసిందన్నారు. ఇప్పుడు కేవలం సన్నరకం ధాన్యానికే రూ.500 బోనస్ ఇస్తామనడం రైతులను మోసం చేయడమేనని అన్నారు. అన్ని రకాల ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ వెంటనే చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి సురకంటి రంగారెడ్డి, జిల్లా అధ్యక్షులు రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.